పరిశోధన

(సారస్వత ద్వైమాస పత్రిక)

దుర్ముఖి - గ్రీష్మం


14

ఒక రూపాయి

జూన్, జూలై 1956

అనుక్రమణిక

—:o:—



...టి 3. | సంపాదకుడు : తిరుమల రామచంద్ర | సంయుక్త సంపాదకుడు : తిమ్మావజ్ఝల కోదండరామయ్య | సంచి.

సాహిత్యమీమాంస :

బసవచరిత్ర - సోమనాథ హరీశ్వరుల కథనభేద పరిశీలన

శ్రీ బండారు తమ్మయ్యగారు

—:o:—

వీరశైవ మతోద్ధారకుడగు బసవేశ్వరుడు జననమందినది కర్ణాటకదేశమందలి బాగెవాడి యని పలువురెఱింగిన విఖ్యాతవిషయము. ఆ మహాపురుషుడు కర్ణాటదేశీయుఁడైనను నాతని చరితమును తొలుదొలుత పురాణరూపకముగ రచించి యాతనిని గావ్యడోలికల కెక్కించి యూరేగించి గాన మొనరించిన మహాకవి పాలకురికి సోమనాథు డాంధ్రదేశీయుఁ డవుట యొక విశిష్టవిషయము. బసవపురాణ వృషాధిపశతకములలో బసవచరిత్రమును వెలయించుటయే గాక సోమనాథుడు గద్యలు, రగడలు, ఉదాహరణములు మున్నగు లఘుకృతుల రూపకముగ గూడ నసంఖ్యాకముగ బసవ స్తవములను గూర్చియున్నాడు. ఆంధ్ర కర్ణాటభాషలలో నింత విరివిగా బసవచరిత్ర స్తోత్రములగూర్చిన కవి మఱియొకఁడు నాటికి నేటికి గానరాడు.

ఈతని యవతారము బసవచరిత్ర ప్రకటనమే పరమప్రయోజనముగా వెలసినదని వీరశైవలోకమున విశ్వసింపబడుచున్నది. ఈతని శిష్యప్రశిష్యుడు పిడుపర్తి సోమనాథుడు పద్యబసవపురాణావతారికలో వ్రాసిన యీ క్రింది పద్యముగూడ నీ విషయమును నిరూపించును.

'ఆసదృశ తన్మహా మహిమ
మారవితారకమై చెలంగ శ్రీ
బసవపురాణముం సకల
భక్తకథామణిసూత్రభాతిగా
వెస రచియింపుమీవు పృథ
వీస్థలికిం జని నాగభృంగి సం
తసమున బుట్టె బాల్కురికి
నామ పురీవర సోమనాథుడై.'

'బసవన్న మహిమ శుంభద్భక్తి యుక్తి
బసరించితివి గద్యపద్యాదికృతుల
నర్ణవావృత ధాత్రియం దొప్ప బసవ

వర్ణనల్ సేసితి వరుసన వీను
లారంగ...'

ఇత్యాదిగా తనసమకాలీనభక్తు లుగ్గడించి నట్లు సోమనాథుడే స్వయముగ పండితారాధ్య చరిత్రావతారికలో జెప్పికొన్నాడు. కర్ణాట భాషలో క్రీ. శ. 1369 ప్రాంతమున భీమకవి భామినీ షట్పదులలో రచించిన బసవపురాణమే బసవచరిత్ర విషయమున విస్తృతిగలిగిన ప్రామాణికకృతులలో ప్రాథమికము నగ్రగణ్యము నని కర్ణాటదేశీయులు పలువురు తలంచుచు న్నారు. అది సోమనాథుని యాంధ్రద్విపద బసవపురాణము ననువదించి రచించితి నని భీమ కవి విస్పష్టముగ దెలిపియున్నాడు. కావున బసవేశ్వరుని చరిత్రవిషయమున దెలుగు కవి పాల్కురికి సోమన రచించిన ద్విపద బసవ పురాణమునకే విశేషప్రామాణ్యము సంభావిత మగుచున్నది.

సోమనాథుడు బసవపురాణావతారికలో తత్కథామాత్రములను శ్రీశైలక్షేత్రమున జరగిన గోష్ఠులలో కరసలి సోమనాథుడు మున్నగు పెద్దలవలన నెఱింగితినని చెప్పుటయే గాక గ్రంథాంతమున

'ప్రస్తుతింపంగ సద్భక్తివిస్ఫురణ
బ్రస్తుతికెక్కిన బసవని చరిత
చెప్పితి భక్తులచే విన్నమాడ్కి
దప్పకుండంగను దాళ కిక్కెసి'

అని వ్రాసియుండుటచే నాతడుగూడ కేవలము బసవనికి సమకాలీనుడయి యాతని చరిత్రము స్వయముగా నెఱిగినవాడు కాడని విశదమగును. అయినను నీతడు బసవనియనంతరము చాల కాలమునకు వెలసినవాడుగాక యించుమించుగ తత్సమీపకాలమువాఁడే యని గణించుటకు దగిన యంతస్వాత్ర్య మాతని బసవపురాణ పండితారాధ్య చరిత్రములందే కాన నగును. మల్లికార్జునపండితుడు బసవేశ్వరుని సందర్శించుటకై కల్యాణపురమున కేగుసందర్భములో మార్గమధ్యమున, వనిపురములో నుండగా నప్పటి కెనిమిది దినములక్రిందట కల్యాణమున జరగిన గజబిజి కతన బసవేశ్వరు డవతారమును జాలించి కూడలి సంగమేశ్వరునం దైక్యమయ్యె ననెడి వార్త భక్తులవలన విని పండితారాధ్యుడు మిక్కిలి ప్రలాపించి తనప్రయాణము నావెంటనే శ్రీశైలమునకు మరలించి, శివరాత్రి వ్రతముసాగించి, బసవేశ్వరుడే ప్రపంచమునుండి నిర్గమించినతర్వాత దానుండియు ప్రయోజనములేదు గావున సంగమేశ్వరగర్భమున బసవనింబలె దన్నుగూడ నిజగర్భమున నైక్య మొనర్పుమని శ్రీశైల మల్లికార్జునుని ప్రార్థించి యాలింగ గర్భమునం దంతర్ధి నొందెనని పండితారాధ్య చరిత్రమునం దున్నది. మఱియు పండితుని కల్యాణ ప్రయాణమునకు మునుముందు బెలిదేవ వేమనారాధ్యుడు మున్నగు భక్తులు బసవనిపాలినుండి యేతెంచి పండితారాధ్యునకు బసవేశ్వరుని మహిమల నివేదించిరనియు, తదనంతరమే బసవనిదర్శించు వేడ్కతో నాతడు కల్యాణమునకు బయలుదేఱె ననియు పండితారాధ్యచరిత్రమందలి దీక్షాప్రకరణమున దెలియ నగును. మఱియు సోమనాథునకు బసవ పురాణ కథామాత్రముల నెఱిగించిన పెద్దలలో ప్రముఖుడయిన కరసలి సోమనాథుడు 'పండితారాధ్య కృపాసముద్గతుడు' (పండితారాధ్యునివలన దీక్షనొందిన శిష్యుడు) అని బసవ పురాణావతారికలో నున్నది. పూర్వోదాహృతుడైన బెలిదేవ వేమనారాధ్యుని మనుమడు పాలకురికి సోమనాథుని విద్యాగురులలో నొక్కరుడని పండితారాధ్య చరిత్రావతారిక వలన దెలియగలదు.

బసవేశ్వరుడు, నాతని యేలిక బిజ్జలుడు నిర్యాణమందినది క్రీ. శ. 1168 సంవత్సరము నందని పలువురు పరిశోధకులు నిర్ణయించి యున్నారు. మల్లికార్జున పండితు డాతరువాత నొక్క వత్సరములోపలనే శ్రీశైల మల్లికార్జున గర్భమునం దైక్యమగుటచే నాతని నిర్యాణ కాలము క్రీ. శ. 1170 ప్రాంతమని నిర్ణీతమగుచున్నది. పండితారాధ్య చరిత్రము చివర సోమనాథు డప్పటికి సజీవులయియున్న పండితుని మనుమల నాశీర్వదించియున్నాడు. సోమనాథుని కృతులందు గానవగు నేతాదృశమయిన యంతస్వాత్ర్యమునుబట్టి యస్మదాదుల మాతడు బసవేశ్వర పండితారాధ్యుల యనంతరము చిరకాలమునకు వెలసినవాడు కాడనియు, నాతడు వారి నిర్యాణకాలమునకు వారి చరిత్రముల స్వయముగ బాగుగా నెఱుగ నేరని యెనిమిది పది వత్సరముల బాలుడయియుండి క్రీ. శ. 1160 ప్రాంతమున జనించి, 1192 ప్రాంతమున బసవపురాణమును, 1280 ప్రాంత

మున పండితారాధ్య చరిత్రమును రచించి 1240 ప్రాంతమువఱకు జీవించియుండుననని నిర్ణయించి యున్నాము. కావున బసవని యనంతర మనతికాలముననే విరచితమయిన సోమనాథుని యాంధ్ర ద్విపద బసవపురాణ మాతని చరితమును నిరూపించు ప్రామాణిక గ్రంథములలో ప్రధానమయినదని గణించుటలో బాధకము లేదు.

సోముని బసవపురాణమునకు భీమకవి గావించిన యనువాదమునకు మున్ను కర్ణాటభాషలో బసవనిగూర్చి ప్రత్యేకముగ రచింపబడిన కృతు లెవ్వియు గానరావు. కాని హరీశ్వరుడు (హరిహరుడని నామాంతరము అను కవి యఱువత్తు మూవురు మున్నగు పురాతన శివభక్తుల చరితములను గన్నడమున దేశీయచ్ఛందమగు రగళలో 'శివగణదరగళె'యను నామముతో రచించి యందులో బసవని చరితమునుగూడ గొంత 'బసవదేవరాజ రగళె'యను పేర వ్రాసి యున్నాడు. ఆంధ్రమున సోమనాథునివలెనే కన్నడమున వీరశైవకవులలో హరీశ్వరుడు ప్రథమశ్రేణికి జెందిన ప్రముఖుడు. పంపాక్షేత్రమందలి విరూపాక్షస్వామి భక్తుడయి యాతడా దేవునిపయి పంపాశతకము, రక్షాశతకము మున్నగు స్తోత్రకృతుల రచించుటయే గాక, గిరిజా కల్యాణమను ప్రౌఢ కావ్యమును గూడ రచించి కర్ణాట వాఙ్మయమందలి ప్రౌఢ కవులలో విశిష్టస్థాన మలంకరించినవాడు. ఈతడు క్రీ. శ. 1136-1171 ప్రాంతమున హొయసల రాజ్యమును బరిపాలించిన మొదటి నరసింహ బల్లాలుని కరణికుడుగాగూడ నుండినట్లు తెలియుచున్నది. మఱియు క్రీ. శ. 1245 ప్రాంతమున 'సూక్తి సుధార్ణవ'మను సంధాన గ్రంథమునుగూర్చిన మల్లికార్జునుడను కర్ణాటక కవియాకృతిలో హరీశ్వరుని గిరిజాకల్యాణము నుండి పెక్కు పద్యముల గయికొని యున్నాడు. ఇందుచే నెన్నివిధముల జూచినను హరీశ్వరుని కాలము క్రీ. శ. 1216 సంవత్సరమునకు బూర్వమేగాని తరువాత గానేరదని కర్ణాట వాఙ్మయ పరిశోధకులు పలువురు నిర్ణయించినారు. కాగా హరీశ్వర సోమనాథు లిరువురు నించుమించుగ సమకాలికులయి బసవేశ్వరుని యనంతర మత్యంత సమీపకాలమునందే యున్నవారని గణింపదగియున్నది.

వీ రిరువురు తమ కృతులలో నొకరి నొకరు స్మరించియుండలేదు. ఇందుకు గారణము వారించుమించుగ సమకాలీనులయి వేర్వేఱు దూర ప్రాంతములలో నున్నవారగుటచే, బసవన్నగూర్చిన తమ రచనముల నన్యోన్య మెఱుంగకుండుటయే యని నే దలంచుచున్నాను. సోమనాథుడు హరీశ్వరుని యంతరము చాలగాలమున వెలసియున్నచో నాతని 'బసవదేవరాజ రగళె' జూడకుండుటగాని యాతని స్మరింపకుండుటగాని జరుగనేరదనియే నా యభిప్రాయము. బసవేశ్వరుడు నాతని యనుయాయులు వసించిన మంగళవేడ, కళ్యాణపట్టణములకు సోమనాథుని పాలకురికికన్న హరీశ్వరుని హంపియే సమీపమగుటచే హరీశ్వరునికే బసవనిగూర్చిన సత్యచరిత్రము తెలియుట కవకాశము లుండియుండుననియు, గావున సోమనాథుని బసవ చరిత్రకథనముకన్న హరీశ్వరుని కథనమునకే ప్రామాణ్యమెసంగ నగుననియు కర్ణాట విద్వాంసులు కొందఱు తలంచుచున్నారు. అదియు గొంతవఱకు సమంజసమే యని నా యభిప్రాయము.

కన్నడ కవులలో సింగిరాజు అను నతడు బసవడు చూపిన యెనుబది యెనిమిది పవాడములు (మాహాత్మ్యములు) కథాంశముగా 'మలబసవరాజ చరిత'మను కావ్యమును వార్ధకషట్పదులలో రచించియున్నాడు. సోమనాథుని పండితారాధ్య చరిత్రమందలి సహస్రగణమాలికలోని దశగణ, త్రయోదశ గణాచార్యులలో సింగి (శృంగి) రాజనామాంకితు డొకడు దావ్యాతుడవుటచే నాతడే పూర్వోక్త కృతికర్త కానోపుననియు, నాతడు బసవని సమకాలికుడయి యుండుననియు నభిప్రాయపడి కొందఱా గ్రంథమే బసవచరిత్ర విషయమున ప్రాథమికముగా ప్రమాణతరముగా గణింపదగునని తలంచుచున్నారు. కాని యీ యూహ సరియైనదనుటకు దగిన యాధారములు లేవనియు, సింగిరాజు బసవని సమకాలీనుడై యాతనికాలముననే యీ గ్రంథమును రచించినయెడల హరీశ్వర సోమనాథులు గాని, భీమకవిగాని యాతనిని బేర్కొనకుండుట యసంభవమనియు, అట్టి ప్రాచీన గ్రంథమే యున్నచో భీమకవి తాను రచించిన బసవ పురాణమునకు సోమనాథుని యాంధ్ర గ్రంథ

మును మాతృకగా గ్రహించి యుండడనియు, క్రీ. శ. 1550 ప్రాంతమున మహాదేవియక్క పురాణమును రచించిన చెన్నబసవాంక కవికి మున్నున్న వీరశైవకవులెవరు సింగిరాజును పేర్కొనియుండలేదనియు, నిందుచే నాతడు క్రీ. శ. 1500 ప్రాంతమువాడని తలంచుటయే సంగతమనియు కర్ణాటకవి చరిత్రకారులు వ్రాసియున్నారు. వన్నె చిన్నెలతో బసవని మాహాత్మ్యకథలు దేశమున వ్యాప్తమయిన పిమ్మటనే బసవని యనంతరము చాల కాలమునకే సింగిరాజ పురాణము రచింపబడియుండుననియు, నందు వాస్తవ చరిత్రముకన్న గాల్పనికమే యధికముగ నుండుననియు నే దలంచుచున్నాను. ఎట్లు చూచినను హరీశ్వర సోమనాథుల కృతులకన్న నిది ప్రాచీనము, ప్రమాణతరము కాజాలదు. ప్రామాణ్యముమాట యెట్లున్నను బసవచరిత్రవిషయమున హరీశ్వర సోమనాథుల కథనములందలి ముఖ్య విభేదములనైన మనము గుర్తించి పరామర్శించుట యావశ్యకము. కావున వానిని నిరూపించుటయే యీ వ్యాసప్రయోజనము.

హరీశ్వరుడు బసవదేవరాజ రగళెను స్థలములని పేరిడిన 25 విభాగములుగ రచించినాడు. ఈ ప్రకరణ విభాగ రచనములో నాతడు ముందొక ప్రకరణమున రగళెయు దరువాతి ప్రకరణమున కేవలము వచనము వరుసగ బాటించియున్నాడు. ఈ గ్రంథమయినను సమగ్రముగ లభింపకుండుట దురదృష్టము. పదుమూడు ప్రకరణములు గల సగము భాగము మాత్రమే దొరకగా దానిని మైసూరులో 20 సంవత్సరముల క్రిందట శ్రీ టి. ఎస్. వెంకణ్ణయ్య (ఎం. ఎ.) గారు ప్రకటించియున్నారు.

1. భూలోకమున శివభక్తి క్షీణించుచున్నదని నారదుడు కైలాసమునకేగి శివునకు విన్నవింపగా, దనకు వాహనమైన నందీశ్వరుని (ద్వితీయశంభుని) శివభక్తి, శైవమత సముద్ధరణములకయి భూమియం దవతరింపుమని యాదేశింపగా, నంతానార్థమై సంతానోము నాచరించెడి మండెగె మాదిరాజ మాదమాంబికా దంపతులకు బసవేశ్వరుడు తనయుడై యుదయించెనని, జనన సమయముననే జంగమరూపమున సంగమేశ్వరు డరుదెంచి యాతనికి లింగధారణమొనర్చెనని సోమనాథుడు వ్రాసినాడు. శివలోకప్రమథులా పదమునుండి దిగి మర్త్యలోకమం దవతరించుట కేదేనొక శాపకారణ మాపాదించుట హరీశ్వరునకు జాలపరిపాటి. దాని ననుసరించియే యాతడు బసవని జన్మవిషయమున నీక్రింది కల్పనము గావించియున్నాడు.

“ఒకనాడు శివుడు కొలువుదీరియుండ మాలకిరియొకండు కొన్ని సంపెంగపూల నాతనికి సమర్పించెను. ప్రసన్నతతో వానిని బరిగ్రహించి యా ప్రసాద పుష్పములను సభయందలి ప్రమథులందఱకు బంచిపెట్టుమని పరమేశ్వరుడు వృషభముఖుడను ప్రమథున కాదేశించెను. ఆతడట్లు కావించుచు నా సందడిలో షణ్ముఖునకు బ్రసాదమొసంగుట మఱచెను. తనకు బ్రసాదము ముట్టలేదని కుమారుడు మనవిసేయ నందుగూర్చి యీశ్వరుడు వృషభముఖుని గద్దించి ప్రశ్నించెను. మఱపువలన జరగిన యీ లోపము నంగీకరించి క్షమింపుడని ప్రార్థించుటకుమాఱు ప్రమథు డబద్ధమాడి షణ్ముఖునకుగూడ బ్రసాదమిచ్చితినని వాకొనుటయగాక పయిగా దానిని సమర్థింపబూనెను. నిండు కొలువులో నందఱియెదుట జరపిన యీ తప్పిదమునకయి కోపగించి వృషభముఖు నుద్దేశించి పరమేశ్వరు డాతనిని ‘భూలోకమున జనించి శివభక్తులకు దానసమ్మానాదికములొనరించి, చేసిన తప్పునకా రూపకముగ బ్రాయశ్చిత్తమంది యనంతరము మత్సన్నిధికి మరలివత్తువుగాక’ యని శపించెను. ఆశాపకారణముననే వృషభముఖుడు బాగెవాడి యగ్రహారమున శైవబ్రాహ్మణుడగు మాదిరాజు ధర్మపత్ని మాదాంబిక గర్భమున జనించెను. కారణజన్ముడగు నా తనయునకు సంతసముతో జాతకర్మ మొనరించి జనకులు బసవడని పేరిడిరి.

2. నిజవంశాచారానుగుణముగ దలిదండ్రులు బసవని కెనిమిదవ యేడు గడువకమున్న యుపనయన మొనరింప నుద్యమింప బసవడు తండ్రితో వివదించి జననకాలముననే శివుని వలన లింగధారణ దీక్షనొందిన కర్మసంహారుడగు తన్ను బ్రాహ్మణ కర్మార్ణవమున ముంపవలదని హెచ్చరించి, కర్మప్రాధాన్యముగల బ్రాహ్మణ్యమునకు భక్తిప్రధానమయి మోక్షైక

సాధనమగు వీరశైవమునకు గల యంతరముల నుద్బోధించి, తలిదండ్రుల వీడి వీరశైవులలో గూడి వీరశైవమతోద్ధరణమున కయి తను మనో ధనముల నివేదించెనని సోముని బసవపురాణ మున నున్నది. ఇప్పట్టున హరీశ్వరుని కథన మీ క్రిందివిధమున నున్నది :

"కొండొక కారణమున మానవజన్మమెత్తిన ప్రమథగణేశ్వరుడగు బసవనికి దలిదండ్రుల తగులాట ముండుట తగవు కాదనుటకోయన నాతని మాతాపితలు బాల్యముననే మరణించిరి. అంత నేడెనిమిదేండ్లు మ త్తవ్వపోషణమున బెరిగి యనంతరము పదునాఱేండ్ల యౌవన ప్రాయ మంకురింపసరికి బసవడు భక్తికి బ్రాహ్మ్యము నకు జాలదూరమని సంభావించి కర్మలతికనుంబలె జన్నిదమును ద్రెంపివై చెను. పిమ్మట నాతడు బాగవాడిని వీడి మలప్రహరి కృష్ణవేణీ సంగమస్థలమున నున్న కప్పడి సంగ మేశ్వరమునకుం జని సంచరించుచు నందొక శివాలయమును గాంచి పూర్వజన్మ స్మృతిగలవా డవుట నా దేవళములోనికిం జని సంగమేశ్వరు నకు బ్రణమిల్లి యందు శివధ్యానాసక్తుడయి కూర్చుండెను. అచ్చటి స్థానపతి * ఈశాన్యగురు నామాంకితు డాతని భక్తికి మెచ్చి 'ఓ భక్తవరా! నీ విక్కడనుండి మఱెక్కడకుం జనక యిందే యుండుము. ప్రతిదినము తీర్థ పుష్పముల దెచ్చి యీ స్వామి నర్చించి తత్ప్రసాదమును బరిగ్రహింపుము' అని యాదేశించెను. వల్లెయని బసవం డందేయుండి నిరంతరము సంగమే శ్వరుని బూజించుచు సుఖంబుండెను. నానాటి కాతని భక్తి గాఢతరమగుచుండెను. ఒకనా డాతడు యథాప్రకారము పూజానంతరము ప్రసాదము గ్రహించి రంగమంటపమున సంగ మేశధ్యాన నిద్రాముద్రితుం డయి యుండ స్వప్నమున గోచరించి యా దేవదేవుడు 'బసవా! ఈ భూలోకమున నీవు మిక్కిలి పన్నెక్కెదవు బిజ్జలరాజున్న మంగళవా డకుం బొమ్ము' అని యాదేశించినట్లయ్యెను. అంత మెలకువ వచ్చి కన్నుదెఱచి చుట్టు ముట్టి చూడ నేపాడయు బొడగట్టదయ్యెను. అంత బసవడు 'దేవదేవా! ఇంతలోనే యంతర్ధాన మెలితే. ఏల నన్నిట్టు త్రిప్పులబెట్టెదవు? ని న్నర్చించునందుకు ఫల మిదియేనా?' అని యాక్రోశించెను. పిమ్మట నాత డెప్పటివలె శివపూజ గావించి మోహావశుండయి యా దిన మున బ్రసాదము గొనకయే సంగమేశ్వరుని చరణ సన్నిధిని నిర్వేదముతో నొదిగిలబడెను. అప్పుడు మరల సంగమేశ్వరుడు స్వప్నగోచరుం డయి 'బసవా! నిన్ను విడిచి నే నెందేగ దను? నీకు నిరోధమేమున్నది? నేను నీతోడి వాడనే. ఈ మధ్యాహ్నవేళ నీవు శుద్ధాంగుడ వయి నందికేశ్వరుని ముందఱ గూర్చుండుము. ఆతని ముఖాంతరమునుండి బహిర్గతమగు నతడే నీకు సద్గురుడు' అని పలికి యంతర్ధానమ య్యెను. అనంతరము హరకరుణోదయమో యన నరుణోదయముకాగా బసవడు మేల్కాని శివా ర్చనాదికముల దీర్చి, రంగమంటపమున కేగి నందికేశ్వరున కభివందన మొనర్చి యాతని ముందఱ సంగమేశ్వరుని ధ్యానించుచు గూర్చుం డెను. అంత గొంతసేపటి కా నందిముఖమునుండి సంగమేశ్వరుడు లింగరూపమున బయలువడ బసవ డా లింగమును దన హస్తమున జేర్చి కొనెను. నందికేశ్వరుడును దత్క్షణమే ప్రత్యక్షమై బసవనికి బంచాక్షరీమంత్రము నుపదేశిం చెను. ఇట్లు జరగినపిమ్మట గూడ బసవేశ్వరుడు సంగమేశ్వరుని సాన్నిధ్యము నెడబాయక కప్పడి సంగమేశ్వరమును విడువకుండెను. ఆ దేవు డాతనికి మరల కలలో గనుపించి "ఇట నుండిపోయి బిజ్జలుని మంగళవాడకు బొమ్ము" అని యాదేశించెను. అంత బసవ డిట్లు వితర్కించి, 'ఇదేమి? పదేపదే యీ స్వామి నన్నిట్టు లాదేశించుచున్నాడు? కాని మ్మాతం డానతిచ్చినట్లే కావింతును. నాకు గొంత యక్షరజ్ఞాన మున్నదిగదా! దాని యాధార మున జీవనము గావింప మంగళవాడకుంజని ధన మార్జించి జంగముల సేవించి తదనుగ్రహ మున ధన్యుడ నయ్యెదను గాక' అని మదిలో నిశ్చయించికొనెను.

(పైనిజెప్పిన మంగళవాడ నేటి బొంబాయి రాష్ట్రములో బసవేశ్వరుని జన్మస్థలమగు బాగ వాడికి కొంతదూరములోనున్నది. అది పశ్చిమ చాళుక్యుల రాజ్యకాలములో నొక ప్రధాన స్థలముగా నుండెను. కలచుర్యవంశజుడగు

* ఈ స్థానపతి పేరు జాతవేదముని యని, యాతనివలననే బసవడు దీక్షనొంది తచ్ఛిష్యుడై విద్యార్జన మొనర్చెనని కొన్ని తరువాతి కృతులలో నున్నది.

బిజ్జలుఁడు మొదట పశ్చిమచాళుక్య చక్రవర్తి యగు మూడవ తైలపదేవుని సామంతుడుగా, దండనాయకుడుగా కర్ణాటదేశమందలి తర్దవాడి సీమను బరిపాలించుచుండెను. అప్పు డాతని కా సీమలోని యీ మంగళవాడయే రాజధానిగా నుండెడిది. అంతియేగాని యది యాకాలమున పశ్చిమచాళుక్యుల ప్రధాన రాజధాని గాదు. నేటి హైదరాబాదురాష్ట్రమందలి బీదరుజిల్లాలోని కల్యాణపురమే పశ్చిమచాళుక్యుల కానాడు రాజధానిగానుండి మహావైభవాస్పదమయియుండెను. క్రీ. శ. 1060 ప్రాంతమున పశ్చిమచాళుక్య చక్రవర్తిగానుండిన యాఱవ విక్రమాదిత్యుని యాస్థానకవి విజ్ఞానేశ్వరుడు 'నాసీదస్తి భవిష్యతి క్షితితలే కల్యాణ కల్పంపురమ్' అని యాపురమును బ్రశంసించినాడు. బిజ్జలుఁడు మంగళవాడలో పశ్చిమ చాళుక్యుల సామంతుడుగా నున్నప్పు డాతని శాసనము లచ్చట నుండియే వెలువడినవి. బిజ్జలుడు రాజద్రోహియై క్రీ. శ. 1162 ప్రాంతమున దన యేలిక యగు మూడవ తైలపదేవుని సింహాసన భ్రష్టుని గావించి పశ్చిమ చాళుక్య రాజసింహాసనమును దా నధిష్ఠించెను గాని మొదటినుండియు నాతడు కల్యాణపురమునుండి పరిపాలించిన వాడు కాడు. కావున బసవేశ్వరుడు మొదట బిజ్జలుని కొలువులో నాతఁడు చాళుక్యుల సామంతుఁడుగా నున్న కాలమున మంగళవాడలోనే ప్రవేశించి యచ్చటనే కొంతకాలము ప్రధానమంత్రిగానుండి వీరశైవ మతోద్ధరణము సాగించుచు క్రీ. శ. 1162 సంవత్సరములో బిజ్జలుడు కల్యాణపుర సింహాసనము నాక్రమించినప్పు డాతనితో దానుగూడ దన యనుయాయులతో నచ్చటికివచ్చి క్రీ. శ. 1168 వఱకు బిజ్జలుని ప్రధానమంత్రిగా కల్యాణ పురమందుండి యచ్చట శివానుభవ మంటపాదికముల నిర్మించి కడపటి కాలములో దత్పురమునుండియే తన మతోద్ధరణాదికముల నిర్వహించియుండుననియు, నాతడు బిజ్జలుని మంత్రిగా మొదట జాలగాల ముండినది మంగళవాడయందే యనియు దలంచుటయే సమంజసము. ఏతద్విషయకమయిన చర్చలగూర్చి వావిళ్ల వారు ప్రకటించిన ద్విపద బసవపురాణమందలి నా పీఠికలో 'బసవేశ్వరుడు-బిజ్జలుడు' అను శీర్షిక క్రింద వ్రాసిన విషయములగూడ జూడదగును. సోమనాథుని బసవపురాణములో మంగళవాడమాటయే గనరాదు. అతడు నాతనికి బసవపురాణ కథానూత్రముల నెఱింగించిన పెద్దలు మంగళ, కల్యాణశబ్దములు పర్యాయపదములచే మంగళవాడ, కల్యాణపట్టణము నొక్కటేయని భ్రమించిరేమో యని యూహింపనైయున్నది. ఉపలబ్ధమైన హరీశ్వరుని రగళె భాగములో కల్యాణపుర ప్రశంస యేమియు గనరాదు.

3. బిజ్జలుని కొలువులో బసవేశ్వరుడు ప్రధానమంత్రిగా కుదిరిన సందర్భముల వివరించుటలోగూడ హరీశ్వర సోమనాథుల కథనములలో పెక్కు విభేదములున్నవి. బిజ్జలుడు కల్యాణపురములో రాజ్యము సేయుచుండ నాతనికి బసవేశ్వరుని మేనమామ బలదేవుడు ప్రధానమంత్రిగా నుండెననియు, బసవని యుపనయనకార్యమునకయి యాతడు చనుదెంచినప్పుడు బసవ డుపనయన కర్మమును గర్హించి తండ్రితో వివదించి, తలిదండ్రుల విడనాడి యగ్రసోదరి నాగాంబికతోగూడ వీరశైవులలో జేరినప్పుడు బలదేవుడు మేనల్లుని ప్రతిభకు నఖండ శివభక్తికి సంతసించి తన తనయ గంగాంబిక నాతనికే పరిణయమొనరింతునని ప్రతినచేసి యట్లు గావించెననియు, అనంతరము కొంతకాలమునకు బలదేవుడు పరమపదింప బిజ్జలుడు బసవని ప్రతిభాసామర్థ్యములవిని మేనమామ మంత్రిపదము నాతనికే యొసంగెననియు సోమనాథుని బసవపురాణములో నున్నది. హరీశ్వరుని రగళెలో బసవనికి బలదేవుడను మేనమామ, నాగాంబిక యను సోదరియున్నట్లుగాని, బసవనిభార్య గంగాంబబలదేవుని పుత్రియనిగాని, బలదేవుడు బిజ్జలుని ప్రధానమంత్రియను విషయముగాని యేమియు గానరావు. అతని కథన మీక్రింది విధమున నున్నది.

"కూడలి సంగమేశ్వరుని యుద్బోధ మనుసరించి బసవడు గణకవృత్తికి దగిన వేషమును బూని మంగళవాడకుంజని యా పురవీథుల సంచరించుచు దత్పుర వైభవమున కక్కజమంది బిజ్జలుని యాస్థానమునకేగి యచ్చటి భాండాగారమున నిలువయున్న ధనమునకు లెక్క తేల్చుటలో నిమగ్నులయి యున్న గణకోద్యోగుల జూచుచు నిలిచియుండెను.

అప్పుడు బిజ్జలుని ప్రధాన సచివుడు సిద్ధ దండ నాథు డరుదెంచి నిలువ మొత్తమెంతయని యాయుద్యోగుల బ్రశ్నింపఁగా వారు అయిదు కోట్ల రైుకులక్షలని ప్రత్యుత్తర మొసంగిరి. ఇదిచూచి యా ప్రక్కనున్న బసవన్న యా లెక్క తప్పనియు సరిగా గణించినయెడల ధనాగారమందలి మొత్త మయిదుకోట్లకన్న నేమాత్ర మెక్కువయుండదనియు సిద్ధ మంత్రికి నివేదించెను. అపరిచితుడయిన యా యాగంతుకుని వచనమున కాశ్చర్యమంది సిద్ధ మంత్రి నిలువమొత్తమును గణకులచే మరల లెక్కవేయింప నది బసవడు చెప్పినదానికే సరి పోయెను. బసవని గణితశాస్త్ర కుశలత కలరి యామంత్రిసత్తము డీవృత్తాంతమును బిజ్జలునకు నివేదించెను. ఇరువురుగూడ నంత సంతసముతో సంవత్సరమునకు 101 బంగరు నాణెముల వేతనమేర్పఱచి బసవని దమ భాండాగారోద్యోగిగా నియమించిరి. సిద్ధ మంత్రి బసవని దనయింటికి గొనిపోయి యాతని పుట్టు పూర్వోత్తరములను, కులగోత్రములను విచారించి, తత్సంబంధము తనకనుగలంబని యెంచి సంతసించి, సంతానహీనుడవుట బసవని బుత్రనిర్విశేష వాత్సల్యముతో నిజగృహమందే యుంచికొని తన్నిర్వహణభారమంతయు నాతనికి యొప్పగించి యాదరించుచుండెను. ఇట్లు కొంతకాలము గతింప సిద్ధ మంత్రియు గతించెను. అంత బిజ్జలుని యానతి పయి బసవడే సిద్ధమంత్రి యంత్యక్రియల నాచరించి తానే యాతని సర్వస్వమున కధికారి యయ్యెను. బసవని ప్రతిభావిశేషముల గుర్తించినవాడగుట బిజ్జలు డాతనినే సిద్ధమంత్రి స్థానమున బ్రధాన సచివునిగా నియమించెను. ఇది తక్కిన మంత్రులకెల్ల మిక్కిలి కన్నెఱ్ఱగా నుండెను. బసవనిపయి వారి కసూయాద్వేషములు ప్రబలజొచ్చెను. బసవని శివభక్తియు దినదినాభివృద్ధినొంది యాతని కీర్తిని వెలయించుచుండెను. ఆతడు కేవలము బిజ్జలుని భండారియేగాక భక్తి భండారిగగూడ విశ్రుతి కెక్కెను. ఒక్కనా డాకస్మికముగ ఘటిల్లిన యీ క్రింది సంఘటనమూలమున బిజ్జలునకు బసవనియెడగల గౌరవము మఱింత వృద్ధి యయ్యెను.

"బిజ్జలుడు కొలువుదీర్చియుండ మాలకరి యొకం డొక్కనా డాతనికొక కేతకీపుష్పము సమర్పించెను. దాని నాతఁ డాదర పూర్వకముగ గ్రహించి యందలి రేకులను విచ్చి గద్దెప్రక్క నధివసించిన ప్రధానమంత్రి బసవని కొకరేకు నొసంగెను. తనకు లబ్ధమైన పదార్థములెల్ల శివార్పిత మొనర్చు నియతిగల బసవ డాక్షణము దానిని దనయిష్టలింగమున కర్పించెను. దీనిని గాంచి రాజగురువు నారాయణాశ్రమి యనునతడు బసవనిపయి ననూయాద్వేషములు గలవాడు 'శివాగములలో గేతకీ పుష్పము శివార్పణమున కనర్హమని యున్నది. మీ మంత్రి యొనర్చిన పని ధర్మవిరుద్ధము' అని బిజ్జలునితో బలికెను. బసవ డిది విని చిఱునగవుతో 'ఓ వెఱ్ఱిబాపడా! భక్తుడు భక్తితో నర్పించున దేదియైనను బరమేశ్వరు డంగీకరించును' అని మాఱుపలికెను. బిజ్జలు డిందుకు దృష్టాంత మేమి యని ప్రశ్నించెను. అచ్చటి మాహేశ్వరమండలిని వారు ధరించిన యిష్ట లింగములున్న సెజ్జలను జూపుడని బసవడు మనవిసేయ నం దొక్కొక్కదాని యందు లింగశిరముపయి బసవడు తన యిష్టలింగమున కర్పించిన గేదగిరేకునుబోలిన రేకులే కాననయ్యెను. అంతియేగాక మంగళవాడయందలి శివాలయములోని స్థావరలింగచరణసన్నిధిని గూడ నట్టిరేకులే పొడగట్టెను. బిజ్జలుడు విస్మితుండయి బసవడు సాక్షాత్కూడలి సంగమేశ్వరుడే యని సంభావించెను."

బసవేశ్వరుని భక్తిమాహాత్మ్య నిరూపకములగు కథలు హరీశ్వర సోమనాథుల యిరువుర కృతులలోను గూడ గలవు. పిడుపర్తి సోమనాథుడు చెప్పినట్లు పాల్కురికి సోమన బసవ పురాణములో బసవని చరిత్రము సకల భక్త కథామణిసూత్రభాతిగా రచించుటచే నాతని గ్రంథము బసవని యాత్మచరిత్రముతోకన్న నితర పురాతన, సమకాలీనభక్తుల చరిత్రములతో విస్తృతమయియున్నది. హరీశ్వరు డీటి పురాతనభక్తుల చరిత్రములను బ్రత్యేకముగ వేర్వేఱుగా దన 'శివగణదరగళె'లో రచించుటచే 'బసవ దేవరాజరగళె'లో వానిని బసవ చరిత్రములో గ్రథించు నావశ్యకత యాతనికి లేదు. అతని దృష్టి చాలవఱకు బసవని యలౌకిక ధార్మిక జీవనము పాఠకహృదయముల

కెక్కినట్లు వర్ణించుటయందే నియుక్తమయ్యెను. అట్టి పట్టులనే యాతడు జాణతనము మెఱయ వర్ణనవిస్తృతిని వైవిధ్యమును బ్రదర్శించియున్నాడు గాని తక్కినయెడల శాఖాచంక్రమణము పొంతబోవక కథావేగమున కాటంకములేని వెరవుతో కేవలము బసవచరిత్రము దా నెఱింగినదానిని వివరించియున్నాడు.

బసవని భక్తిభావనచే దొంగలు వంచకత్వము మెయి మెడలందు వస్త్రముల మాటున ధరించిన వంగకాయలు లింగములయిన కథ; బసవడు శివపూజాసమయమున ధ్యాననిష్ఠుడయియున్నప్పు డాతనిని దర్శింప గ్రొత్తజంగమము (ఆగంతుకులు) లరుదెంచుట, ద్వారపాలకులు దర్శనమున కది యదనుకాదని చెప్ప వారు మరల వచ్చుతలంపుతో బురములోనికి విహరింప నేగుట, బసవడు జంగమప్రాణి గావున ధ్యానసమాధిలోనున్న బసవనిప్రాణము లాజంగముల వెన్నంటి వెడలిపోవ నాతడు నిర్జీవియై నేలవ్రాలుట (పండితారాధ్యచరిత్ర దీక్షాప్రకరణమున నుదాహృతమయిన కథ); మహావైభవముతో బసవడు నిత్యవ్రతముగా నొనర్చు జంగమారాధనములు, ఆతని సపర్య లందిన జంగమములు రాజపుత్రులకన్న మిన్నగా నాడంబరముతో రాజవీథుల విహరించుటలు తిలకించిన బసవనితోడిమంత్రులు నసూయాపరులు భాండాగారమునందలి ధనమునెల్ల బసవడు జంగములకు జాఱలిచ్చుచున్నాడని కొండియములు సెప్ప బిజ్జలు డనుమానముతో బసవని యెదుట బొక్కసమందలి రొక్కమును లెక్కింప నది పెక్కురెట్లు లెక్కువగనుండుట, అందఱు విస్తుపోవుట - యనుకథలు స్వల్పవ్యత్యాసములతో హరీశ్వరుని రగడలో కూడ గానవగును.

బసవని మేనమామ బలదేవుడు తన తనయ గంగాంబ నాతనికిచ్చి వివాహమొనర్చెనని బసవపురాణమున నున్నసంగతి నింతకుమున్నె చెప్పియుంటిని. బసవని కీమెగాక మఱియొక భార్య యున్నట్లు సోమనాథుడు చెప్పలేదు. ఆమెయందైనను బసవని కేమయిన సంతతి గలిగినది లేనిది యాతడు చెప్పలేదు. హరీశ్వరుని రగడలో సిద్ధమంత్రి మరణానంతర మాతని సంపదయు, బిజ్జలుని ప్రధానామాత్యపదవియు దనకొదవిన యనంతరము బసవడు సత్కులీనలు, సుశీలలు నగు గంగాంబ, మాయిదేవి యను వనితల బరిణయమయిన ట్లుగ్గడింపబడినది. కాని యీ యిరువురు నెవరి తనయలో నం దుదాహృతము కాలేదు. కొంతకాలమునకు బసవనికి గంగాంబికవలన సిద్ధరసను పుత్రుడు గలిగినట్లు గూడ నందు జెప్పబడినది. బిజ్జలుని కొలువులో గుదిరిన యదనులో దన్నాదరించిన సిద్ధమంత్రి యందలి భక్తిగౌరవములచే నాతని పేరే కుమారునకు బసవడు పెట్టియుండునని యూహింపదగియున్నది. ఇది సంగతమే. తరువాత దరువాత వెల్వడిన బిజ్జలరాయచరిత్రాదిక కృతులలో బసవని సోదరి పద్మావతిని బిజ్జలుడు, బిజ్జలునిసోదరి నీలలోచనను బసవడు పరిణయమైరను గాథలకు హరీశ్వరసోమనాథుల కృతుల కెంటనుగూడ నెట్టి యాకరము గానరాదు. బసవనికి బాలసంగయ్య యను మఱొక పుత్రుడు కలిగి పసితనముననే యసువులబాయ బసవడెంతయు సంతాపించెనని సూచించు నాతని గీతమొకటి 'భైరవేశ్వర కావ్యకథాసూత్ర రత్నాకర'మనెడి మఱొక యర్వాచీనకృతిలో నుదాహృతమయినది. కాని యీకథకును హరీశ్వర సోమనాథుల కృతులలో నాకరము గనరాదు. బసవేశ్వరుని వంశ్యుడు హాలబసవదేవునకు యాదవ కన్నర భూపాలుని యుద్యోగులు దానమొసంగుచు క్రీ. శ. 1260 లో వెలయించిన అర్జునవాడ శిలాశాసనమునుబట్టి బసవని వంశమాతనితో నంతరింపలేదని వ్యక్తమగు విషయమునకు హరీశ్వరుని రగడకూడ సాధకమగుచున్నది.

శివభక్తులను సాక్షాత్సంగమేశ్వరమూర్తులుగనే సంభావించి, వారు తన్నేది యడిగిననది యొసంగ బసవడు ప్రతినయొనర్చి యావ్రతమును సర్వవిధముల నిర్వహించినాడని హరీశ్వర సోమనాథు లిరువురుగూడ జెప్పియున్నారు. ఈ విషయమున బసవని ధార్మిక జీవన నిరూపణములో హరీశ్వరుడు వివరించిన యీక్రింది వృత్తాంతములు సోమునికృతులలో గానరావు.

1. ఒకనాడు పసులకాపరి బసవనిమ్రోల కేతెంచి దొంగలు కొందఱు శివలాంఛనధరులయి యరుదెంచి కొట్టమందలి పసులం దోలికొనిపోయిరని మనవిచేసెను. ఇది విన్నంతనే బసవడు "ఓయి! వెఱ్ఱివాడా! శివలాంఛనధరులేమి! దొంగలగుటయేమి! లింగాంగులల్లో

తొంగలుందురే! ఇది వట్టి యసంగతము గాదా!' యని లింగాంగులయెడ దనకుగల భక్తి భావమును వెల్లడించి 'పోయి వెంటనే పసులవెంట జేరి మరల్చికొనిరమ్ము' అని యాదేశించెను.

2. బసవని యనుయాయులలో కిన్నర బ్రహ్మయ్య యాతనికి బహిః ప్రాణముగానుండె నని సోముని కృతులలో గానగును. బిటుడొకడు తన వేశ్య గావించు పబ్బమునకయి విలిచికొని యేగు గొఱ్ఱియ కల్యాణపురమున త్రిపురాంతకేశ్వరుని యాలయావరణములో ప్రవేశింప దానిని బ్రహ్మయ్య రక్షించిన కథ (బసవపురాణ పంచమాశ్వాసమున వర్ణితమయినది) గాని, బసవయ్య, బ్రహ్మయ్య యన్యోన్య ప్రాణానుసంధానమున నిర్జీవులయి పడియున్న యెడ మడివాలు మాచయ్య యుద్బోధమున వారు తెలివినొంది లేచిన కథ (పండితారాధ్య చరిత్ర దీక్షా ప్రకరణమున వర్ణితమయినట్టిది) గాని హరీశ్వరుని రగళలో లేవు. కాని కిన్నర బ్రహ్మన్న విషయమున మఱొక వింతవృత్తాంత మందున్నది.

"ఒకనాడు బసవని మహానసశాలలో బ్రహ్మయ్య తనకు ప్రీతికరమయిన నీరుల్లిగడ్డలను దఱిగి శోధించుచుండెను. అప్పుడచ్చటికి వచ్చిన బసవడు బ్రహ్మయ్యను జూడకయే నీరుల్లి వాసన సోకినంతనే 'ఈ యభక్ష్యవస్తువు నిటకు దెచ్చిన దెవరుకి?' అని యాక్షేపించుచు నంతిపురమునకు మరలెను. ఈ మాట తన చిత్తమునకు హత్తుకయు తలపాటుతో బ్రహ్మయ్య యటనుండి వెడలిపోయెను. మధ్యాహ్నము జంగమారాధన వేళకు బసవ డరుగెంచుసరికి భోజనశాలయందు బ్రహ్మయ్య గాన్పింపడయ్యెను. అతనిగూర్చి విచారింప జరిగిన సంగతి యెఱుగనయ్యెను. అప్పుడు బసవడు తన తప్పు నొప్పుకొని బ్రహ్మయ్యను వెదకుటకు వెడలి యాతనిని గొనితెచ్చి తత్సంప్రీతికయి యానాడు నీరుల్లి గడ్డలతో సంతర్పణ మొనర్చుటయే గాక యేటేట నట్టి పబ్బ మొనర్తునని నిశ్చయించెను."

3. కళింగదేశీయుడు మహాదేవ సెట్టియను మహేశ్వరు డొకనాటి జంగమారాధన సమయమున జంగ మొక్కండు 'వలసిన దడుగకున్న శరణులకాన, వారడిగిన దీయకున్న నాకు ఆన; కూడలిసంగ' అను భావముగల బసవని గీతమును పాడగా విని యక్కజమంది యాతని భక్తిని బరీక్షింప విడ్డూరపు గోరికల గోరి ప్రతిభంగి మొనరింతునని సంకల్పముతో మంగళవాడ కరుదెంచి, బసవని సపర్యలనంది యాతని పంక్తిని బ్రసాదమును గ్రహించు సమయమున 'బసవా! భక్తులడుగన దెల్లగా దన కొసగ దను' అను నీ బాసనువిని వెక్కసముగు గోర్కులతో బదిపుట్ల బంగారము, బదిపుట్ల మాణిక్యములు, పదిపుట్ల ముత్యములు నర్థించి నీ బిరుదు బింకముల బన్నమొనర్ప తలంపుతో నింత దూరము వచ్చినాడను' అని యాతనితో వచించెను. 'అడుగ దలచిన దవశ్య మడుగుము' అని బసవడు బదులు వలుక నా పరదేశి జంగముడు తన వాంఛితమును వెలార్చుటలో నీశ్వర ప్రేరణమున 'ముప్పదిపుట్ల జొన్నలు, వడ్లు, వరగలు నిమ్ము' అను మాట లాతనినోట వెల్వడెను. అంత బసవ డాతనితో 'ఈ యల్పమే యడిగినాడ వేమి? నీ వింటినుండి బయలుదేఱునప్పుడే కోరికల దలపెట్టివచ్చితివో సందేహింపక యవ్వియే యడుగుము. ఇచ్చెడివాడు సంగముడు. వేడెడివాడు నాతడే! ఇందులో నాకు భారమేమున్నది' అని పొంగుపలికి యాతని యసలు కోరికలచే పూరించి పంపెను. (ఇది సోముని బసవపురాణ తృతీయాశ్వాసమందలి 'జొన్నలు ముత్తెములయిన కథ'కు రూపాంతరముగ దోచుచున్నది).

బసవని దారేషణ రాహిత్య నిరూపణమునకయి బసవపురాణము మూడవ యాశ్వాసములో సోమనాథుడు, మిండజంగమ మొకండు తాను వలచిన వేశ్యకొఱకు బసవని భార్య గంగాంబ ధరించిన పటవలిపుట్టమును గోరగా బసవడు కాదనక పుట్టము నామె యొడలినుండి యొలిపించి యిప్పించెననియు; నంత నామె కట్టు పుట్టములక్షయమయ్యెననియు నొక కథను జెప్పియున్నాడు. ఏతాదృశ సన్నివేశమునకయి దీనికన్న మిన్నయగు నీ క్రింది కథ హరీశ్వరుని రగళలో నున్నది.

"కూడలి సంగమేశ్వరుడు బసవని భక్తిపరిణతిని బరీక్షింప నొకనాడు పదునారేండ్ల మిండ జంగముని వేషముతో నరుదెంచి యాతని సపర్యలనంది శయనాగారమున మృగుతల్పమున బవళించెను. అప్పుడా జంగముడు బసవడు భక్తితో దన పాదముల నొత్తుచుండ 'బసవా! నా ప్రక్క నొక్క మత్తకాశిని హత్తియుండ

నిదే నే నిందుండజాల. వేగ మామెను వేకూర్పుము' అని యాదేశించెను. బసవడు పరిచారకుల బిలిచి వేశ్య వాటికకేగి యందగనీ యందకత్తెయగు పణ్యాంగనను గొనితెండని నియోగించెను. అంతకుమున్నే సంగమేశ్వరుని యానతిపయి ప్రమథులు కొందఱు విటవేషములతో మంగళవాడకు జనుదెంచి వేశ్యవాటికయందలి వేశ్యలకెల్ల రోయిడి వారిని పిలిచికొని యింటింట నొక్కొక్కరు డొక్కొక్క వెలచెలితో గూడియుండిరి. బసవని పరిచారకులు భగ్నప్రయత్నులయి మరలివచ్చి యాతనకీ వృత్తాంతమును విన్నవించిరి. అంత బసవడు తన ద్వితీయ సతీతిలకము మాయిదేవిని బిలిచి తనకు వ్రతభంగము కానున్న ప్రమాదము నివేదించి, శయ్యాగృహములోనికిం జని జంగమయ్య కోర్కి దీర్పుమని యాదేశించెను. వల్లెయని వనితామతల్లియు లోనికేంజన, బసవడు తదాగార ద్వారమునుమూసి బయట గాపుండెను. బసవని దృఢభక్తికి కానందించి సంగమేశ్వరుడు మాయిదేవికి నిజరూపముతో సాక్షాత్కరించెను. అంత నామె కలవరపడి పంచవదనములు, త్రినేత్రములు, దశ భుజములతోడి యా దేవుని యాకృతిని జూడనేరక బిరబిర శయ్యనుండి డిగి 'నాథా! జంగమయ్య సంగమదేవరయ్యోనే' అని కేకలిగ నఱచెను. బసవడు తలుపుదెఱచి 'తల్లీ! తల్లీ! ఏడీ! ఏడీ! ఆ మహానుభావుడు' అని డగ్గఱునంతలో సంగమేశ్వరు డంతర్ధానమయ్యెను." (ఇది యెల్లవిధముల భల్లాణచరిత్ర కథను బోలియున్నది)

అంత్యజుడగు శివనాగమయ్య విషయమున బసవపురాణ సప్తమాశ్వాసములో సోమనాథుడు చెప్పిన కథకు హరీశ్వరుని కృతిలోని కథనమునకు విశేష భేదములేదు. అందలి విధమిది. "బసవడు వెలివాడకుం జని సెంబలి నాగిదేవయ్య యింట ప్రసాదమును భుజించెనని వైష్ణవ పురోహితునివలన విని నారణక్రమి, విష్ణుపెద్ది మున్నగు బాపనయ్యలు బిజ్జలునికడకేగి 'ప్రభూ! బసవనిపనులు నానాటికి విపరీతము లగుచున్నవి. వర్ణాశ్రమ ధర్మముల మంటగలుపుచున్నాడు. నేడు వెలివాడలో నొక సెంబలియింట భుజించినాడట ఇక నాతనితో నీ సభాగారమునకుగూడ రానొప్పదు. అట్టిచో మే మిట నుండనేరము' అని విన్నవించిరి. బిజ్జలుడు వారిని సమాధానపఱచి 'బసవని బిలిచి తప్పక యందుగూర్చి విచారింతును' అని చెప్పి, బసవడా మాలని వెంటబెట్టికొనియే వచ్చునేమో యను సందియముతో రాజాంగణము బయటనే సభాకూటము నేర్పఱచెను." తరువాయికథ యించుమించుగ బసవపురాణమునందున్న విధముననే యున్నది. కాని బసవడు నాగుమయ్యగారి కరాంగుళుల నాస్ఫాలించినంతన గాక యాతని పాదాంగుష్ఠపు కొనను సురియతో నొరయగా నందుండి క్షీరములు ధారా ప్రవాహముగ స్రవించినట్లు హరీశ్వరుడు వర్ణించినాడు.

మనకు దొరకిన హరీశ్వరుని బసవదేవరాజ రగళె యసమగ్రమని యందలి సగము భాగము మాత్రమే లభ్యమయి ముద్రితమయినదని యింతకుమున్నే చెప్పియుంటిని. ఈ భాగములో బసవని కన్నివిధముల విధేయుడై బాసటగా నుండిన యాతని మేనల్లుడు చెన్నబసవనిగూర్చి గాని, యాతని తల్లి యక్క నాగమ్మగూర్చి గాని యే ప్రశంసయు గానరాకుంట యక్కజముగ నున్నది. మఱియు నందుదాహృతమయిన చరిత్రమంతయు మంగళవాడలోనే జరగినట్లు దానివలన గానవగును. బిజ్జలుడు తన యేలిక తైలపదేవుని బదభ్రష్టుని గావించి కల్యాణపురమున బశ్చిమచాళుక్య రాజసింహాసన మధిష్ఠించినప్పుడు మంగళవాడనుండి యాతనితో ప్రధానమంత్రి బసవేశ్వరుడుకూడ క్రీ. శ. 1162 ప్రాంతమున కల్యాణపురమును జేరి తన యంతిమదశలో నాఱేండ్లపాటచ్చట నుండియే వీరశైవ మతోద్ధరణమును సాగించియుండుననియు పైని వ్రాసియుంటిని. హరీశ్వరుని రగళెలో మనకు దొరకని కడపటి భాగములో బసవడు కల్యాణపురములో నున్నప్పుడు జరిగిన వృత్తాంతములు చెప్పబడియుండునేమో!

అంతిమదశలో ఘటిల్లిన బిజ్జలుని వధకు కల్యాణపురమందలి గజిబిజికి గారణ మాతడు అల్లయ్య, మధుపయ్య యను భక్తవరుల కనుల నకారణముగ దీయించుటయేయని సోముని బసవపురాణమువలన దెలియనగును. సోమనాథుడు స్పష్టముగ జెప్పకున్నను బిజ్జలుడొనర్చిన యీ ఘోరకృత్యమునకు వాస్తవకారణమేదే నొకటి యుండియే యుండును. పైని బేర్కొన్న యల్లయ్య (హరళయ్య) మధుపయ్యలలో

మొదటి యాతడు జాతిచే నంత్యజుడనియు, రెండవ యాతడగ్రజుడనియు, బసవని సంస్కరణముల ఫలితముగ వారు వీరశైవదీక్షితులయిరనియు, అట్టి దీక్షనొందినవారికి తొంటి కులముల ప్రసక్తియుండనేరదు కావున బసవని ప్రేరణమున అల్లయ్య కుమారునకు మధుపయ్య కొమరితకు బరిణయముకాగా నిందు గూర్చి పూర్వాచారపరాయణులగు బ్రాహ్మణులు గావించిన యలజడికి లోబడి బిజ్జలుడు బసవడు వలదని వారించుచున్నను నూత్న దంపతుల నేనుగుచే ద్రొక్కించి వారి జనకుల కనులం దీయించెననియు నిందుచే నాగ్రహపూరితులయి బసవనికి దెలియకుండగనే జగదేవుడు, బ్రహ్మయ్య, మల్లయ్య యను వీరశైవ మతీయులు బిజ్జలుని యంతిపురమున జొచ్చి యాతని నంతమొందించిరనియు, గౌతమబుద్ధుడు, గాంధిమహాత్ముడువలె కేవల మహింసావాదియగు బసవనికి బిజ్జలుని హత్యతో నెట్టి సంబంధము లేదనియు, అనుచరుల నదలింపజాలక నిస్సహాయుడయి బసవడంత కల్యాణమును వీడి కూడలి సంగమేశ్వరమునకుం జని సంగమేశ్వర గర్భమం దైక్యమయ్యెననియు, నేడు కర్ణాట వీరశైవ సోదరులు పలువురు వ్రాయుచున్నారు. కాని సోముని బసవపురాణమందలి జగదేవుని కథను (ఆ-7) సావధానముగ జదువువారికీ సంగతులు కేవల సత్యసమ్మతములుగ దోపనేరవనియే నా యభిప్రాయము. మును ముందనతికాలములో బిజ్జలునివలన శివాపచారకములగు కృత్యములు జరుగగలవనియు, నప్పుడందుకు బ్రతిక్రియ గావింప జగదేవుడు బాస చేసిననే యాతనియింట జరుగు సమారాధనములో విందారగింతుమనియు బసవడు నాతని యనుచరులు జగదేవు నుద్బోధించి యందుకై యతని ప్రతిన గయికొనినట్టులు, అల్లయ్య మధుపయ్యల కనులం దీయించి తద్రూపకముగ బిజ్జలుడు శివాపచార మొనర్పగనే బసవడు నాతని యనుయాయులు జగదేవుని బాస నాతనికి జ్ఞాపకముచేసి దానిని నిర్వహింపుమని హెచ్చరించి, కల్యాణపురము పాడగునట్లు శపించి యందుండి నిర్గమించినట్లు సోమనాథుడు చెప్పియున్నాడు. అహింసా ధర్మమనాదినుండియు సకల దేశీయులకు, మరియు [illegible] నాదర్శముగ నాపాదింపబడినదే. కాని యందు కపవాదరూపకములగు ధర్మములుగూడ నట్లే ప్రతిపాదింపబడియున్నవి. శిష్టరక్షణముతోపాటు దుష్టశిక్షణముగూడ బరమేశ్వరునకు, దదంశ సంజనితులగు ధరణిపాలురకు గూడ నవశ్యాచరణీయ ధర్మముగ బ్రశంసింపబడియున్నది. శివాపచారములను శివభక్తులు సహింపరాదనియు, దత్ప్రతీకారమునకయి వారు ప్రాణముల గోల్పోయినను మోక్షప్రాప్తులే యగుననియు, అట్టి యపచారకులు హంతవ్యులనియు శివాగమము లుగ్గడించియే యున్నవి. మల్లికార్జున పండితుని శివతత్త్వసారమందలి యీ క్రింది పద్యములుగూడ దీనికి దోడులుకచున్నవి.

"ధ్రువముగ సర్వప్రాణుల
కవశ్యమును జేయకుండు నహింస మదిగా
శివనిందకులగు పాపుల
నవిచారితవృత్తి జంపనగు నీశానా."
(ప 275)

"శివనిందారతు జంపిన
జవమతి తత్కారణమున జచ్చిన నీ రెం
డు విధంబులనీ కారు
ణ్యవశంబున ముక్తిబొందు నరుడీశానా"
(ప 277)

"సంహృత భవ! నీభక్తికి
సంహారమతి వక్రులైన నప్పుడ 'తే శీ
ఘ్రం హంతవ్యా' యనుటను
సంహారించుటయ పథము జనకులకైనన్"

శివాజ్ఞపయి దక్షకుమారుడు వీరభద్రుడు దక్షుని శిరమును దఱుగుటకు హానని వెలివెట్టి గావించిన యాతని యాగమున కరుదెంచిన సురకోటుల శిక్షించుటకు మూలకారణ మీ శివాగమాపాదిత ధర్మనిర్వహణమే గదా! బసవనికి సంగమేశ్వరు డొనర్చిన యుద్బోధములలో

'చిత్తశాంతకు భక్తి జెడనాడు ఖలుల
మిత్తివౌచును ద్రుంపు మీ బసవన్న'

అనికూడ నున్నది. కావున బూర్వోక్త పరిస్థితులలో జరిగిన బిజ్జలుని సంహృతికి బసవని యనుమతియున్నను యాతని కీర్తికి గళంకము కానేరదనియే యెన్నదగును. ఈ విషయమున హరీశ్వరుని కథనముగూడ దొరకియున్న నది సత్యనిర్ణయమునకు మన కుపకరించియుండును. అది యలభ్యమగుట శోచనీయము.

సంస్కృతసాహిత్యసౌరభం :

అలంకారశాస్త్రం: ఆంధ్రుల సేవ

విద్వాన్ విశ్వంగారు

—:o:—

సంస్కృత వాఙ్మయ మహాసాగరం అపారమైనది. అందులోనికి ఆంధ్రభూమినుండీ అనేక జీవనదులు ప్రవహించినవి. ఎన్నో వంకలూ వాగులూ చేరినవి.

సంస్కృత సాహిత్యోపవనంలో తెలుగువారు నాటిన వటవృక్షాలకు అంతులేదు; అల్లించిన తీవెలకు లెక్కలేదు. ఏర్పరచిన లతావితానాలకు మితిలేదు. పూయించిన పూలకూ, పండించిన పంటలకూ హద్దులేదు.

అటు తర్కవేదాంతాది శాస్త్రాలుకానీ, శ్రౌతగృహ్య సూత్రాదులుకానీ, ఇటు కావ్యనాటకాదులుకానీ, అలంకారశాస్త్రం కానీ ఎటుచూచినా ఆంధ్రులు సంస్కృతసాహిత్య వ్యాప్తిలో నిర్వహించిన పాత్ర మహత్తరమైనది.

ఇక మనకు తెలియని రచనలెన్నో చెప్పలేము. లిఖితరూపంలో ఉన్నవే ఎన్నో లెక్కపెట్టడం పూర్తికాలేదు. అట్లే ఎవరో ఉదాహరించగా పేరు తెలిసీ దొరకని రచనలకు అంతులేదు. ఇంతయినా ఉన్నవానిని చూడగనే మన కడుపు నిండిపోతుంది.

ఈ సంస్కృత రచన తెలుగునాట అనాదిగానే కాదు, అనంతంగాకూడా ప్రవర్తిల్లుతున్నదే.

శాఖోపశాఖలుగా ప్రవర్తిల్లిన సంస్కృత వాఙ్మయ మహావటవృక్షంలో అలంకారశాస్త్ర శాఖ చాలా ముఖ్యమైనవానిలో ఒకటి. ఆ శాఖలోని కొమ్మలూ రెమ్మలూ ఆకులూ పూలూ అసఖ్యాకంగా ఉన్నవి.

కావ్యమంటే ఏమిటి? అందులో ప్రధానమైన అంశమేది? అన్న విచికిత్సతో ఆరంభమై కావ్యనాటకాది కల్పనాత్మక సాహిత్యహృదయాన్ని కూలంకషంగా చర్చించే విమర్శనభాగమే అలంకారశాస్త్రం. కవిత్వహృదయ సమున్మీలనం అతిసూక్ష్మంగా నడిచినది. రసవ్యంజకత ముఖ్యంకాని పైపై ఆడంబరాలు కావని వారెన్నడో నిర్ణయించినారు.

ఆనుషంగికంగా కావ్యాంతరములైన నాయిక నాయకాది విభేదాలు, రసగుణాదుల వివరణలూ, అలంకారాదుల నిర్వచనాలూ ఇందులో విస్తరించినవి. సాహిత్యశాస్త్రమనీ, అలంకారశాస్త్రమనీ ఈ శాఖకు పేరువచ్చినది.

ఈ శాస్త్రంలో ఆంధ్రులు వెలయించిన ఉత్తమగ్రంథాలు చాలా ఉన్నవి.

ఇంత అనంతమైన భూమిలో అత్యున్నత శిఖరాలను మాత్రమే ఒకతడవ పరామర్శించుకుందామన్నా చెదురు చెదురుగానే ఉంటుంది మరి!

ఈ శాఖ పూసిన తొలి పూవులలో తలయెత్తగానే కనిపించేది ప్రతాపరుద్ర యశోభూషణం. ప్రతాపరుద్రీయం అని వాడుక. విద్యానాథుడనే మహాపండితుడు ఈ ఉద్గ్రంథాన్ని రచించినాడు. దక్షిణాపథంలో పఠన ప్రవచనాలలో బహుళప్రచారం కల పుస్తకం.

ఇందులో కారికలు, వృత్తి అందుకు తగిన ఉదాహరణలు ఉన్నవి. నాయక, కావ్య, నాటక, రస, దోష, గుణ, శబ్దార్థ మిశ్రాలంకారాలనే తొమ్మిది ప్రకరణాలలో విస్తరించిన గ్రంథం.

అనాటిదాకా వచ్చిన అలంకారికుల ప్రకీచే

(11 వ పేజీ తరువాయి)

నాకుగల కర్ణాటభాషాజ్ఞానము బహుస్వల్పము. హరీశ్వరుని రగళెను సావధానముగ జదివి యాకళించుకొన్న కర్ణాటభాషాభిజ్ఞాలు నా యజ్ఞతచే నింకేమేని దోసగులు గొరలియున్న, వానినిబ్రకటించుటయేగాక యింకుదాహృతములయినవి గాక హరీశ్వర సోమనాథుల కథనములలో మఱేమయిన ముఖ్య విశేషము లున్న వానినిగూడ వెలువరింతురు గాక యని సవినయముగ బ్రార్థించుచున్నాను.

నాలను శోధించి, ముఖ్యంగా కావ్యప్రకాశాన్ని అనుసరించి ఒక సిద్ధాంతస్థాపనకు కాక, సర్వసారసంగ్రహంగా ఈ రచన నడిచినది.

ఇందులోని ఉదాహరణలన్నీ విద్యానాథుడు స్వయంగా ప్రతాపరుద్రునిపై చెప్పకొన్నవే. నాటకప్రకరణంలో ప్రతాపరుద్ర కల్యాణమన్న నాటకమే అనుబంధించినాడు. "ప్రతాపరుద్రదేవస్య గుణానాశ్రిత్య నిర్మితః, అలంకార ప్రబంధోయం సంతః కర్ణోత్సవోస్తువః" అన్నాడు.

ఈ కృతిపతి ద్వితీయ ప్రతాపరుద్రదేవుడు. కాబట్టే విద్యానాథుడు ఈ ప్రతాపరుద్రయశోభూషణాన్ని క్రీ. శ. 1800 ప్రాంతంలో రచించాడని చెప్పవచ్చును. సంగ్రహంగా సుబోధకంగా అంతదాకా వచ్చినవాని నన్నిటినీ పర్యాలోకించి వ్రాసినది కనుక దీనికొక ప్రత్యేకత ఉన్నది.

విద్యానాథుని కవిత్వంకూడా మధురంగా ఉంటుంది.

'వీరరుద్రకృపాణస్య మహిమాకోప్యసంశయః
ప్రసూతే కీర్తిగంగాం యః పీత్వా ద్విషదసృఙ్నదం'

ప్రతాపరుద్రుని ఖడ్గమహిమ గొప్పది. శత్రువుల రక్తనదిని త్రావి కీర్తిగంగను ప్రసవిస్తూ ఉంది-అంటాడు. ప్రాకృతంకూడా చక్కగా ఉంటుంది.

"ఏయనిశామహిళాణం
సోయూణ కెందదంసణామోయం
గురుయాణ నియంతియాయే
వహుయాయే సామళంవయణం."

ప్రతాపరుద్రుని చూడాలని ఓరుగల్లు ఉవిదలంతా ఉవ్విళ్ళూరుతున్నారు. తన్ను పోవద్దని పెద్దవారంటే కొత్తకోడలి ముఖం నల్లవడినది.

ఈ గ్రంథానికి అనుసరణే మూర్తికవి నరసభూపాలీయం. ఇటీవల మఱిరెండు అనువాదాలూ వచ్చినవి.

తర్వాతి ఉద్గ్రంథం అలంకారసంగ్రహం. దీనిని అమృతానందయోగి రచించాడు. ఈ గ్రంథంలో పదకొండు పరిచ్ఛేదాలున్నవి. వర్ణగుణవిచారం, శబ్దార్థవిచారం, రసనిర్ణయం, నేతృభేదనిర్ణయం, అలంకారనిర్ణయం, దోషగుణ, సంధ్యంగ, వృత్తి, రూపక, నాట్యాలంకార నిరూపణలు, చాటుప్రబంధ నిరూపణం అంటూ అలంకారశాస్త్రానికి చెందిన అన్ని విషయాలూ సాకల్యంగా విమర్శితములైనవి.

దండిభామహాదులవలెనే ఈయన కారికలుగా విరచించినాడు. ఉదాహరణలను ఏవో కొన్ని తనవితప్ప, మిగతవన్నీ ప్రాచీనులు కాళిదాసు భారవివంటివారివే దాదాపు 400 దాకా యిచ్చినాడు. కావ్యాదర్శం, కావ్యప్రకాశం, రుద్రటాలంకారం లాంటి అనేక అలంకార గ్రంథాలనూ పరిష్కరించినాడు.

"తంత్రాంతరోదితాన్ సర్వాన్
వాక్యాన్యేవ క్వచిత్క్వచిత్,
సంచిత్య క్రియతే సమ్యక్
సర్వాలంకారసంగ్రహం."

అని తాను క్రోడీకరిస్తూ ఉన్నట్లే చెప్పకున్నాడు. భక్తిరాజు వేంగిని పాలిస్తూ ఉండగా ఆయన కొడుకు మన్మరాజు అభ్యర్థనపై వ్రాశాడట. వరాంకభీమ, సమరనిరంకుశ, నూత్నసాహసాంక, కొమరాంకభీమ, గండరగండ అని ఆ రాజును పేర్కొన్నాడు.

భక్తిరాజు తెలుగుచోడులకు చెందినవాడు. ఈయన శాసనం 1355-56 లోని దొకటి దొరికింది. ఈయన కుమారుడు అన్నదేవుడు_ మార్కాపురం తాలూకా త్రిపురాంతకంలో ఇతని తొలి శాసనం కీ. శ. 1366 దొరికింది. ఈయన 1383 లో రాజ్యానికి వచ్చినాడు. ఇతనే మన్మ లేక మన్న భూపతి అని పరిశోధకు లంటారు. భక్తిరాజు రాజ్యంచేస్తుండగా వ్రాసినది గనుక ఇది 1366 కు ముందే అయి ఉండవలెను.

మోహానికి ఉదాహరణం అమృతానందయోగి వ్రాసినది చూడండి...

"ఆలోలపల్లవవతీ మవలంబ్య శాఖాం
ఆగమ్య తామితిలసైరనునీయ చూతం,
నేత్రాంబునాత్యజతి నేతుమపారయంతీ
కోపేనమన్మనృపతే కొమరాంకభూప."

ముగ్ధ ఒకచోట...నిస్సంగీతం ప్రథమవయసా నర్తితా పంకజాక్షీ...సంగీతం లేకనే యౌవనంతో ఆవిడ నర్తనం చేసింది అంటాడు. చక్కని కవికదా మాట!

ఇక తర్వాతి కనిపించే అజానుబాహువైన అలంకారికుడు రేచర్ల సింగభూపాలుడు. సర్వజ్ఞుడన్న సార్థక బిరుదం కలవాడు. శ్రీనాథునివంటి మహోద్దండ పిండంకూడా, ఈయన

ఆస్థానంలో అడుగుపెట్టేముందు "ఏటుల మెప్పింతెదో నన్ను నింకమీద రావుసింగ మహీపాలు ధీవిశాలు నిండుకొలువున నెలకొని యుండి నీవు సరసగుణ నికురుంబ శార దాంబ" అని ఒక్కసారి ధ్యానించుకోవలని వచ్చినది మరి!

రాచకొండ రాజధానిగా ఏలిన విద్వద్రాజు అనపోత నాయకుని కుమారుడీయన. ఈయన రచించిన రసార్ణవ సుధాకరం 1350 ప్రాంతం లోనిది. అత్యుత్తమమైన అలంకార గ్రంథం. రంజకోల్లాసము, రసికోల్లాసము, భావకోల్లాసము అని మూడువిభాగాలు కలవి. నాట్యాంశ వివరణ ప్రధానమైనా, మిగతవివరాలన్నీ ఉన్నవి.

ఇందులో కాళిదాసాది కవుల రచనలనుండీ అనేకంగా ఉదాహరణ లున్నవి. భోజుని శృంగారప్రకాశం - దానిమీదే ఆధారపడిన శారదాతనయుని భావప్రకాశం ఈయనకు వర వడిగా కనబడుతుంది. అయినా వానిలోని రసాభాసాది విషయాలలో ఈయన భిన్నాభి ప్రాయాన్ని గట్టిగా వెల్లడించినాడు మరి శారదాతనయుడు చెంగల్పట్టుజిల్లాలోని ప్రసిద్ధ పండితకుటుంబానికి చెందినవాడని నీలకంఠ శాస్త్రిగారు రింటున్నారు. ఒకవేళ ఆయన కూడా అందువల్లనే ఆంధ్రుడేమో అని నా అను మానం. అనుమానంమాత్రమే.

సింగభూపతి సాహిత్యవేత్తే కాక సరసమైన కవిత్వం వ్రాయగలవాడు. తనవే చాలాచాలా లక్షణాలకు లక్ష్యాలుగా ఇచ్చుకొన్నాడు. విప్రలంభకు ఉదాహరణ యిది చూడండి:

"చంద్రబింబ ముదయాద్రిమాగతం
పశ్య తేన సఖి వంచితా వయం
అత్రకిం నిజగృహం నయస్వమాం
ఉత్తవాక్ మిళపిపక్ష్ధేవఘూః"

నెలపొడిచింది. అతగాడు మోసంచేశాడు. రాలేదు. ఇకిక్కడెందుకు పద-అయినా అక్కడికిమాత్రమెందుకు ?— అంటుందా జవరాలు పాపం.

ఈయన మరొకటి సంగీత సుధాకరము నే శాస్త్ర గ్రంథమేకాక, కువలయావళి అనే నాటకంకూడా రచించినాడు.

మరి ఈ సర్వజ్ఞ సింగమనాయుని ఆస్థానం లోనే ఉన్న మరొక గొప్ప పండితుడు విశ్వే శ్వర పండితుడు. ఈయన చమత్కారచంద్రిక అనే ఒక ఉత్తమ గ్రంథాన్ని వ్రాసినాడు. ఈయనతో ప్రశంసించబడడంకూడా ఎంతో గొప్పగా సింగభూపతే భావించాడని కువల యావళిలోని పద్యం సూచిస్తుంది.

"అహో సాహిత్య సౌభాగ్యం
శ్రీ సింగధరణీ పతేః
శ్లాఘ్యా యేయస్య సన్నద్ధాం
విశ్వేశ్వర సరస్వతీ."

సింగభూపతి సాహిత్య సౌభాగ్యం ఏమని చెప్పను. విశ్వేశ్వరవాణే ఆయనను ప్రస్తుతించ సాగినదికదా...కాదా మరి!

సింగభూపాలుని రసార్ణవ సుధాకరం శ్రీయులు వెంకటరమణయ్యగారి యథా మూలా నువాదంతో సహా పిఠాపురం రాజా వారు 1953 లో ప్రచురించారు.

ఇల్లే కొండవీటి పెదకోమటి వేమారెడ్డి సాహిత్యచింతామణి 1398-1415 ల మధ్య వెలువడినది. ఈయన సంస్కృతంలో సమ గ్రంగా రచనలు సాగించిన ప్రముఖుడు.

కుమారగిరిప్రభువు వసంతరాజీయంకూడా 14 వ శతాబ్దిలోనిదే.

మన శాస్త్రాలన్నిటా మూలగ్రంథాల కెంత గౌరవమున్నదో వాని వ్యాఖ్యానాలకుకూడా అంతే ప్రాధాన్యం ఉన్నది. ఇవి పేరుకు టీకలేకాని, వీనిలో ఎన్నెన్నో అంశాలు అనేక గ్రంథ సంచయంనుండీ వెలికితీసి సమన్వయించి ఒక నిర్దిష్టపథాన్ని సూచించడం జరుగుతుంది.

అలా చెప్పుకోదగిన వ్యాఖ్యానం మల్లి నాథసూరి తరళ. ఉత్కళరాజు నరసింహుని ఆస్థానంలోని విద్యాధరుడు వ్రాసిన ఏకావళికి ఈయన వ్రాసిన వ్యాఖ్యానమే తరళ.

వ్యాఖ్యాతృ చక్రవర్తి పెద్దిభట్టు అనే ఈ మల్లినాథసూరి మహాకావ్యాలకు వ్రాసిన వ్యాఖ్యానాలు— ఈనాటికీ— ఇరవై ముప్ఫై మిగతవారు వ్రాసినవి ఉన్నా అతి ప్రచారంలో ఉన్నవి.

తరళ వ్యాఖ్యానంకూడా అంత సమగ్రం గానూ, అనేక సాహిత్యశాస్త్ర గ్రంథాలను సమాలోచించి సమన్వయించి ఈయన వ్రాశారు. ఈయన 15 శతాబ్ది ప్రారంభంలోని వాడని సాహిత్య చరిత్రకర్తల నిర్ణయం.

మల్లినాథసూరి కుమారుడు కుమారస్వామి సోమపీథి. ఈయన విద్యానాథుని ప్రతాప

రుద్రయశోభూషణానికి రత్నాపణం అనే వ్యాఖ్యానం రచించినాడు. ఈ వ్యాఖ్యానం కూడా ప్రతాపరుద్రీయమంత వ్యాప్తిలోనూ ఉన్నది.

ఇట్లే కావ్యప్రకాశానికి చక్కని వ్యాఖ్యానాలను చెరుకూరి కొండుభట్లు, తాళ్ళపాక తిరువేంగడనూరి రచించారు. తర్వాత చాలా కాలానికి వ్రాసిన మల్లాది లక్ష్మణసూరి వ్యాఖ్యానం కూడా ఇక్కడే పేర్కొనవచ్చును.

వామనుని కావ్యాలంకార సూత్రవృత్తికి 14 వ శతాబ్దిలోనే రచించిన మరొక వ్యాఖ్యానం కామధేనువు. వ్యాఖ్యాత గోపేంద్ర తిప్పభూపతి. అసలు వామనుడే భీష్మవామనుడన్న ఆంధ్రుడని అనుమానించిన వారు కొందరున్నా అది విశ్వసించే వారు తక్కువ.

ఇక యిట్లా అనేకంగా క్రమంగా అనేక రచనలు వస్తూనే వచ్చినవి. వ్యాఖ్యానాలూ సంకలనాలూ, కేవలం అలంకారాలను వివరించేవి ఎన్నో అముద్రితాలు కూడా కనిపిస్తాయి. కానీ తిరిగీ 17 వ శతాబ్దికి గానీ మహోత్తమ రచనరాలేదు.

ఆంధ్రులు వ్రాసిన సాహిత్య శాస్త్ర గ్రంథాలలోనే కాదు, సంస్కృత సాహిత్యాకాశంలోనే ధ్రువతారగా వెలుగొందే జగన్నాథ పండితరాయలే ఆతర్వాతి గొప్ప అలంకారికుడు.

ఈయన కోనసీమలోని ముంగండ అగ్రహారంలో పేరుభట్టు అనే సర్వశాస్త్రపారంగతుడైన పండితునికి జన్మించినాడు. తండ్రివద్దనే కావచ్చును చదివి మహావిద్వాంసుడయినాడు. తర్వాత ఢిల్లీకి వెళ్ళి పాదుషా షాజహాన్ దర్బారులో పండితరాజయినాడు. షాజహాన్ కొడుకు దారాను ప్రస్తుతించిన పట్టులూ ఈయన రచనలలో ఉన్నవి.

జగన్నాథుని రచనా వ్యాసంగం 1620-1660 మధ్య నడచినదని కాణే పండితుడు ఈ కారణాలవల్లనే అన్నాడు.

అలంకారణ శాస్త్రంలో ఈయన వ్రాసిన రసగంగాధరం మహోత్తమ రచన. ఈ శాస్త్ర రచనలలో కావ్యప్రకాశం, ధ్వన్యాలోకం వలెనే ఇంతమహత్తరమైనది మరొకటి కానరాదని అందరూ అంగీకరించిన విషయం. సర్వగ్రంథ సమాలోచనంచేసి దీనిని సమకూర్చినాడు.

మన దురదృష్టంకొద్దీ ఈగ్రంథం అయిదు ఆననాలకూ కేవలం ఒకటిన్నర ఆననంవరకు మాత్రమే దొరుకుతున్నది. ఇంతవరకే వ్రాసి ఉంటాడని కొందరు పండితులంటే, మిగత పోయిందేమోనని మరికొందరంటారు. కానీ తర్వాత చిత్రమీమాంస ఖండనం వ్రాశాడు కనుక, దీనిని పూర్తిచేయకనే ఆయన గతించాడనేందుకు ఆస్కారం తక్కువ.

కావ్య లక్షణంతో ఆరంభించి రసవిచారం, శబ్దార్థ గుణవిచారం, ధ్వని వివరణం ముగించి అలంకారాలలో ఉత్తరాలంకారంవరకూ ఇందులో ఆయన వివరించినాడు. ఇంత విపులంగా, నిశితంగా, నిశ్చితంగా వ్రాసినవారు అరుదు.

జగన్నాథుని రసగంగాధరంలోని సంక్తులు తార్కికపంక్తుల్లా శబ్దబోధ చెప్పుకుంటేగానీ కుదరనంత చిక్కగా చక్కగా ఉంటాయి. ఒక్కొక్కదానిలోనూ అత్యల్ప విభిన్నతలతో విడదీసి విడదీసి వింగడించడంలో ఈయన అసమానుడు.

'రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం' అని వృత్తిలో కలిపి 'చమత్కారజనక భావనా విషయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం' అన్న ఈయన కావ్యనిర్వచనం సర్వ విమర్శకులకూ శిరోధార్యమైనది. అలంకారాల వివరణలలో ఇక ఈయనకు సాటి ఈయనే.

జగన్నాథుడు సూత్రాలూ వృత్తీ స్వయంగా వ్రాసుకోవడమే గాక ఉదాహరణలూ తనవే ఇచ్చుకున్నాడు.

ప్రతిపక్షులను పూర్వపక్షం చేయడంలో పండితరాజు పద్ధతి చండప్రచండమైనది. అతి నిశితమూ, అత్యంత ప్రతిభాసముత్తేజకమూ అయిన పద్ధతిలో యీయన రాద్ధాంతసిద్ధాంతాలు చకితులనుచేసివేస్తాయి. అప్పయ్య దీక్షితులంతటి మహావిద్వాంసుని క్రోడపత్రాలను చించి చెండాడి...మయూయం జానాతి ద్రవిడ శిశుః...అని గర్జిస్తాడు.

రసస్వరూపం, తద్ధ్వనిరూపతనూ నిశ్చయించి నిలుపదలచే సాహిత్యంలో నిత్యనైవేద్యం పొందుతున్నవాడీయన.

రసగంగాధరమే కాక, అప్పయ్యదీక్షితులు వ్రాసిన చిత్రమీమాంస అనే అలంకార గ్రంథాన్ని ఖండిస్తూ చిత్రమీమాంసా ఖండనం కూడా ఈయన వ్రాసినాడు. అదీ యిదీ కూడా అసంపూర్ణాలే.

ఆతర్వాత పేర్కొనదగినది శ్రీకృష్ణకవి రచించిన మందార మరందచంపువు. ఇందులో అలంకార శాస్త్రవిషయాలే కాక ఛందోవిషయాలుకూడా ఉండడం మరొక విశేషం. ఇందులోని విభాగాలకు బిందువులని పేరు. వృత్తబిందువు, సారబిందువుఅంటూ పదకొండు విభాగాలిందులో ఉన్నవి.

ఉదాహరణ భాగాన్ని ఒక గంధర్వ దంపతులు విమానంలో బయలుదేరడం రజత పీఠపురి కనిపించడం, దానివర్ణన, తర్వాత మధ్వస్వామి దర్శనం ఇట్లా కథగా నడుస్తుంది. వృత్తబిందువు పూర్తిగా వివిధ వృత్తాల ఛందస్సును వివరిస్తుంది.

కవిత్వం ఎక్కువగా పదాడంబరంలో నిండిఉన్నది. వ్యాకరణంలో గొప్ప పాండిత్యం కలవాడినన్నట్టుగా కవి సోనూచ్యతే, రారాజ్యమానవంటి పదాలు ప్రయోగిస్తాడు.

"మనోహృద్య గద్యానవద్యోరు పద్యం
ప్రబంధం రసజ్ఞా యది స్యుగ్రజేయుః
నచేత్తే త్యజేయుః పురంధ్రీ కదంబం
యువానో భజేయుః సదస్యే త్యజేయుః."

ఇదీ యీయన ధోరణి. తాను కవిత్వంలో ఏక డింభకుడననీ, గోపీ కామకేళీకలాప ప్రణయాచరణ చిత్తుడననీ చెప్పుకున్నాడు. గుహపురం జన్మస్థలం — పేరు కృష్ణవర్మ.

మరి నాలుగయిదు బిందువులనుండీ చంద్రశేఖరశర్మకూడా దీనికి రచయితే అయినట్టు గద్యలోఉన్నది. ఈయన అయిదో శతాబ్దం వాడేమోనని కొందరుపండితులన్నారు. కానిదే అన్నట్టు అప్పయ్యదీక్షితుల అనుకరణ ఇందులో కొల్లగా ఉండడంవగైరాలవల్ల చాలా తర్వాతివాడనే చెప్పుకోవలసివస్తుంది.

దీని వ్యాఖ్యానం మాధుర్య రంజని. కర్త పేరు తెలియదు. 'ఇతి మందార మరంద వ్యాఖ్యాయాంగూఢ కర్తృకాయాం' అంటూ ఉంటుంది గద్య. అదైనా అయిదో బిందువు వరకే ఉన్నది. ఇదికూడా కృష్ణశర్మ నిర్మితమే నని అంటారు.

ఇంక 18–19 శతాబ్దులలో అలంకార గ్రంథాలు రచించిన ఆంధ్రులు చాలామంది ఉన్నారు. బుక్కపట్టణం శ్రీశైల నరసింహాచార్యులుగారి అలంకారేందు శేఖరం, చావలి రామయశాస్త్రిగారి అలంకార ముద్రావళి, అభినవ కాళిదాస బిరుదాంకితుడైన అలూరి నరసింహకవి నంజరాజయశోభూషణం, మేకాధీశ శబ్దార్థ కల్పతరువువంటివి అముద్రితాలు చాలా ఉన్నవి.

శ్రీకృష్ణ బ్రహ్మతంత్ర పరకాలయతీంద్రులు వ్రాసిన అలంకారమణిహారం ఉత్తమగ్రంథం. వీరు 19 శతాబ్దివారే. మన రాళ్ళపల్లి అనంత కృష్ణశర్మ గురువులు.

ఇలా జాబితా పెరుగుతూనే ఉంటుంది. దాదాపు వందదాకా సంస్కృతాలంకార శాస్త్రంలో తెలుగువారి రచనలు తెలిసినవే ఉన్నవి. ఇంకెన్ని బయటపడాలో తెలియదు. ఈ విషయంలో మౌలికమైన పరిశోధన జరిగితే ఒక ఉద్గ్రంథమే వ్రాయవలసినంత విషయమున్నది.

ఇంతకూ సంస్కృతసాహిత్య ప్రపంచంలో అలంకారికశాఖ బహు గొప్పది. అందులో ఆంధ్రుల రచన అనంతం, అఖండంకూడా.

శహాజీ మహారాజు

విద్యాసు హృద్యాసు మనోజ్ఞ గద్య
పద్యాసు సర్వాసు నవీన భోజం,
ఆద్యం సతాం నీతి మతాం నృపాణాం
త్యాగేశ రూపం శహ భూప మీడే.

పరిసర సాహిత్యాలు :

తులసీదాస రామాయణం : తొలి తెలుగు సేత

శ్రీమతి 'నివేదిత'గారు

—: o :—

హిందీ వాఙ్మయాకాశంలో సహస్రకిరణుని వలె సర్వదా ప్రకాశించు మహాకవి తులసిదాసు 'రామచరితమానసము' ప్రపంచ మందలి 'మహాకావ్యశ్రేణిలో చేరదగినదని విజ్ఞుల యభిప్రాయము.' ఉత్తర భారతదేశంలో సర్వజనసమ్మాన్యమైన ఈ కావ్యము తదితర ద్రావిడభాషలలోనికి పరివర్తితమైనదో లేదో కాని, తెలుగులోనికి గతశతాబ్దిలో సామూలాగ్రంగా పరివర్తితమైనది. మహోద్దండకవి, పండితుడు అని ప్రఖ్యాతివడసిన శిష్టు కృష్ణమూర్తి శాస్త్రిగారు దీనిని అనువదించినారు.[1] వీరి కాలము 1880 ప్రాంతము. కాని ఇది అముద్రితంగా ఉండిపోయినందున నవీనకాలములో మరి రెండు అనువాదాలు తెలుగులో అవతరించినవి. శ్రీ ఏసుమర్తి శ్రీనివాసరావుగారు తులసి రామాయణాన్ని చక్కని వచనశైలిలో వ్రాసియున్నారు. దానిని వావిళ్లవారు ముద్రించియున్నారు. శ్రీ భాగవతుల నరసింహశర్మగారు దీనిని మనోహరమైన పద్యకావ్యముగా రచించినారు. దీనిలోని కొన్ని భాగములు భారతి పత్రికలో ప్రకటితమైనవి. గ్రంథమును ఆ వెనుక పూర్తిగా ముద్రితమైనది. కాని హిందీభాషా ప్రాధాన్యము గుర్తింపబడని కాలమందగుటచేతనో యేమో ఈ యనువాదములు ముద్రితములయ్యును మనవారి నాకర్షింపలేదు.[2]

---

1. ఈ గ్రంథమును సూక్ష్మముగా పరిశీలింప అయోధ్యాకాండము పూర్తిగాను, అరణ్యకాండమున మారీచవధవఱకు మాత్రమే శిష్టు కృష్ణమూర్తిశాస్త్రిగారి కృతమని తెలియుచున్నది. బాలకాండమును, అరణ్యకాండశేషము, సుందరకాండాంత గద్యలలో మండ కామయ్య కృతమని లిఖితమైయున్నది. కిష్కింధాకాండాంతమున మండ నరహరి అనియున్నది. యుద్ధకాండాంతమున, ఉత్తరకాండాంతమున కవి పేరే లేదు. కర్తృత్వ నిర్ణయమునకు సులభముగా నుండునట్లు ప్రతి కాండముయొక్క ఆద్యంతములను ఈ వ్యాసము చివర క్రమముగా నిచ్చుచున్నాను.

కళింగదేశమున మండవారు ప్రఖ్యాత కవివంశమునకు చెందినవారు. వీరు విశాఖ మండలమున విజయనగర సంస్థానమునకు సంబంధించినవారు. ఈ వంశమువారు విజయనగర సంస్థానమున ఆస్థానకవులు. వీరిలో మండ చిట్టికామశాస్త్రి, అతని సోదరుడు లక్ష్మీకామశాస్త్రి బహుగ్రంథకర్తలు. ఆంధ్ర తులసీరామాయణములో మండ కామయ్య నరహరి యని రెండు పేర్లు వేఱుగా తెలుపబడియున్నను అవి ఒక్క కవి పేరే. ఆ విషయము ప్రాచ్యలిఖిత పుస్తకశాలలోని స్వప్నాధ్యాయము (R 853) అను అముద్రిత గ్రంథముయొక్క గద్యనుండి తెలియుచున్నది.

"ఇది శ్రీమద్రామచంద్ర కరుణాకటాక్ష లబ్ధకవిత్వవైభవ భారద్వాజగోత్ర పవిత్ర మండవంశపయః పారావార రాకానిశాకర లక్ష్మీనృసింహార్యపౌత్ర రామచంద్రపండితపుత్ర సకలసుకవిజనవిధేయ నరహరి కామేశ్వర నామధేయ ప్రణీతంబైన స్వప్నాధ్యాయమునందు సర్వంబు నేకాశ్వాసము."

పై విషయమంతయు నేను శ్రీ నిడుదవోలు వేంకటరావుగారి మూలమున తెలిసికొంటిని వారికి నా కృతజ్ఞత.

2. ఈ నడుమనే మైలవరపు సూర్యనారాయణమూర్తిగారు తులసీరామాయణమునందలి బాలకాండమును 1421 పద్యములలో తెనుగున సంతరించిరి. ఈ గ్రంథమందలి 8 సంవత్స

దినదిన ప్రవర్ధమానమగుచు, ప్రజాలోకము నధికముగా నాకర్షించుచు, రాజభాష కాబోవుచున్నది హిందీ భాష. దానికిని మన తెలుగుభాషకును గల పరస్పర సాహిత్యసంబంధము నేడత్యావశ్యకముగా మనము గుర్తింపవలసియున్నది. దాని కనుగుణముగా నా భాషలో మకుటాయమానమైన తులసీ రామాయణముయొక్క ప్రథమ ఆంధ్ర అనువాదము గూర్చి తెలియజేయుడమే ఈ వ్యాసోద్దేశము. పైన చెప్పినట్లు అముద్రితమైన ఈ గ్రంథము మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున R 599. A. B C. సంఖ్యగా వర్ణితమైయున్నది. గ్రంథమంతయు మూడు తోలుబైండు సంపుటములలో రచితమైయున్నది.

శిష్టు కృష్ణమూర్తి గారు ఈ వరకు ఆంధ్రలోకమునకు సుపరిచితులే. సంస్కృతాంధ్రములయందే కాక సంగీతమునందును గొప్ప విద్వాంసులు. ఉభయభాషలయందును అసమానమైన పాండిత్యమును గలిగి బహు మహాగ్రంథములను రచించిన విద్వత్కవి కృష్ణమూర్తిశాస్త్రి గారు ఇతని సంపూర్ణ జీవితచరిత్ర ఇతని కుమారుని కృతియగు అమిగుక కావ్యపీఠికయందు శ్రీ నిడదవోలు వేంకటరావు గారు విపులముగా వ్రాసియున్నారు. అందు వారే మొదట కృష్ణమూర్తిశాస్త్రిగారు హిందీ భాషలోకూడ పండితుడనియు, ఈ గ్రంథమును రచించినాడనియు సూచించియున్నారు. ఇప్పటికి రమారమి నూరుసంవత్సరముల క్రిందటనే హిందీభాషలో పరిశ్రమచేసి అపారమైన పాండిత్యమును గడించిన కృష్ణమూర్తిశాస్త్రిగారిని ఈనాడు మన మెంతయో కొనియాడవలసియున్నది. ఈతిదే - 'రాజారాణీ విలాస'మను మఱియొక అముద్రితగ్రంథమునుబట్టి ప్రసిద్ధ సూఫీ కవి జాయసి 'పద్మావత్'లోని కొన్ని పద్యములను అనువదించినట్లు తెలియుచున్నది. దానిని గూర్చి వేఱుగా తెలుపుదును.

మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారపు Triennial catalogue. Vol. IV. Part 3-pp 1514 లో ఈ గ్రంథమును గూర్చిన వివరమిది :—

'రామచరితమానస సరోవరము (తులసీదాస రామాయణము) - సమగ్రము. హిందీభాషలో తులసిదాసకవి రచించిన తులసిరామాయణమునకిది తెనుగుచేత. కర్త పేరిందు గానవచ్చుట లేదు. ఇందు హిందీగ్రంథమందున్నట్లు దోహా, సోరఠా, చౌపాయి మొదలగు వైభాషికవృత్తములు వాడబడియున్నవి.'

'R. No. 599 A. B C అని మూడు బృహత్ సంపుటములలో చక్కని వ్రాతతో నున్నది. దీని బాహ్యస్వరూపము.

$10\frac{8}{4} \times 9\frac{3}{8}$ అంగుళములు. పేజికి 20 పంక్తులు. సుమారు 1000 పుటలలో నున్నది.

ఆదికవి వాల్మీకిచేత ప్రథమ కావ్యముగా రచితమగు రామాయణమున శ్రీరాముడు ఒక ఆదర్శమానవుడుగా చిత్రితమగుట విజ్ఞులందఱెఱిగినదే. తరువాతి కాలమున శ్రీరామచంద్రుని అవతారపురుషునిగా, భగవంతునిగా అడుగడుగున భావించు అధ్యాత్మరామాయణాది రచనలు బయలుదేరినవి. తులసీదాసు వాల్మీకిని అనుసరించలేదు. పదపదమున రాముని భగవంతునిగా కొనియాడుచు తన అపారమయిన రామభక్తిని వెల్లువగా ప్రవహింపజేసి ఆ భక్తిరస ప్రవాహములో కావ్యపాత్రలన్నిటిని ముంచి తేల్చినాడు. హిందీ వాఙ్మయములో సర్వోత్కృష్టమయిన కావ్యరాజము రామచరితమానసము. దోహా, సోరఠా, చౌపాయి, ఛంద, కుండలియా - అను పేర్లుగల దేశీయ గేయచ్ఛందస్సులలో పండిత పామరులకు గాన యోగ్యముగ అవధి భాషలో నీకావ్యము రచితమయినది. ఉత్తర హిందూదేశమున తులసీరామాయణము ప్రతి

రముల క్రిందనే తులసీరామాయణమంతయు 5000 పద్యములలో ననువదించితిమని కేవలము కాండమాత్రమే [illegible] వీలయినది తెలిపియున్నారు.

యింటను పూజింపబడుచుండు మహత్తర గ్రంథము. హిందీభాషలో దీనిపై వ్యాఖ్యానములు తండోపతండములుగ బయలుదేరుటయే యీ కావ్య ప్రాశస్త్యమునకు పరమ ప్రమాణము. మన ఆంధ్ర వాఙ్మయమునందు పోతన వలె భక్తి పారవశ్యమును ప్రతి యక్షరమందును తులసీదాసు, రామాయణమున ద్యోతకము చేసినాడు. రామచరిత మానసము భక్తి రసాంబుధి అనిన అతిశయోక్తి యెంతమాత్రము కానేరదు. పాఠకులు అప్రయత్నముగనే భక్తిరస పారావారమున మునిగితేలి రసతన్మయులగుదురు. 'స్వాంతస్సుఖాయ' అని తులసీదాసు తన ఆత్మప్రీతికై రామచరితమును వ్రాయుచున్నానని చెప్పుకున్నాడు. ఇట్టి మహాకావ్యమును దాక్షిణాత్యులమగు ఆంధ్రులను గూడ ఆకర్షించుట సమంజసముగానే యున్నది.

కాని, తొలుత పేర్కొన్న వచన పద్యానువాదములు మొన్న ప్రకటితమయిన సూర్యనారాయణమూర్తిగారి అనువాదము కన్నను ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున విజయనగర మహారాజావారి సంస్కృత పుస్తక భాండాగారపు ప్రతిని చూచి వ్రాయబడిన ఈ రచన విశిష్టమయియున్నది. తులసీదాసు భక్తి భావామృతమును ఆంధ్రులకు అందజేయుట అనువాదకులందరి యుద్దేశమే యైనను, అనువాదములు తెనుగున ప్రసిద్ధమయిన దేశి ఛందస్సులలోను, సంస్కృత వృత్తములలోను జరుగుచున్నవి. 'హిందీసాహిత్యము'—అను పేరున హిందీ వాఙ్మయచరిత్రను తెనుగున రచించిన శ్రీ అయాచితుల హనుమచ్ఛాస్త్రిగారును కొన్ని రసవత్తరమయిన పట్టులను ఆ గ్రంథములో తెనుగున పద్యరూపమున అనువదించియున్నారు. వీరుకూడ దేశి ఛందస్సులను (అనగా మూలములోనున్న ఛందోరూపమును) తెలుగులో ప్రవేశపెట్టలేదు. కాని కృష్ణమూర్తి శాస్త్రిగారు మండ కామేశ్వరశాస్త్రిగారు మూలములోనున్న ఛందఃపద్ధతిని తెలుగులో ప్రవేశపెట్టినారు. ఇంకొక విశేషముగూడ ఈ సందర్భమున చెప్పవలసియున్నది. మూలమున తులసీరామాయణమున అంత్యప్రాసలేగాని ద్వితీయాక్షర ప్రాస పాటింపబడలేదు. ఈ తెనుగు అనువాదములో తెనుగు భాషకు సహజమయిన యతిప్రాసలు చాలవఱకు పాటింపబడినవి. దీనివలన నాదసౌందర్యము మరింత హెచ్చినది. హిందీభాషలో దోహా, సోరఠా, రోలా, కుండలియా మొదలగునవి మాత్రా ఛందస్సులు. దోహా విషమ ఛందస్సు. ఒకటి, మూడుపాదములలో పదమూడు మాత్రలు. రెండు, నాలుగు పాదములలో పదునొకండు మాత్రలు ఉంటాయి. మనము కందము, గీతము కొన్ని సందర్భాలలో రెండు వరుసలలోనే వ్రాసినట్లు దోహా, సోరఠా మొదలగువానిని రెండు వరుసలలోనే వ్రాసెదరు. దోహాకు ఆదిని జగణముండరాదు. సమపాదాంతమున లఘువు ఉండి తీరవలయును. ఈ దోహాకు మారురూపమే సోరఠా—ఒకటి, మూడు పాదములలో పదునొకండుమాత్రలు, రెండు, నాలుగు పాదములలో పదమూడు మాత్రలు నుండును. అనగా దోహా విషమపాదములు సోరఠాయొక్క సమపాదములగును.

చౌపాయిలో నాలుగు చరణాలుంటాయి. ప్రతి చరణములో పదహారుమాత్ర లుంటాయి. అంతమున జగణముగాని, తగణముగాని యుండరాదు. రోలా-పాదమునకు నిరువదినాలుగు మాత్రలు. పదునొకండవ మాత్రపై విశ్రమస్థానము. దోహా, రోలాలు కలిపితే కుండలియా అవును. ఇలాగే మొట్టమొదటి రోలా, తరువాత ఉల్లాల్ అను ఛందస్సు కలిపితే ఛప్పయి-చౌపాయి అగును. ఉల్లాల్‌లో నిరువదియెనిమిది మాత్ర లుంటాయి. పదిహేనవమాత్రపైన యతి. కాని కొందరు ఇరవైఆఱు మాత్రలతో రచన చేసెదరు. అప్పుడు పదమూడవమాత్రపై యతి.

ఈ వ్యాసములో అముద్రితమయిన రామచరిత మానసముయొక్క రమ్య ఆంధ్రానువాదమును పాఠకులకు తెలియజేయుటయే నా ముఖ్యోద్దేశము. గ్రంథకర్తృత్వమును గూర్చి నిర్ణయించుటగాని మూలముతో సరిపోల్చి తారతమ్యములను తేల్చుటకు గాని ప్రస్తుతము నేను పూనుకొనలేదు. కాని కొన్ని ఉదాహరణములు మాత్రము ఆయాపట్ల మూలముతో గూడ నిచ్చుచున్నాను. నాకు హిందీ భాషయందుగల అల్ప పరిజ్ఞానమును పురస్కరించుకొని నే నింతమాత్రమే తెలియజేయ సాహసింపగలిగితిని. కాని ఈ గ్రంథమును మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారమున చూచి

నప్పటినుండి సమగ్రమయిన యీ అనువాదము తెలుగు పాఠకలోకమునకు తెలియుట యెంతేని అవసరమని నాకు స్ఫురించినది. ఈ బృహద్గ్రంథము వెలుగునుచూచు యోగము త్వరలో కలుగవలయునన్న ఆశతోనే నేనీ వ్యాసము వ్రాయ తలపెట్టితిని. ఈ అనువాదము ప్రాకృత ఛందోరీతులలో తెనుగు మాధుర్యమును మరింత మధురమొనర్చి గానయోగ్యమై పండిత పామరులకు సులభము, అవగాహనము నగు శైలిలో రచితమైయుండుట ముదావహమయిన విషయము. అనువాదము చాలవరకు మూలానుసరణమే కాని మక్కీకి మక్కీగా ప్రతిచోట లేదు.

ఈ గ్రంథము ముద్రితమయినచో ఆంధ్ర వాఙ్మయ సరస్వతి కొక నూతనాభరణముగ వెలయగలదనుటలో సంశయములేదు. హిందీ భాషానభిజ్ఞులయిన ఆంధ్రులు తులసీ రామాయణమందలి భక్తిరసమును యథాతథముగ గ్రోలుటయేగాక మూలమునందువలెనే గీతామృతలహరిలో నోలలాడు సదవకాశము కూడ లభింపగలరు. వంద సంవత్సరముల క్రిందటనే తులసీదాసుని రామచరిత మానస సరోవరమును మథించి ఆంధ్రభాషలో ప్రాకృత ఛందోరీతులలో, భక్త్యామృతమును లోకమున కంతటికిని పంచిపెట్ట ప్రయత్నించి కృతకృత్యులైన శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి, మండ కామేశ్వరశాస్త్రి కవులు సర్వదా, సర్వథా వందనీయులు.

కృత్యాది—

వర్ణానా మర్థసంఘానాం
రసానాం ఛందసామపి,
మంగళానాం చ కర్తారౌ
వందే వాణీ వినాయకౌ ॥

గీ. మంగళము వర్ణ వాక్యములకు రస
ములకు ఛందములకు మంగ
ళౌఘములకు కర్తలైన వాణీ గణే
శ్వరుల కేనొనర్తు వందనములు.

భవానీ శంకరౌ వందే
శ్రద్ధా విశ్వాసరూపిణౌ,
యాభ్యాం వినా న పశ్యంతి
సిద్ధాస్స్వాంతస్థ మీశ్వరమ్.

శ్రీ గిరిజానారీ హృదయేశా
శ్రీ గురురజతాద్రి వరనివేశా
యోగిమానస పయోరుహావాసా.
నీ పదములు చింతింతు నమేశా
పాపంబుల నెడబాపు గిరీశా
చాపీకృత కాంచన శైలేంద్రా
దీపిత మకుటస్థిత నవచంద్రా.

బాలకాండాంతము

చౌ॥ శ్రీరాఘవులా సీతాదులతో
హరి గతి సమోద్యతులగుచు తమితో
కేళిగ గాగిరి పౌరుల ప్రీతిన్
వీరి రహిం స్వామి నారీతిన్.

దో॥ వినిపింపగ వలెనా గాదగమా
ఘన సీతా రాఘవులకు నమా
నను ము సాశో మోహ నిదానములన్
వినుతి జేయ నేర్తున నామములన్.

హ॥ ఇది నిజమనసం గతి పవిత్రం
బగుటకై తూచిన గతిన్
దాసలరి రామునికి తులసీ
దాసు దొసరిచె నేమతిన్
శ్రీ నలువు రాము నుశోభ
పారము జేర శక్యమె యేరికిన్
సానందముగ సీతా వివాహో
త్సవము వినియెడివారికిన్.

హ॥ ఘనుడయి రాముడ ఖండ సుఖ మం
గళము లిడి బ్రోచును సదా
తనివొందగ నింపుసాని తులసీ
దాసరామాయణ కథా
భినుత మార్గము తెనుగు బాసక
వివిధముగ దోహాగలన్
జనహరి కరుణ మండకామే
శ్వర కృతము వర్ధిలునిలన్.

సోరఠా॥ సీతారామ వివాహ క్షేమ
యశము వినువారలకు
సాతత సంపదనిచ్చు నలఘు
రామ యశము జనులకు.

గద్య॥ ఇది శ్రీ సకల కలికలుష విధ్వంసనకరంబగు రామచరితమానస సరోవరంబున బాలకాండంబను ప్రథమ సోపానము.

అయోధ్యా కాండాంతము :—

దో॥ భగవత్ నిహృదయంబున ప్రేమ
ప్రభు పాదుకలర్చించు
నిరతి దీగనన్నియు నడిగ (?)
నెరి [illegible] ధృతులెందు.

చౌ॥ పులకాశ్రులు గని బోరు రఘువీరుం

......

లలి భరతుడు వ్రత కలన దనరగన్
బలికిరి లోకులు భరతుని ఘనుగన్
హరి భరతులగని యతని చరితులన్
పరగ సంకోచభావము వ్రతులన్.
గురుడును లజ్జాకులతం గాంచెన్
పరమవిభూతి తిరస్కృతము మించెన్
మృదుమధురము సమ్మద కారణమౌ
పదభియాతి కలిపాపహరణ మౌ
స్పదము శుభములకు భవమోహనిశి
విదళింపగ రవి వెలయును నాశన్
పాపదంతి మృగపతి సంస్మృతి దము
తాపస సమాజ విదళన పటురవము
శ్రీపతి ప్రేమసింధు శీతగుం
డేపుమీర భువి నెన్నంగ దగున్.

ఛంద్॥ సీతారామ సంధ్యాన పరుడగు
ధన్యుడిల భరతాన్యుడెం
దగు దూర విషయత సాగముని
జనభారతముడు తెదన్యుడెం
దొ ఘోరదుఃఖ విదూర దూషణ
దూర సుయశోధారియంగ
ధీరు డెవ్వడు తెలివి రామఖ్యాతి
గను మెలుగ కుండెడియున్.

సోరఠా॥ భరతచరిత మెవగయినా
నిరతి వినినవారికి రామా
పరమానుభవమగునూ నా
భవులకయిన వైరాగ్యముగు.

ఇతి శ్రీ తులసీరామాయణే ఆంధ్రకవితాయాం మయోధ్యాకాండః.

అయమయోధ్యాకాండ శ్శిష్టు కృష్ణమూర్తినా కృతః.

Vol III. లో ఏబదిపుటలలో అరణ్యకాండ మున్నది. ఇది కాకాసురవధతో ప్రారంభమగును.

దోహా॥ గిరిజా రామగుణాలి
పరతత్త్వము విరతమునిగను
హరిభక్తి హీనుడాలి
నరయ మొరకు ధర్మమగునెళ్

... ...

... ...

కుండలియా వృత్తము :
భజింతు భక్తగమ్యమున్
భవదయాతి రమ్యమున్
సుజాతి దత్తమోదమున్
నిజంబు నీదుపాదమున్
భజింతు నిన్ను సుందరున్
నైవాంబురాశి మందరున్
గజాతి చాపిలోచనున్
గరాళదోషలోచనున్
ప్రలంబ బాహు విక్రమున్
ప్రభుత్వలక్షిత క్రమున్.

అరణ్యకాండాంతము :—

దోహా॥ హరిని గొల్చునారే ఫస్టలగు
గుణ రాగణార
వరయతిమును బోగడిన
వారు హరిభక్తిగల్గు విగగ.

దోహా॥ దీపశిఖ వంటిద గంగా
నో ప్ర శలభమగుచిత్త
మీ పగిలగని రాము
భజయింపు సుగతులీనగోతి.

గద్య॥ ఇతి శ్రీ సకల కలి కలుష విధ్వంసన కరంబగు రామమానస సరోవరంయన నారణ్యకాండంబను తృతీయ సోపానము. కుండకామేశ్వరశాస్త్రి చెప్పిన కవిత్వమిది.

Vol III. 50-81 పుటలవరకు కిష్కింధాకాండము.

హనుమద్రామ సమాగమముతో కిష్కింధాకాండము ప్రారంభమగుచున్నది.

ప్రారంభము .

చౌ॥ శ్రీముక్తా శి నగరీశా
శ్యా...... ... ...లక్షిశా
సామాది సుగు...హితిగరీశా
ప్రేమ నిన్ను మీర శివి శ్వేశా!
అనుగానిలో రామపాదపుడెంతన్
ఘనత ఋశ్యమూకశిఖర మంతన్
జన వారచరిట సచివ గుముతుండె
గని సుగ్రీవుడు కడు భీతుండయి
హనుమంతునితో నను నాలోకన
[illegible]
చనరు [illegible] లతిమానల్
ఘనతర సత్వ కారనిధానల్
లీలనేగ వారి నిజకథారీణ్
బోల నరగి తెల్పుము నాతోలిన్
వాలి బంపగా వచ్చిరి యేనిన్
శైలము విడిచే జను డెందేనిన్.

కాండాంతము :—

ఛంద్॥ వానరుల నెల్ల గూర్చుకొని రఘు
వరుడు పైన్యులద్రుంచి దా
నాసకిని దైకొనుపట్టణ కేగ్
శ్వరుని సుయాశము సర్వదా,
మానీంద్రు లెందరు రీకెఘనుప
మ్యగతిని పఠయించిరన్
జానుగను వ్రాసిన వినిన వారలు
సదతి గొందురుగ నన్.

దోహా॥ రామపాదే జ్జేంగంగరిగ దో
రహితులని దాసమాళ్,
ప్రేమముతో నీ చరితమునం
ప్రతి బాడునొగి వాళ్.
భువి రామ చరిత్రం బెన్న
భవరోగ ములకు మందు,
ఎవరు వినిన వారికి శివుని
కృప మనోరథములొందు.

సోరఠా॥ శ్యామలాంగు శ్రీరాము
కామకోటికి భూషదను
ప్రేమ భజింపు డతండు
వృజిన ఖగ వ్యాధుండగును.

దోహా॥ ధరతులసీ దాస కృపేందు
సానిరామ కథప్రీతి,
బరగ మండ నగహరితెనుగు
భాష రచింరె సురీతి.

గద్య. ఇది శ్రీ సకలకలికలుష విధ్వంసన కరంబగు రామ చరితమానస సరోవ రంబునందు కిష్కింధా కాండంబను చతుర్థ సోపానము.

సుందరకాండము 42 పుటలలో వ్రాయ బడినది.

సుందరకాండాది

శా॥ శ్రీమద్రవికుల సింధు శశాంకా
కామితదాయక గత మద శంకా
నామది నిల్వు మనఘ గుణధామా
వేమరు నిను వేడెద రామా.
పవనసుతుడు జాంబవదతులో కిన్
కావిగొని సంతోషించుచు రకిన్
ప్రవిమలముగ గపి నివహముతోడన్
తవిలి బల్కె నట రమిగమిగూడన్
నను గనుడీ యన్న రాగ! సీతనే
గనుదాకను దీక్షామతి చేతన్
మొనసి కంద ఫలమూలములైనన్
గొనను కార్యపు కతుకములోనన్.

కాండాంతము:—

దోహా॥ సారెకు బొగడుచు విభుపాద
జలజంబులకును మ్రొక్కి
నీరధి జనియైను రాముని లో
జేరచి భక్తిని జొక్కి.

ఛంద్॥ వననిధియు నిజగృహమునకు
జనె రఘువరుడు మది సంతోషమ్మున్
గొనె నీ చరిత్రము కలి మలంబుల
గూల్చు ననుచు నశేషముల్
ఘనుడైన తులసీదాసు డిట్టులు
గానమున్ గావించగా
దనరారి గనుగొను మండికామము
తగ దెనుంగొనరించెగా
ఘనసుఖదమును సంశయ విషాదని
కాయ శమనంబై తగన్
జను రామనామస్మరణ మఖిలా
శిలదారంగుచు నింపుగన్
మునిజనులుజేయుచు భక్తిచేరా
ముని మనంబున నిల్పుచున్
మనమలరగా తత్వమందే
మరక నుందురు తెల్పుచున్.

దోహా॥ సకలమంగళము లిడు రఘునాయకు
చరితము వచియించి
యకుంలులై సంసారాబ్ధి
నతిక్రమింతురు మించి.

ఇతి శ్రీ సకల కలికలుషవిధ్వంసకరంబగు రామచరిత మానస సరోవరంబున సుందర కాండంబను పంచమ సోపానము.

యుద్ధకాండము :

Vol III 117 పుటలలో గలదు.

కాండాది:

...లవని మేషవర యుగా
ప్రమాణ మెవని శరీరంబ (?)
యవు ధనువున......కాలంబ
యతనిగనుము చిత్తంబ.

సోరఠా॥వనధి వా...............
రఘుపతి గవిజుని గాంచి
యినజా సేతువువేగ
మొనర్పు మేరెద మించి.
అపుడు జాంబవంతుండు
సాంజనియై వి...గనియె
నృపవగ్గ ళర్ఘ్యాల్ల భవాబ్ధి

నీదయ తరింతు రని యనియె.

చౌపాయి॥ గన నిది యల్పాంబునిధి తరించం
గ నెంత యన పావని తమి మించన్
విను నాథా యీ వననిధ మును మీ
ఘన ప్రతాపాగ్నిని గ్రాగెజామీ.

యుద్ధకాండాంతము :

దోహా॥ అంత వైరి వినాశకరం
బమల రామచరితంబు
సంతసమున పాడుదు రెపుడు
సకలదేవ సంఘంబు.
సమర విజయుడగు రాముని యీ
చరిత్ర మెవ్వరుగోరి
భ్రమియింపక విందురో హరిసం
పదలిడి బ్రోచును వారి
కలికాలం బిది గాన బహు
కల్మషయుతము మనంబు
దలప రామనామము దక్క
తరింపలే దన్యంబు.

గద్యము. ఇది కలి కలుష పంకక్షాళనకరంబగు రామచరిత్రమానస సరోవరంబున యుద్ధకాండమను నాఱవ సోపానము.

ఉత్తరకాండాది :

దోహా॥ శ్రీరాముల వనవాసమవ
శిష్ట మొకదినము గాంచ
రాకే మొకో యని కృశు
లగుచు వారలెల్ల బలవించ.

దోహా॥ అంత మోద శకునముల పురం
బంతయు రాజిలె జాల
కాంతుడయి వెలగు శ్రీరామా
గమనము దెల్పెను లీల.
జనుల కానందం బొదవె
ననుజ జనకజలతోడ
ఘనుడు రాము డిదె వచ్చెనటం
చు నొకడు దెల్పిన జాడ
భరత దక్షిణాక్షి భుజములు
కరము గదలె శుభరీతి
నరసి యపుడతడు యిది శకునం
బౌ నని వెలగెను ప్రీతి.

కాండాంతము :

చౌ॥ శ్రీకరుడు దయచే హరియశముల్
ప్రాకటముగ వినబరగెన్
[illegible]క భుశుండియు గరుడున కొప్పగ
నే కథ దెల్పెనొ యీ క[illegible]ప్పగ
ఘనమగు మీదయు కలి[illegible]

వినవలయు నెన్నివిధముల నయినన్
గన రామచరితమును తమి బూనన్.

చౌ॥ రామకథలు వినగా నుది దృష్టిన్
బ్రాముపాగు తద్రసవిధ వాష్టిన్
తామసు లెరుగరు తగనట దెలియున్
భూమిని జీవన్ముక్త తవెలయున్.

ఆంధ్ర భాషా రచితో యుత్తరకాండః.

యుద్ధకాండలో మైరావణ చరిత్ర వర్ణిత మగుట విశేషము.

హిందీ గ్రంథస్సులలో రమణీయాతి రమణీయముగా గావింపబడిన ఈ తెనుగు సేతనుండి స్థాలీపులాక న్యాయముగా నాకు తోచిన ఘట్టములను కొన్నిటిని మూలముతోగూడ నక్కడక్కడ నుదాహరించుచున్నాను.

అవతారికలో కావ్యరసాస్వాదన విషయమున దుర్జనులను కవి ఎంత మనోహరముగా వివేచించినాడో చూడుడు.

దో॥ గుణదోషంబు లెఱుకయైన
గొనవెవరికి ప్రియమెది
గుణమైనను, దుర్గుణమైనను
గొని, యొరిబిది మదినూది.

చౌ॥ సుజనుడు గుణముల నెగ్రహించు
కుజనుడు దోషమెగాంచు
నిజముగ సుర లెంతురు సుధన్
విషమును మృత్యువె యెంచు.

చౌ॥ ఖలులు దుర్గుణగ్రాహకులగుదురు
వెలయు సుగుణము విబుధులు గాంతురు
నలి శుభ మువర్ణన మపారం బౌ
కలి తాంబోధ్యవ గాహనమం గా.

....

కాకముఖులు కలకంఠ రవములతో
నీకాకనినసు నెఱునెఱ్ఱులిలన్
వీక నిఱులె బక వితతులు చాతక
లోకంబులన నగ లోప మగునెయిక.
మలినులు ఖలులు విమలమగు సుజనులు
పలుకుదు హాస్యాస్పదు జేతునిల
నలికవిత్వ రసికులు గాకున్నన్
దలప రామభక్తులకిది యొన్నన్.
ముదమిడునను మనుమోని దెలియుచున్
మదీయభాషా మార్గముగొనుచున్
వదలజేయగా వాంఛించితి నే
నిది కొంచెమూ నగిన దుష్టమగునె!
మూలమున ఈ పట్టు చూడుడు.—

చౌ॥ ఖల పరిహాసనాయి హితమోరా

హంస హి బక దాదుర చాతక హి
హంసహిం మలిన ఖల విమల బతకహి.
కబిత రసిక న రామపద నేహూ
తిన్హ కహి సుఖద హాస రస ఏహూ
భాషా భనితి భోరి మతి మోరీ
హంసిబె జోగ హంసే నహి ఖోరీ.

వాల్మీకి రామాయణమునందుగాని, మన తెలుగులోని రంగనాథ భాస్కర రామాయణములలోగాని ధనుర్భంగమునకు పూర్వమే సీతా రాములకు సమాగమ మేర్పడినట్లు లేదు. తమిళమందలి కంబరామాయణమునను తులసీ రామాయణమున మాత్రమే సీతా రాములు స్వయంవరమునకు పూర్వమే సందర్శించి పరస్పరము తామెవరో ఎరుగని వారికి తెలియకున్నను ప్రేమ భావోన్ముఖులైనట్లు వారు సాహెబ్ లక్ష్మీనారాయణ స్వరూపులనుటచే ఆట్లాకర్షింపబడుటలో ఆశ్చర్యము లేదనియు వర్ణితమైనది. కంబ మహాకవి 'ఇరండవర్ కండినార్ పేశలెయేదు' అని ఈ ఘట్టమున నుగ్గడించినాడు. తులసీ రామాయణములో స్వయంవరమునకై విశ్వామిత్రునితో మిథిలకు వచ్చిన రామలక్ష్మణులొక ఉద్యానవనమునకుండగా సీతాదేవి అచ్చటికి చెలులతో పూజార్థము విచ్చేయుటయు జరుగును. రాముడామెను గాంచి లక్ష్మణునితో నిట్లనును:-

ఘననూపుర కంకణ భూషా ధ్వని
విని విభుడనె సుగుణాని తమ్మునిగని
మనసిజుడ జగమును గెలువంగన్
జననగు భేరీధ్వనియు యనంగన్.
వినవయ్యెను మదు గన తనముంగున్
జనక కన్యముఖ చంద్రుని నందున్
తనకు దృక్చకోర నికాయంబుల్
తనివి గొను చుండెను సుసుఖంబుల్.
అనిమిష మయ్యెను నయనంబుల్
జనియించెను మరి సనురాగంబుల్
జనకజ శోభను గన సుఖమయ్యెన్
మనము మదన శరమున తపించియ్యెన్.
వలినభవుడు తన నైపుణ్యంబున్
చెలువరూపమున చేసి జగంబుల్
దలరజూపెనన లలన జెలంగెన్
లలిత లక్ష్మీలీల యనన్ గనంగెన్.

దీని హిందీమూలము పరింపుడు:
కంకన కింకిని నూపురధుని సుని
కహత లఖనసన రాముహృదయగుని
మానహుంమదన దుందుభీ దీన్హీ
మనసా విస్వ విజయ కహంకీన్హీ
అసకహి ఫిరి చితయే తేహి ఓరా
సియముఖ ససిభయే నయనచకోరా
భయే విలోచనచారు అచంచల
మనహుం సకుచి నిమితజేదిగంచల.
దేఖి సియ సోభా సుఖుపాహి
హృదయం సరాహత వచను న ఆహి
జను విరించి సబ నిజ నిపునాయీ
బిరచి విశ్వకహం ప్రగటి దేఖాయీ.

అయోధ్యాకాండలో గుహ సమాగమము హృదయంగమమైనపన్ను. పరమ భాగవతుడైన గుహుడు రాముని గంగ దాటించు సందర్భమిది:—

చౌపాయి॥ కని యోడదెమ్మ్రగడ సౌద మనగన్
వినియాతడు విశేష వేడుక లెసగన్
జనవర నీపద జలజయుగంబున్
గనియె మానుషీ కరణరజంబున్.
చౌపాయి॥ శిలనారి యన్పుట జెప్పగ వింటిన్
నిలు నా పడెక్క నెరికాదంటిన్
పలుకాలకించు పరమేశ ననుం
గలవారికెల్ల కులవృత్తిజనన్.
చౌపాయి॥ బడలించకు మిది పడతియగు నెడన్
వడి నగరి దరినిబడిన నెరిజడన్
గడలెద పాదను గడిగెద సామీ
తడయక దాటెదు తరియావేమి
ఛంద॥ నీ చరణ నళిన ప్రక్షాళనము పయి
కెక్కుటదగున్
శ్రీకర మహాత్మ దశరథసు పయి
శపథరచనము జేసెదదగన్ (?)
స్వాంత మడుగనె వరయ లక్ష్మణ
శరమునను గొనిపోయినన్
దామరసలోచన మాన నిర
తటమహికే జేరుతు నేయనన్.

మూలము:

చౌపాయి॥ మాంగీ నావ న కేవట ఆనా
కహయి తుంహార మరము మై జానా
చరణ కమల రజకహ సబు ...
మానుష కరని మూరి ...
చౌపాయి॥ ఛువత సిలా భయి ...
తరగ ... న కాఠ ...

తరనిఁ ముని ఘరనీ హోయిజాయీ
బాట పరయి మోరినాథ ఉడాయీ.
చౌపాయి॥ ఏహి ప్రతిపాలఉఁ సబు పరివారూ
నహి జానౌ కఛు అఉర కబారూ
జౌఁ ప్రభుపార అవసి గా చహహూ
మోహి పద పదుమ పఖారన కహహు.
ఛంద్॥ పదకమల ధోఇ చఢాయి
నావనాథ ఉతరాయి న చహౌఁ
మోహి రామ రావురి ఆన
దసరథ సపథ సబ సాంచి కహౌఁ
బరు తీర మారహు లఖను
పై జబ లగినపాయ పఖారిహౌఁ
తబలగిన తులసీదాసనాథ
కృపాలు పారు ఉతారిహౌఁ.

సీతారాముల వనగమన సందర్భమున అచ్చటి గ్రామీణ యువతులు వారలను చూచి యేమనుకొనుచున్నారో చూడుడు

దోహా॥ శిరమందు జటా మకుటంబు
చెలువుమీర దీపించు
నురము నయనములు బాహు
వులు పరమ విశాలతమించు.
చౌపాయి॥ శారద చంద్రుని పరి యాననం
బారయ చెమ్మటకణ్యేను సదనం
బోర మనోహరమగు నీయుగళం
బే రహిత ద్రుచి యిమ్మతి దగలఁ
... ...
... ...
* దోహా॥ శ్యామల గౌరత నుద్యుతులు
శర్వరీశముఖులెన్న
తామరసనయనులు దరుణులు
దర్పక సుందరులున్న.
చౌపాయి॥ మదనకోటి జయ మహితాకారుల్
ముదిత నీకేమగుదురో వీరల్
(?) విదుతులనగ నది విని నాన నగుం
బౌదల రమణుని మగది గని నెలఁగఁ.
చౌపాయి॥ ఇలజా మచు వారలతో దానం
బలు సంకోచము బడసియు లోనం
బలికె గౌరకాంతి లక్ష్మణుడనఁ
వెలయు నా మరిది విదుడిప్పుడనఁ
మొగము పయ్యెదను మొనయించి పతిఁ
దగు వాల్చూపులు దవిలించి మతిం
దగిలి త్రపా భరమగణిత లీలఁ
దరిద్రులకు న్నపధన మంగిరముల్
దొరికినట్లు సంతోషపు భగముల్
బరగి మనము లోపల నిండారం
బరస్పరము గాంచిరి చెలువారఁ,
....
దోహా॥ జటా మకుటసీసనిసుభగ
ఉరు భుజనయన బిసాల
సరద పగబవిధు బదనబర
లసత స్వేదకనజాల.
చౌపాయి॥ బరని నజాయి మనోహర జోరీ
సోభా బహుత థోరి మతిమోరీ
రామలషనసియ సుందర తాయీ
సబ చితవహి మన మతి లాయీ
... ...
... ...
దోహా॥ స్యామలగౌర కిశోర బర
సుందర సుఖమా అయన
సరద సర్బరీనాథ ముఖు
సరద సరోరుహనయన.
చౌపాయి॥ కోటిమనోజ లజావనిహారే
సుముఖి కహహుకో అహిఁ తుంహారే
సుని సనేహమయ మంజుల బానీ
సకుచి సియ మన మహుఁ ముసుకానీ
చౌపాయి॥ తినహి బిలోకి బిలోకిత ధరని
దుహుఁ సకోచ సకుచిత బరబరనీ
సకుచి సప్రేమ బాలమృగ నయనీ
బోలీ మధుర వచన పికబయనీ
సహజ సుభాయ సుభగతన గోరే
నామ లషను లఘుదేవర మోరే
బహురి బదను బిధు అంచల ఢాంకీ
ప్రియతన చితయి భౌంహ కరబాఁకీ
ఖంజన మంజు తిరీఛే నైనని
నిజపతి కహ్యో తిన్హహి సియ సైనని
భయి ముదిత సబ గ్రామ వధూటీ
రంకన్హ రాయరాసి జనులూటీ.

[అరణ్యకాండలో Vol IV. pp 29 లో ఇచట నుండి మండ కామేశ్వరుడు చెప్పిన కవిత్వ మనిచూన్నది. అంతే మారీచవధానంతరము.]

---

* గడుసువారైన ... యేడిపింతలితను నీ విభుడెవరని ప్రశ్నించారు. అప్పుడామె బ్రతిమాలినమరది ... నుగొకవైపు త్రోసూడిన దృక్కులను ప్రసరించినది.

జటాయువు సీతాపహరణమును గూర్చి రామలక్ష్మణులకు నివేదించినతర్వాత రాముడు ఇట్లనును.

'అయిన నీవు దివి కరిగిన వేళన్
జానకీ గతిఁ దెరగు ప్రోలన్
రానీకుము నే రాముడనయినన్
దశాస్యుడే దెలుపును గానన్.'

దీనికి మూలము.

దోహా॥ 'సీతా హరన తాత జని
కహహు పితా సన జాయి
జౌం మైం రామ త కులసహిత
కహహి దసానన ఆయి'

కులసహిత అన్నపదము అనువాదములో నేలనో వదలివేయబడినది.

కిష్కింధా కాండమున సముద్రతీరమున విడిసియున్న వానరసేనలు. వారినిద్దారుమార్గమన్వేషించుచు తమతమ బలముల నుగ్గడించుచున్నపుడు హనుమంతుడు మౌనముగనియుండుటను జూచి వృద్ధుడు జాంబవంతు డిట్లను చున్నాడు.

చౌపాయి॥ ....యోధీరా!
విను మూరక గనుగొనె దిది మేరా
నిను బోలిన బలనిధులున్నారా
దనుజులు నినుగొని మన్నారా
శ్రీరామ కార్య నిర్వాహకమతివై
ఈ మహిపై జరియించెదమద్భుతిమై
నీ మహిమలు వర్ణింపగ దరమా?
....

అప్పుడు హనుమంతుడు:
కనకశిఖరి గతి తనువును బెంచెన్
ఘన గర్జారవ మొనర వచించెన్
వనచరులారా! ఘనముగ వినుడీ,
వననిధి దాటెద నను గనుగొనుడీ
జనకజగని క్షణమున నేతెంతున్
ఘనవిజయము గైకొని మిము గాంతున్
అని మఱి సింహధ్వని నొనరించున్
దనుజుని గనుగొని దునుముదు నంచున్
వననిధి గలచెద నని బలపించున్,
తన వాలంబు గదల్చుచు మించున్
లంక త్రికూటగ్రామునొఁగూడన్ ,
శాంకము గా మీ పొంతకు నాడన్
లంకలేటి వేజరి యీ జాడన్ ,
లంకకు దెస్తు నిజం ఓదె తోడన్ ,

లేకున్నను మీ శోకంబగుచున్
చేకొని తగ శిక్షింపుదు తగుచున్
తేకువ ననెడి యనిల సుతుజాడన్
వేకువలెల్ల గనిరి తమితోడన్
అంత జాంబవుండనె సీతను గని
వెంతకు రమ్మను మతి శీఘ్రముగాని
ఇంతియ నీకు విధించితిజామీ
మంతనమున కృప మాపై నిడుమీ
నీ మహితాకృతి నీ బలరీతిన్
నీ మృగనాక్రియు నిజముగ బ్రీతిన్
రాము డెరిగి విలాసార్థముగా నా
మీర మను జనుమనె గమిగా.

మూలము॥ కహయి రీఛపతి సును హనుమానా
కా చుప సాధి రహేహు బలవానా
పవన తనయ బల పవన సమానా
బుధి వివేక బిగ్యాన నిధానా
కవన సోకాజ్గ కఠిన జగ మాహీ
జో నహి హోయి తాత తుమ్హ పాహీ
రామ కాజ లగి తవ అవతారా
సునతహి భయవు పర్బతాకారా
కనక బరన తన తేజబిరాజా
మానహు అపరగిరిన్హ కరరాజా
సింహనాద కరి బారహి బారా
లీలహి నాఘవు జలనిధి ఖారా
సహిత సహాయ రావన హి మారి
ఆనవు ఇహా త్రికుట ఉపారీ
జామవంత మైం పూంఛ ఉ తోహీ
ఉచితసిఖావను దీజహు మోహీ
ఎతనా కరహు తాత తుమ్హ జాయీ
సీతహుదేఖి కహహు సుధ ఆయీ
తబ నిజ భుజ బలరాజవనైనా
కౌతుక లాగి సంగ కపిసేనా

రావణుడు బ్రహ్మాస్త్రమున కట్టుబడిన హనుమంతుని జూచి తొలుతపరుష వాక్యములాడియు,

దో॥ తనయుని మృతి చిత్తమునకు రా
గను ఖిన్నుడగుమను నులి
....

చౌ॥ వనచర నీ వెవ్వని బలమున నీ
వనము చెరిచితెవ్వని నెక్కుడ నీ
కెన నిశ్శంకం గనమును వినూమా
[illegible] మిట దునిమితి చెపుమా!

చౌపాయి॥ [illegible] తుకా శయ లేదో
[illegible]

యీరీతి బల్కు నారావణుతో
మారుతి బల్కె సమందధ్వనితో
విను రావణ యే విభుని బలంబున్
గొని మాయ సృజించు నజాండంబున్
గనఁ ద్రిమూర్తు లెవ్వని దయ కలిమిన్
జని సితి లయములొనరు రెలమిన్
సవినజాండ నిచయమగు భూమిన్
గొని దాల్చు సహీను డెవడు హాయిన్
ముని సుర పాలన మొనరింపనిలన్
గొనియె నెవడు పెక్కగు రూపములన్
ఏ విభుడు భవాదృశుల నడంచెన్
శైవ ధనుర్భంజన మొనరించెన్
భూవిభుల గర్వముల దూలించెన్
చేవ ఖరాది నిశిచరుల గ్రుంచెన్.

దోహా॥ వాలి నెవండొక కోలనుదా
గూలిచె నీ వెవ్వాని
యాలిని దెచ్చితి దూతను నే
నతనికి విను దుర్మాని.

చౌ॥ రావణ నీదు పరాక్రమ మెల్లన్
వావిరి సహస్ర బాహునివల్లన్
భావింపగ నది స్పష్టమె యొంగన్
నీవు వాలితో నెరి రణమంగన్
మొనసి యెట్టిఫలమును గొంటివో దా
నిని నే నెరింగిన వాడగదా
యనిన రావణుం డతి ఖిన్నుండై
నను దా నిట్లను హసితుండై.

మూలము :

దోహా॥ కపిహి బిలోక దసానన
బిహసా కహి దుర్బాద
సుతవధ సురతి కీన్హి పుని
ఉపజా హృదయ విషాద.

చౌ॥ కహ లంకేస కవన తైం కీసా
కేహి కేం బలఘాలేహిబన ఖీసా
కీ ధౌం శ్రవన సునేహి నహి మోహీ
దేఖఉఁ అతి అసంక సఠతోహీ
మారే నిసిచర కేహి అపరాధా
కహు సఠతోహి న ప్రాన కఇ బాధా
సును రావన బ్రహ్మాండ నికాయా
పాయి జాసు బల బిరచతిమాయా
జాకేం బల బిరంచి హరి ఈసా
పాలత సృజత హరత దససీసా
జా బల సీస ధరత సహసానన
బ్రతిమాలిన... స సమేత ... సురాక వైపు

ధర ఇ జో బిబిధ దేహ సురత్రాతా
తుంహ సే సఠన్హ సిఖావను దాతా
హర కోదండ కఠిన జేహిం భంజా
తేహి సమేత నృపదల మద గంజా
ఖరదూషన త్రిసిరా అరు బాలీ
బధే సకల అతులిత బలసాలీ.

దో॥ జాకే బల లవలేస తేం
జితేహు చరాచర ఝారి
తాసు దూత మైం జాకరి
హరి ఆనేహు ప్రియ నారి

చౌ॥ జానఉఁ మైం తుమ్హారి ప్రభుతాయీ
సహసబాహు సన పరీ లరాయీ
సమర బాలి సన కరి జసు పావా
సుని కపి బచన బిహసి బిహరావా.

యుద్ధకాండంలో అంగద రాయబార సందర్భములోని ఆనవాదము. కైలాస పర్వతమెత్తితినని తన పరాక్రమమును కొనియాడుచున్న రావణునితో అంగదుడు,

చౌ॥ నీవొంటె నెన్నికొంటి నిర్జరుల్
బాగానిది నీదు సమువు నిర్జుల్
గానగ లేరు శిరః కర్తనమున్
బాణముమాత్రబంలో నేనునుమున్
విను దనుజేంద్ర తెనువెల్లను రెండున్
దనుజూరుడె యింద్రజాలికుండున్
మునుగిరినెత్తితి ననఁగా నేలా
ఘనభరమూనవె గాడ్దెలు చాలా.

దో॥ మిడుత మంటలోపలబడి త్రే
ళ్ళిడి తడబడకనుగాను
జడమతి యగి శూరత్వంగా
వెడగులుఁడును మిక చాలు.

మూలమునలంకాకాండములో రావణుడు -

'సును సఠ సో ఇ రావన బలసీలా
హరగిరి జానన జాసు భుజలీలా
జాన ఉమాపతి జాసు సురాఈ
పూజేఉఁ జేహి సిరసుమన చఢాయీ'

అని చెప్తాడు. తర్వాత తాను సాధించి విజయాల నుగ్గడిస్తాడు. ఈ సందర్భములో తెలుగు అనువాదం యథాతథంగా చేయబడలేదని చెప్పవచ్చు. సంక్షిప్తంగా కొంత స్వతంత్రంగా చేయుబడింది.

ఉత్తరకాండలో రాము పట్టాభిషేకము వర్ణితమైనది. సంక్షిప్తమునందువలన సీతా వన

మాతృమూర్తి బెజ్జమహాదేవి

శ్రీమతి ఎం. ఆదిలక్ష్మిగారు

—:o:—

సృష్టిలో మాతృస్థానము మహోన్నతమైనది. 'నమాతుః పరదైవతం' అన్న సూక్తి సర్వజన విదితము. లోకహితారము ప్రజాతంతువు విచ్ఛేదము కాకుండా కాపాడు గృహస్థ ధర్మములో తల్లిది ప్రముఖ పాత్ర. పిల్లలకొఱకై తన సర్వస్వమును అర్పింప సంసిద్ధయగు మాతను దైవముగా అనాదికాలము నుండి భారతీయులు స్తుతించుట ఆశ్చర్యము లేదు. భవభూతివంటి మహాకవి తాను జాతుకర్ణీ పుత్రుఁడనని తల్లిని స్మరించి కావ్యరచన ప్రారంభించినాడు. ఆంధ్ర వాఙ్మయములో తొలుదొల్త ఈ మాతృస్వరూపమును, మాతృహృదయమును వ్యక్తమొనర్చినవాడు పాల్కురికి సోమనాథుడు. ఈతని ననుసరించి శ్రీనాథ మహాకవియు మాతృమహిమను, తల్లిప్రేమను తన కావ్యములందుల్లేఖించి యున్నాడు.

"అరుణగభస్తిబింబ ముద
యాద్రిపయిం బొడగట్టునంతలో
బెరుగును వంటకంబు వడ
పిందెలునుం గుడువంగ బెట్టుని
ర్భర కరుణాధురీణయగు
ప్రాణము ప్రాణము తల్లియున్నదే
హా! హా! ఎవ్వరింక గడు
పారసి పెట్టుదు రీప్సితాన్నముల్."

అను పద్యము మాతృమూర్తి ప్రేమకు మహత్తర తార్కాణము. ఆధునిక యుగములో 'మాతృశతకము' వ్రాసి తల్లి ఋణమును తీర్చుకున్న మరియొక తెలుగుకవి 'మాతృభూరి అప్పా మొదలి' అను తమిళ సోదరుడు. వీరి కందఱకు మార్గదర్శకుడు మన పాల్కురికియే. అతడు తన బసవపురాణములో బెజ్జమహాదేవి కథలో మాతృ హృదయమును సూక్ష్మాతి సూక్ష్మముగా వివరించియున్నాడు. మాతృదేవి పవిత్ర హృదయము, ఉదారత, త్యాగతత్పరత, నిగూఢప్రేమ మున్నగు భావములతో నాప్లావితమై, కుమారుని శ్రేయస్సుకై తుదకు తన ప్రాణాలనైన అర్పింప సిద్ధమౌతుందన్న విషయమును పాల్కురికి సోమనాథుడు బెజ్జమహాదేవి పాత్రమూలంగా నిరూపించాడు. మన స్త్రీశాస్త్రమన్న ఏమిటో తెలియని రోజుల్లో మానవ భావాలను సహజాతి సహజంగా వర్ణించిన పాల్కురికి సోమనాథుని ప్రతిభ ప్రశంసనీయమైనది కాదా!

పాల్కురికి సోమనాథుని పాత్రలు కేవల గాథామాత్రములుగావని యిదివరకే చెప్పబడినది. బెజ్జమహాదేవికూడ ఆకాలమందు జీవించియుండిన స్త్రీ కావచ్చును. ఈమెకథ బసవపురాణమున తృతీయాశ్వాసములో 90 ద్విపదలలో చెప్పబడినది. ఈమెను ముగ్ధభక్తుల నిరవధిక భక్తిని ఉగ్గడించుపట్ల కవి ప్రవేశపెట్టినాడు. [illegible] మహాదేవి భర్తనుగురించిగాని [illegible] చెప్పాయి [illegible] గాని, వంశోదంతమును [illegible]

[illegible]

(27 వ పేజీ తరువాయి)

వాసము, కళల జననాడులు ఇచ్చట స్పృశింప బడలేదు.

తులసీదాసు శ్రీరామచంద్ర పాదారవింద చింతనామృతపాన విశేష మత్తుడైనను శివద్వేషి కాడు. తన ఆరాధ్యదైవమగు రామచంద్రమూర్తి చేతనే

'ఉండఁగలయు మఱియొకఁడు
హ్యం[illegible]ండె వినుడు శివభక్తి
దండిత్రో మాన [illegible] కక్కజా
లందు విహీం[illegible] డేషక క్తి.'

అని అనిపించినాడు.

మూలములో॥

'హరగురునిందక దాసుడు హోయ' అని

'శివద్రోహిమను దాసక హై
సోసగ సపనహు [illegible] హి[illegible] భాయై
శంకర విముఖ భక్త చహమోరి
సోసర మూఢ మందమతి [illegible]'

అని యున్నది.

— —

చెప్పనేలేదు. (పేరునుబట్టి ఆమె వైద్యురాలై యుండునని, అదియే ఆమె జీవికయని మన మూహింపవచ్చును.) భక్తపరాధీనుడగు భగవంతునికి, తత్స్వరూపులగు భక్తులకు నివి యన్నియు నవసరములని సమయము దొరికినపుడెల్ల సోమనాథుడు చాటియేయున్నాడు. బెజ్జమహాదేవి 'కలికంఠ శ్రీపాద కమలాంతరంగ.' అది యొక్కటే ఆమెను కావ్యపాత్రగా గ్రహించుటకర్హతను కలిగించినది. ఆమె నిశ్చలభక్తియే ఆమెను భక్తాగ్రేసరుల శ్రేణిలో చేర్చినది.

బెజ్జమహాదేవి తన ఆరాధ్యదైవమగు శివునకు తల్లి లేకుండుటనుగూర్చి చాల చింతించినది. అతని కన్నివిధముల బంధుజాలమున్నప్పటికి తల్లినిగూర్చిన ప్రశంస యెక్కడను లేదు. అభవుడగు శివునకు తలిదండ్రులెక్కడనుండి వత్తురన్న విషయము ఆమాయకురాలికి తెలియదు. అందుకే ఆమెను సోమనాథుడు ముగ్ధభక్తులలో చేర్చినాడు. బెజ్జమహాదేవి తీవ్రముగా నాలోచించినది—'శివునికి తప్పక తల్లి యుండి యుండవలయును. తల్లి లేకుండ ఉదయించుటెట్లు? కాబట్టి తల్లి చనిపోయి యుండవలయు'నని ఆమె తలచినది. తనకుగూడ చిన్నప్పుడే మాతృవియోగము సంభవించినది—తానెన్నిపాట్లు పడినది! తనవంటిదే కదా ఇతరుల కష్టముగూడ. తల్లి లేకపోవుటచేతనే శివునితల జడలుగట్టినది. కన్నతల్లియే యున్న-కుమారునితల జడలుగట్టనిచ్చునా? విషము త్రాగుచున్న నూరకుండునా? అందమును కనులు మిరుమిట్లుగొల్పు వింత వింత దుస్తులు ధరించుచుండ ఏతల్లి తనకుమారుడు తోళ్ళు ధరించిన చూచి ఊరకుండును? స్వర్ణాభరణములుమాని విషదంష్ట్రలుగల సర్పములను ఆభరణములుగా ధరింపనిచ్చునా? వాసనలు విరజిమ్మె లేపనాదులకు బదులుగా శ్మశానభస్మ బూడిదను పూసికొననిచ్చునా? ఇంటిపట్టున ఒక ఇంటివాడుగా తనపుత్రుడు సుఖపడవలయునని తల్లికోరునే కాని [illegible] కానిచ్చునా? అన్నిటికంటె భావించినది—'భూతప్రేత పిశాచముల కాలవాలమగు శ్మశానవాసమును నరుల వల్ల కాపుకొని శివునిలీలలను తుద్దా వాసస్థానము చేయుదు యేడికింతు' ప్రబతిమాలినవాదు?'— నున్గొకవైపు

పరలు బెజ్జమహాదేవి భావాంబరవీథిని మెఱసినవి. ఆమె హృదయము జాలిచే కరగిపోయినది. తల్లి లేకపోవుటచేతనే 'నా' అనువారులేక 'నాయనా' అని చేరదీయువారును లేక, అడుగువారులేక, హద్దులో పెట్టువారును లేక శివుల కిన్నిపాట్లు వచ్చినవి—'పాపని ఆకలి తల్లికి తప్ప మరెవ్వరికి తెలియును? తృప్తిగా స్తన్యమిచ్చి, చాలనిదానికి మఱికొన్ని పాలు పోసి, పలుమాఱు వెన్న తినబెట్టి సాకినగదా బిడ్డలు పెద్దవారగుదురు.' అని బెజ్జమహాదేవి ఆరాటపడినది.

ఆమె మనస్సున మఱొక్క భావముదయించినది. తల్లి లేకనే శివుడింత గొప్పవాడైనాడు కదా! తల్లియే యున్న మఱింకెంతటి వాడై యుండునో? బెజ్జమహాదేవి హృదయవీథిని ఒక్కమాఱు పండుగలప్పుడు, పదిమందిగుమిగూడే జాతరలు, ఉత్సవాదులప్పుడు, తమ చిన్నారి పాపలను ముస్తాబుచేసి తీసికొని వెళ్ళు తల్లులు కనిపించినారు. అయ్యో? తల్లి లేని బాలుని బ్రతుకెంత దయనీయము. తల్లి లేకున్న ప్రతివారు చీదరించుకొనువారే. అతని మనోహరములగు బాల్యచేష్టలుగాని, క్రీడా విహారాదులుగాని అడవిని గాచిన వెన్నెల లట్లు వ్యర్థములే కదా!

'చులకన జలరుహాతంతువు
చులకన తృణకణము దూది చులకనసుమ్మీ
ఇల నెగయు ధూళి చుల్కన
గులకన మఱితల్లి లేని సుతుండు'—అన్నట్లు

తన్ను గమనించువారులేక, తల్లిగల తోటి బాలురమధ్య ఏదో కోల్పోయిన వానివలె బిక్కమొగముతో తిరుగు పసిబాలుని ముఖము ఆమె కనులయెదుట సాక్షాత్కరించినది. పైగా మగబిడ్డ, ఆడపిల్ల కనుక నా ఎటులో పెరుగునని ఉపేక్షించుటకు. కాబట్టి తానే శివునికి తల్లి కావలయును. అతనిని పెంచి పెద్దవానిని జేయవలయునను నిర్ణయమునకు ఆ భక్తురాలు వచ్చినది. ఈ సందర్భములో బెజ్జమహాదేవి మాతృత్వమే కాకుండ ఆ కాలపు సాంఘికపరిస్థితులు మనకు గోచరించుచున్నది. వీరశైవ

'తెల్లి పురుషులకు సమాన ప్రతిపత్తి
తల్లులు ఉత్తమాదర్శముగలిగినది. అయి
ననుగొన్న పుత్రులన్న తలిదండ్రుల కభి
మానురక్తి. సర్వవిధముల స్త్రీలు తమ

సమానతను నిరూపించుకొను అవకాశమున్న ఈరోజులలోకూడ పుత్రిక జన్మించినదన్న వేడి కన్నీరు కార్చు తలిదండ్రులున్నారన్న దాదాపు యెనిమిది శతాబ్దముల క్రిందట అట్టి భావముండుటను గూర్చి మన మాశ్చర్యపడ వలసిన దేమున్నది.

బెజ్జమహాదేవి తల్లి స్థానము నాక్రమించుటకు నిశ్చయించుకొన్న మరుక్షణముననే శివుడు పసికూనయైనాడు. తన భక్తిమహిమచే ఆమె ఆ పురాణపురుషుని బాలుని గావింప గలిగినది.

ఇక ఆమె ఆ బాలుని పెంచు విధానమును సోమనాథుడతినూత్నముగ వర్ణించియున్నాడు. పాశ్చాత్య పద్ధతులు చాలవఱకు చోటు చేసుకొన్న ఈనాడుకూడ, కొన్నిచోట్ల ముఖ్యముగా పల్లెలలో పసిపాపలకు నీళ్ళుపోయుట సోమనాథుని వర్ణనకు చాలవఱకు సరిపోవుచున్నది. పిల్లలను కాళ్ళపై పరుండబెట్టి ఆపాదమస్తకము నూనె చమిరి, ముక్కులలో, చెవులలో నూనెపోసి వత్తి మరల బోర్ల పరుండబెట్టి వెన్నెముక చమిరి, వీపు నిమిరి, పెరుగవలెనని కాళ్ళుచేతులు లాగినట్లు నూనె పూయుదురు. తర్వాత మెత్తని సువాసనగల నలుగుపిండిని పాపని దేహమునకు పట్టించి నలుచుదురు. నాత్యుష్ణము, నాతి శీతలమును గాని నీళ్ళను వీపుపై పోయుదురు. ఒడ్డడు బెదరకుండ మెల్లగా వెన్నుపై రుద్దుచు నీరుపోయుదురు. పసిపిల్లలకు తల పైభాగము మాడు మెత్తగా ఉండునుకదా! గట్టిపడవలయునని నీళ్ళుపోయునప్పుడు నీటితో నొత్తుట పరిపాటి. పసిపాపలు నీరుపోసిన త్రాగివేయుదురు. మఱింత చిన్నపాపలు ముక్కులు చెవులలో నీరుపోయిన ఉక్కిరి బిక్కిరి యగుదురు. అందుచే తల్లులు చేతి నడ్డముగాబెట్టి తలపై నీరుపోయుదురు. తర్వాత తడి యార్చుము కండ్లను, చెవులను ఊది జాగ్రత్తగా మెత్తని పాత్రికతో వళ్ళంతయు తుడుతురు. అంగుష్ఠముతో మట్టిని మెదపి బొట్టుపెట్టుటను సోమన వర్ణించియున్నాడు. ఈనాడుకూడ న[illegible]మ్మలట్లు చేయుట చూడనగును. ఈ[illegible] సోమన వర్ణించిన విధమును చ[illegible]

‘‘తొంగిళ్ళపైనిడి తింగమా
నంగనగావించు నభ్య
ముక్కొత్తుఁ జెక్కొత్తు ముక్కన్నుఁ బులుము
నక్కొత్తు గడుపొత్తు నట వీపునిమురుఁ
బెరుగంగవలెనని తరుణి వీడ్వడఁగఁ
జరణకుల్కరములుఁ జాగంగఁదిగుచు
నలుఁగులునలుచు నర్మిలి గట్టిపెట్టి
జలములు వీపునఁ జలువనంతంత
వెగచి బెగడకుండ వెన్ను ద్రేయుచును
నొగిమస్తకమున నీరొత్తు దోయిటను
వదనంబు సాచ్చునో యుదకంబులనుచు
నదుముఁబొట్టను నోరి కడ్డంబువట్టుఁ
జెన్నుగాఁ బసుపార్చి చేయుమజ్జనము
గన్నులుఁ జెవులును గాఁడంగనూఁదు
నంగిటి ముల్లొత్తు నందంద్రవేల
దొంగిళ్ళఁ గార్నిరు దోనె త్రిమిడుచుఁ
బడఁతి చేనీరఁ దూపాడిచి బొట్టిడును
మడఁది యంగుష్టంబు మన్నింత మెదిచి
నడవనంటినయట్టి పిడుక విభూతి
యడరఁ బుత్రుని నొసలారంగఁబూయు’’

అభ్యంజనమైనవెనుక పాపనికి తాను స్వయముగ గోమయముతో తయారుచేసి కడవలో భద్రపఱచిన విభూతిని బెజ్జమహాదేవి నొసట పెట్టును. బాలురు ఎట్టిరూపమువారయ్యును అభ్యంజనాదికమువెనుక మనోహరముగఁ గాన్పింతురు. నీళ్లు పోసినవెంటనే యెత్తుకొని యూడించిన ‘‘ఎత్తుక్రుంగును’’ యను అభిప్రాయముచే నామె ఒడ్డను తన అొమ్మున కదుముకొని అపారమగు తన ప్రేమను వెల్లడించినది. మగపిల్లలకుకూడ కాటుక పెట్టినగాని కండ్లు పెద్దవి కావందురు. మన బెజ్జమహాదేవియు తన పుత్రునికి మూడు కన్నులు కలియునట్లు కాటుక పెట్టినది.

నీళ్లుపోయగానే పిల్లలకు ఆకలికావడము, నిద్రరావడము సహజము. బెజ్జమహాదేవి నిద్రబోయే తన బాలునిమీద పక్షులను జననీదు. పక్షిదోషము తగులుట, తత్కారణముగా పిల్లలు చిక్కిపోవడమును గూర్చి యీనాడుగూడ మనవారు చెప్పుచుందురు. సోమనాథుని కాలములోగూడ యీ భయము ఉండెడిదని మనకీవర్ణనవలన స్పష్టము. నిదురనుండి లేచిన బాలునికి వెన్నను తినబెట్టి, చెక్కలిగిలి ము[illegible] నాడు [illegible] మహాదేవికి పరిపాటి. తన[illegible]
చౌపాయి!! ఘూ నిడి ఉగ్గపాలు [illegible]
[illegible] మాని [illegible] నా

నుంచుకొని ఆడించుచు, బుజ్జగించుచు ముద్దాడెడిది. గిలిగింతలు పెట్టి నవ్వించేది. 'ఎవరు నాయనా నిన్ను కొట్టేరు' అని ఓదార్చేది. తన పై పరుండబెట్టుకొని మెల్లగ తట్టుచు జోలలు పాడేది. ఈ విధముగా అపరిమితానురాగముతో బాలుడైన శివుని పెంచుతుండేగి, బెజ్జమహాదేవి. ఆమె నిశ్చల భక్తిభావానికి శివుడు మెచ్చి ఆమెచేయు బాల్యోపచారాలను స్వీకరించుచుండేవాడు. ఈ సందర్భములో నామెను గూర్చి భక్తమండలి

'భక్త డెబ్బంగిని భావించు శివుఁడు
వ్యక్తిగా తద్రూపుఁడై యుండుటరుదె ?'

అని వినుతించేదని కవి ఉగ్గడించాడు.

బెజ్జమహాదేవి భక్తిని పరీక్షించుటకు పిల్లలకు తఱచుగ వచ్చు 'తరుచంటిక్రియ' ఆ బాలునికి వచ్చినది. తల్లి యెంత ప్రయత్నించినను పాలు త్రావడు. వెన్నకు నోరు తెరువడు- ఇంకేమున్నది? బెజ్జమహాదేవి ఆపాదమస్తకము కంపించిపోయినది. ఆ తల్లి ప్రాణము తల్లడిల్లినది. ఏదో ఆపద రాబోవుచున్నదని భీతిల్లినది. ఆ మాతృమూర్తి కరుణామూర్తి యైనది. కన్నీళ్లు కాల్వలుగా చెక్కిళ్ళపై ప్రవహింప బిడ్డను సంభోదించి వాపోయినది. పిల్లలతో విసిగివేసారినవారయినచో సరి! పాపము ఆమెకంతా క్రొత్తే. యేమి చేయుడను తోచుట లేదు. అసలు జబ్బేమిటియో తెలియలేదు— 'అతిమియో? కోవయో? అంగిటిముల్లో?' మందు, మాకు యేమి యెఱుగనని విచారించినది ఆమెకు కాళ్ళు భూమిమీద నిలువలేదు. మాటిమాటికి బిడ్డను కౌగిలించుకొంటుంది. బాలునివైపు అట్లే చూస్తుంది. బాలుని కడుపును అదుముతుంది. ఇరుగు పొరుగులను వచ్చి చూడమని అలజడిచేసినది. వారు 'అంగిటి ముల్లయినది' అనగానే శోకవారిధిలో మునిగిపోయినది. మరల మరల పుత్రునికి పాలుపట్టుటకు ప్రయత్నించినది. కానీ త్రాగడు. కన్నెత్తడు. బాలు డేమయిపోతాడో అన్న భయ మామె నావరించినది. కాని వెంటనే తనబాలుడు సాక్షాత్తు శివుడేగదా! మృత్యుంజయునకు మృత్యువేడ? ఇది యేమి వెఱ్ఱిభ్రాంతి? [అ]ని తన్ను తాను సమాళించుకొని శివునిలీలలను [త]లచి 'నాపై కోపమా? ఎందు[కి]ట్లా యేడిసెంతు' [అని] బతిమాలినది. ఒకవై[పు] ... నుగొకవైపు నిరాశ ఆమెను కల్లోలపఱచినవి. సాధారణ బాలునివలె నున్నను సాక్షాత్ ఈశ్వరుడే తన పుత్రుడన్న నమ్మకము ఆమెను వేరువనితగా మార్చినది. ఇదంతా తన్ను పరీక్షించుటకు శివుడు పన్నిన పన్నాగమని, ఇంతకుపూర్వము భక్తులిండ్లలో అతడారగించిన ఆహారవిశేషాలను ఉగ్గడించుచు అవెట్లు జీర్ణమయ్యెనని ముగ్ధభావముతో ప్రశ్నించుచున్నది.

'కడుపు వెలితియ్యె నొడయ నంబికెని
నెడవోయి యచ్చటఁ గుడువలేకున్నఁ
గునియుచుఁ గుమ్మర గుండయ్య వాద్య
మున కాడి యచ్చటఁ గొనఁ దిన లేక
వచ్చి చేరమ చక్రవర్తి వాయింప
నచ్చెరువుగ నాడి యాఁకట బడలి
వెడ యాట లివి యెల్ల వేగ యాడినను
గడుపునిండునె' యని గ్రక్కున వచ్చి
పిట్టవ్వకై రాచవీటికిఁ బోయి
యెట్టకేలకు నింత పిట్టారగించి
సామవేదులయింటఁ జచ్చినపెయ్యఁ
బ్రేమంబుతో వండి పెట్టంగఁ గుడిచి
కామింపఁగా గరికాళవ్వయింట
మామిడిపండులు మఱఁగున నమలి
పోయి చెన్నయ యింటఁ బులియంబకళముఁ
జేయుఁ దీయక జుఱ్ఱి చిరుతొండనంబి
కొడుకు మాంసముఁ జేడికొని విందు సేసి
యెడపక నిమ్మవ్వ యింట భుజించి
యారగింపఁగ జవిగొనఁ జోడవ్వ
కోరతో నిచ్చినఁ గొని యారగించి
యాసక్తి సురియ చౌడయ్యచే కళ్ళు
కాసించి తట.........

ఈ శివలీల లన్నియు దనకు 'ఒక నెలతుక సెప్పె' అని అనును.

తల్లికి సహజముగనుండు చనువుతో పైన పేర్కొన్న 'భక్తులిండ్లలో అడిగి అడగక పెట్టించుకొని తింటివిగదా! ఇప్పుడు పాలెందుకు రుచించుము?'' అని నిష్ఠూరోక్తులు ఆడినది. కాని బాలునిలో యే మార్పు కన్పించలేదు. బెజ్జమహాదేవికి శివుడు తన మాతృప్రేమను పరీక్షించుచున్నాడేమో అన్న భావన కలిగినది.

'తెల్లమిప్పగు మీఁదఁ దొల్లి నాయట్టి
తల్లులు గలరె యీ ముల్లోకములను
బనుగొన నీవు నాప్రాణంబు గాఁగ
ననురక్తిగొని యాటకది నీవె సాక్షి

యెట్టేని మా యుంచినట్టులయుండి
పెట్టినంతపడిచి యట్టుండి తేని
యెప్పాట నినుఁ బొందునే శివుల్గొప్పి?
నిప్పునఁ జెదలంటునే నీకు నీవ
చేసికొనఁగఁ గెవుల్సిద్ధించెఁగాక
యీ సంకటంబు నీకేల తావచ్చుఁ
బలియేమి? మాటలఁ బాయునే శివులు.
నినుఁ గొంత నీ ఱేఁడితనమడ్గనేల?
చాలఁ జూడంగ నీ సంకటం బింక
బాలుండ! నీమీఁదఁ బ్రాణముల్విడుతు'.

'నిప్పును చెదలంటునా? సర్వరోగహారివగు నీకు రోగమెక్కడిది నన్ను నీవు మోసగింపలేవు. నిన్నడుగుట యెందుకు? నీమీద కేంద్రీకృతమయిన ఈ ప్రాణములు యిప్పుడే నన్ను వదలిపోవును' అని తన శిరస్సును ఛేదించుకొన ప్రయత్నించినది. భక్తానుగ్రహుడగు పరమేశ్వరుడు ఇంక ఊరకొనలేకపోయినాడు. స్వస్వరూపముతో ప్రత్యక్షమయి 'అమ్మా వరము కోరుకో'మన్నాడు. అప్పటికీ బెజ్జమహాదేవికి శివుడు వేరువ్యక్తి యన్న భావము కలుగలేదు 'కొడుకా! నాకొక కోర్కెయు కొఱతయు గలదే' అని 'నీవు నిరోగివై నిత్యుడవయి సుఖావాప్తినుండుము. నాకంతే చాలును. కన్నమోహముకంటె పెంచిన మోహమెక్కువగలమని పెద్దలంటారు. కాబట్టి నిన్ను కన్నులారచూచుచు యిక్కడే ఉండుట నా అభీప్సిత'మని వేడుకొనినది. ఆ మాతృమూర్తి ప్రేమవాహినిముందు ఆ అచలాత్మజాపతి తట్టుకోలేకపోయినాడు మరల, కేరింతలు కొట్టుచు శిశువై తల్లి యొడి నలంకరించినాడు.

ముల్లోకములకెల్ల తండ్రి శివుడు. అతనికి తల్లియై బెజ్జమహాదేవి, ధన్యత్వము నందినది. శివుడే 'నీయట్టి తల్లివి కలుగంగ నాకు రోగంబులు యెట్లు పొందగవచ్చు' నని ఆయమ్మకు నిత్యత్వమును ప్రసాదించాడు. మృత్యుంజయుడు, అభవుడు, ఆదిమధ్యాంతరహితుడయిన ఆ పరమపరానందమూర్తికి అమ్మయై వెలయుటచేత బెజ్జమహాదేవికి 'అమ్మవ్వ' అను నామము ప్రసిద్ధమయినది. 'పిల్లల యారోగ్యము తల్లి జాగరూకతపై ఆమె నేర్పుపై నాధారపడి యుండునను'ట జగత్సత్యమును కవి శివుని నోట చెప్పించినాడు.

ఈవిధముగా మాతృత్వమును చక్కగ నిర్వహించిన బెజ్జమహాదేవి నామము శైవ వాఙ్మయములో ప్రధానస్థాన మాక్రమించుచున్నది. 'సోమనాథ స్తవము'లోగూడ

'బెజ్జమహాదేవి పెంపుడుతనయ
ముజ్జగదాధార మూర్తి రహించు'

అని యున్నది.

ముద్దువడుగ (విజయ) క్ష్మాపతి

క. శ్రీమంతుఁడవై పదనత
నామంతుఁడవై మనీషిసన్నుతవిలస
ద్ధీమంతుఁడవై వర్ధిలు
ధైమంతా ముద్దువడుగ రాజవతంసా!

మ. చిలుకా తాళునా గొగ్గి యానుకొనునో చేదస్తువా నిల్చునో
తళుకుం గేడెపుబిళ్ల సడ్డముగ నొడ్డన్వచ్చునో యొడ్డినన్
గళుగళ్ గళ్లు ఘుణిల్ ఘుళిక్కు రని వ్రక్కల్ సేయు నీఖడ్గకా
శల మొక్కొక్కఁడఁ బోవ ముద్దువడుగక్ష్మా [illegible] నృపాలద్విపా.

తెనుగుతో బుట్టువులు :

తమిళ కవిత్రయయుగం

శ్రీ చల్లా రాధాకృష్ణశర్మగారు

—: ० :—

తమిళవాఙ్మయ చరిత్రలో చోళమహీపతుల పరిపాలనాకాలము (850-1200) స్వర్ణయుగముగా వ్యవహృత మగుచున్నది. కంబన్, ఒట్టకూత్తర్ మున్నగు మహాకవులు జీవించిన దీకాలముననే. కావ్యములు, పురాణములు, స్థలమాహాత్మ్య గ్రంథములు- వైద్య జ్యోతిష గ్రంథములు మున్నగునవి యెన్నియో యీ కాలములో వెలుగులోనికి వచ్చినవి. వైద్య జ్యోతిష గ్రంథావళిలో కొన్నిట వ్యావహారిక తమిళము ప్రయుక్తమై యున్నది. ఇది యొక విశేషము. వ్యావహారిక భాషలో నంతకు పూర్వము గ్రంథరచన జరగియుండలేదు. మఱి యొక విశేష మేమనగా చోళులకాలముననే సంస్కృతభాషా వాఙ్మయములకు బహుళ ప్రజాదరముకూడ లభ్య మయ్యెను. తత్ఫలితముగా సంస్కృత గ్రంథములు తమిళము చేయబడినవి. సంస్కృత భాషా పరిజ్ఞానముగల తమిళ విద్వాంసుల సంఖ్యకూడ నధికమయ్యెను. కనుక నీ కాలములో స్వతంత్ర కావ్యముల కంటె ననువాద గ్రంథములే ప్రచారములోనికి వచ్చెనని నుడువుట సమంజసము. తుదకు తమిళ మత వాఙ్మయముమీదకూడ సంస్కృత వాఙ్మయ ప్రభావము మిక్కిలిగా కనబడ జొచ్చెను.

తమిళ సాహిత్య సదనమున మణిదీపికవలె వెలిగించిన మహాకవి కంబడు. తమిళ వేదమును ప్రసాదించిన తిరువళ్ళువరును మినహాయించి నచో కంబకవివలె ప్రథితయశస్కుడైన కవి మఱియొకడు తమిళ సాహిత్యములో 'నభూతో నభవిష్యతి'. ఇతడు కవిచక్రవర్తి బిరుద విరాజితుడు. 'కల్వియిల్ పెరియవన్ కంబన్' (కవిత చెప్పుటలో నధికుడు కంబడు) 'కంబన్ వీట్టుకట్టుం తఱియుం కవి సొల్లుం (కంబన్ ఇంటిలోని కట్టుకొయ్యకూడ కవిత చెప్పును) అని జనత సభక్తికముగా నీతని కవిత్వ మహత్వమును కొండాడెను. ఇట్టి ప్రశంసకు కంబకవి చక్రవర్తి యెంతయు నర్హుడనుట నిర్వివాదము.

కంబకవి రచనములలో పేర్కొనదగినది రామావతార మను నామాంతరముగల రామాయణము. ఈ రసవత్కావ్యమే యతనికి చిర యశస్సు సమకూర్చినది. వాల్మీకిరామాయణము ననుసరించియే యతడు రచన చేసినాడు. ఈ హేతువును పురస్కరించుకొని కొంద ఱతనిని నిరసింతురు కాని కంబరామాయణ మొక స్వతంత్రరచనగా, మధురమంజులకావ్యముగా సాహితీ మర్మజ్ఞులకు ద్యోతమాన మగునని చెప్పనగును. ఇతడు కావించిన వర్ణనలు సహజములు; సుందరములును. అలంకారము లతని సుకుమార హస్తముల నందాలు దిద్దుకొనెను. ముఖ్యముగా నుపమాలంకారమును వాడుటలో నతనిని మించినవాడు మఱొక్కడు తమిళ కవులలో లేడనుట సాహస మనిపించుకొనదు. అతని వర్ణనాంశములు దైనందిన జీవనమునుండి గ్రహింపబడినవి. వానిని చదువునప్పుడు తిక్కనామాత్యుడు స్మృతిపథమున సాక్షాత్కరించు చుండును. కొన్నిపట్టులలో కంబరామాయణము వాల్మీకి ననుసరింపక భిన్నముగా నుండునని వాదించునట్టి విమర్శకులు కొంద ఱున్నారు. కాని నేడతని రామాయణ రచన కొందఱి దృక్పథమున పరిహాసాస్పద మగుట చింత్యము!

ప్రాచీనాంధ్రకవుల చరిత్రవలె కంబకవి చరిత్ర[1]కూడ నేటివఱకు సరిగా తెలియవచ్చుట లేదు. అద్భుతవిషయము లెన్నో యతని చరిత్ర

---

1. కంబమహాకవి జీవితము నభివర్ణించు గ్రంథ మొకటి తెలుగులో నుండుట గమనింప దగు విషయము. దీనికి కర్త [illegible] సు. మురుగేశముపిళ్ళె. ఇతడు ద్రావిడుడయ్యు తెలుగు తమిళ భాషలలో నసమాన పాండి[illegible]గల విద్వాంసుడు. ఇంకను వివరముల కోరువారు శ్రీ నిడుదవోలు వేంకటరావు [illegible]గారి 'దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయము'ను చూడుడు. పుటలు 34 నుండి 40

నావరించుకొనియున్నవి. కంబడు రాజసుతుడని కొందఱు తలచుచున్నారు. కంబనాడను దేశమును పరిపాలించు రాజునకు తనయుడట! కంబజాతికి చెందినవాడగుటచే నతనికి కంబడను పేరుకలిగెనని మఱి కొంద అనుచున్నారు. ఆలయ ధ్వజస్తంభము (కంబం) నొద్ద జనన మందుటచేతను, కంబజాతివాడగు నొక పూజరి పెంచుటచేతను కంబని తా నామము కలిగెనని కొందఱి విశ్వాసము. కాంచీపురమునందలి యేకామ్రనాథస్వామివారి భక్తుడగుటచే నతను కంబుని వ్యవహృతు డయ్యెనని మఱియొక వాదము. ఇట్లే మహాకవి జన్మవృత్తాంతమునుగురించి కథలు కొన్ని చెప్పబడుచున్నవి. ఇవి కవిత్వములో, సత్యములో తెలియవు.

కంబడు సప్తవర్ష ప్రాయుడుగా నున్నప్పుడు శడయప్ప మొదలి యను నొక భూస్వామి యతని నాదరించెను. ఈ సహృదయుడే యతని జీవితమును తీర్చి దిద్దిన మహనీయుడు. చదువు సంతలు లేక యూలకాపరులతో నల్లరి చిల్లరిగా కంబడు తిరుగుచుండుటను చూచి యతని తల్లి మిక్కిలి పరితపించెనట. అప్పుడు శడయప్ప యతనిని తన కుమారులతో జతచేర్చి పాఠశాలకు పంపెను. క్రమముగా కంబడు విద్యాభ్యాసము చేయదొడగెను. ఇట్లుండగా నొకనాడు కంబనికి కాళికాదేవి ప్రత్యక్షమైనట్టును, అప్పటినుండియు నతడు కవిత్వము చెప్పజాగెననియు, ఆ [illegible] గ్రహ సమర్థుడు కూడ నయ్యెననియు, ఆతని యద్భుత చర్యలను విని విస్మితుడై మూడవ కులోత్తుంగ చోళుడతనిని తన యాస్థానకవిగా నియమించెననియు చెప్పుదురు. పిమ్మట శడయప్ప మొదలి యభిమతానుసారము కంబడు రామాయణమును రచింపజొచ్చెను.

మూడవ కులోత్తుంగ చోళుని యాస్థానమున నున్న విద్వత్కవులలో ఒట్టక్కూత్తర్ అను నతడు సుప్రసిద్ధుడు. ఇతడు [illegible] కవిత లల్లుటలో కడు దిట్ట యని పేరు ప్రఖ్యాతులు గడించినవాడు. రామాయణమును రచింపుడని కులోత్తుంగచోళుడు కంబ ఒట్టక్కూత్తర్ కవుల నాజ్ఞాపింపగా, ఒట్టక్కూత్తర్ రచనానిపుణుడై యాఱు మాసములలో నాఱు కాండలు ముగించె. కంబని రచన కదంగనే లేదు. ఒకనాడు చోళుడు వారిరువురను పరీక్షించుచు కంబకవిని నతడు రచియించిన రామాయణము నుండి యొక పద్యము చదువుమని కోరెను. అప్పు డతడాశువుగా నొక పద్యము చదివెను. అందు 'తుమి' అను నొక యప్రయోగము ముండెను. తుళి (చుక్క లేక బిందువు) అనుటకు మాఱుగా కంబడు తుమి యనుటచే నా శబ్దము గ్రంథములలో లేదనియు, వ్యవహారసిద్ధము గాదనియు ఒట్టక్కూత్తర తని నధిక్షేపించెను. అప్పుడు కాళికాదేవి సాహాయ్యముచే కంబడు తుమిశబ్దము వ్యవహారసిద్ధమైయున్నట్లు నిరూపించెనట! నాటినుండి యతని కవిత్వమును ప్రజలు బహుముఖముల కొనియాడ దొడగిరి. ఆ ప్రశంసావాక్యములను విని ఒట్టక్కూత్తరు లజ్జచెంది తాను రచియించిన యాఱుకాండముల రామాయణగ్రంథమును నాశ మొనర్చెనట. అటుపిమ్మట కంబకవి రామాయణమును రచించి పండితామోదముద్రను పొందగోరి యాతడు శ్రీరంగమునకు చని యటనున్న పండితులకు తన రచనను చూపెను. ఎంతో కష్టముమీద కంబరామాయణమునకు పండితామోదము లభించినట్లు తెలియుచున్నది.

కంబకవి గుణగణములలో నాతని కృతజ్ఞతాగుణము బహుధా ప్రశంసనీయము. బాల్యమునుండియు తన్నాదరించిన శడయప్ప మొదలిని కంబడు రామాయణములో పలుతావుల ప్రస్తుతించినాడు. పరమ పవిత్రగ్రంథమున మానవమాత్రు నొకనిని ప్రస్తుతించుట సమంజసముగా లేదని శ్రీనాథముని యను పండితప్రకాండుడాక్షేపించెను. అయినను కంబడా యాక్షేపమును సరకు చేయలేదు. దారిద్ర్యమును [illegible]మాపు పరమౌషధమట శడయప్ప! అతనిని గూర్చి కంబడు చేసిన ప్రశంసలలో నిది యొకటి.

వాల్మీకిరామాయణము ననుసరించి కంబరామాయణము వ్రాయబడినను, అందు మూలమునకు భిన్నములయిన మార్పులు కొన్ని గోచరించుచున్నవి. ఈ హేతువుచే కంబరామాయణమున కొక ప్రత్యేకత సిద్ధించినది. పాయస విభాగమునకు ప్రత్యామ్నాయముగా నమ్మతాన్న విభాగము, వివాహాత్పూర్వమే సీతారాము లొండొరుల చూచుకొనుట, అగ్నిప్రవేశ [illegible] న్నప్పుడే మా [illegible] టు, రావ [illegible]

పర్ణశాలతోడనే పెకలించుకొని సీతాపహరణము సలుపుట, కైకేయిని రాముడు దూషణోక్తు లాడకుండుట, సుగ్రీవునికంటె వాలిని, విభీషణునికంటెను రావణుని గౌరవించుట—మొదలయిన మార్పులు గమనార్హములు. ఈ పరివర్తనములు కథాగౌరవమునకు మెఱుగులు దిద్దునట్టివిగా నున్నవని తమిళపండితుల విశ్వాసము. ఆంధ్రరామాయణ కర్తలవలె కంబకవి కూడ శ్రీరాముని దైవతముగానే సందర్శింపగలిగెను. వాలి రావణుడు వీరియెడల కంబడు ప్రదర్శించిన సహానుభూతి పరిశీలింపదగినది. సీతాదేవిని రావణునిచేత నెట్టి సందర్భమునను స్పృశింపనీయలేదు. రావణుడు వేదాధ్యయనపరుడనియు, శివభక్తుడనియు, గాయకుడనియు కంబడు పేర్కొనినాడు. రావణుడు గొప్ప వైణికుడట! అతనిధ్వజముమీద వీణ యుండెనట! హనుమంతు డొక ద్రావిడపిగుడుగా నుదాహరింపబడినాడు. తెలుగు రామాయణములలో గానవచ్చు సులోచనా వృత్తాంతము, మైరావణుని యుదంతము—మున్నగు నవాల్మీక గాథలు కంబరామాయణములో లేవు. వాల్మీకము నందలి రుచికరములైన గాథలు కొన్నిటిని కంబడు తన రచనములో విస్తరించి వ్రాసినాడు. అట్టివానిలో నహల్యావృత్తాంత మొకటి. కంబరామాయణమునందు స్త్రీపాత్రములు మహోదాత్తముగా చిత్రితములు. సౌరసాక్షులకు సంబంధించిన యసభ్యములు, నశ్లీలములు నగు వాక్యములు కూడ నీ రామాయణములో గానరావు. ఇదియొక విశేషము. కంబరామాయణములో శ్రీరాము డేసందర్భమునను తన ఘనతను తానే వాకొనడు. అట్టియెడ లక్ష్మణుడే యతని గుణగణములను ప్రస్తుతించును. రాముని కనుగొని గుహుడు "అయ్యా! తమ రెవరు?" అని ప్రశ్నింపగా లక్ష్మణు డప్పుడు రాముని గుణసంకీర్తనము సలుపును. అటులనే సుగ్రీవాది వానరశ్రేష్ఠుల సమక్షమున లక్ష్మణుడే రాముని గురించి చెప్పును. వాల్మీకిరామాయణమునందు వివాదగ్రస్తములైన విషయములలో వాలివధ ముఖ్యముగా పేర్కొనదగినది. వాలివధను పురస్కరించుకొని రాముని శీలమును కొందఱు నిందింతురు. కంబడు స[illegible]గా వాలి వధను సమర్థించినాడు. [illegible] నంతర [illegible]తని భాగ[illegible] [illegible]తిగా [illegible] పరి[illegible] [illegible]డి

నది. ఈసందర్భమున గూడ కంబ డొక మార్పు చేసినాడు. తారయెడల సుగ్రీవుడు మాతృభావము వహించినట్లు కంబరామాయణములో చెప్పబడినది.

కవిత్వము నదీప్రవాహమువలె గంభీరమై యుండవలయు నని కంబకవి యభిప్రాయము. నిజముగా నీతని కవిత కడు గంభీరము; లలితము. ఈతని పద్యపు నడక శ్రుతిరంజకముగా నుండును. గోదావరిని వర్ణించు నవసరమున కంబడు అణి (అలంకారము) పొరుళ్ (విశాలమైన భావము) తుఱై (భావప్రకాశనము) తిణై (శృంగారవీర ప్రధానములైన యితివృత్తము) ఒళుక్కం (శైలీ మాధుర్యము) మున్నగునవి కవితలో నంతర్లీనములై యుండవలయు నని పేర్కొనెను. కంబకవి కవిత్వమున నీ గుణము లన్నియు నున్నవని చెప్పవగును. కావుననే యీతని కృతులు పండితాదరమునే కాక బహుళ ప్రజాభిమానమును గూడ చూఱగొనగలిగినవి. ఇక నొకింత కంబకవి మధుర మనోహర భావముల గమనింతము.

అడవికి వెడలుచున్న రాఘవుని చూచి కౌసల్యాహృదయము శోకార్ణవ మయ్యెను. దశరథుని దీనావస్థను చూచి యామె మఱింత పరితపించెను. ఆమె మానసిక దుస్థితిని కంబ డిట్లు చిత్రించెను. 'రెండు దూడలుగల గోవు వానికి పాలొసగు సమయమున నెట్లు ఆరటము నొందునో యటుల కౌసల్య దశరథుని, రాఘవుని కనుగొని యారటించెను'. తండ్రిమాటను కాదనక శ్రీరాముడు విపినభూములకు వెడలు సమయమున నతడు కైకేయిని నిందింపలేదు. ఆమె తనకు మహోపకార మొనర్చినట్లుగా నతడు భావించెను. 'బరువు మోసి మోసియున్న యెద్దు కావడి విప్పగానే యా విప్పిన వానిని లోలోన కొనియాడుచు తొలగపోయినట్లుగా రాముడు వెడలెను'.

అశోకవనమునందున్న సీతాదేవికి హనుమంతుడు రామచంద్రుని యంగుళీయకము నొసగగా నామె బ్రహ్మానందభరిత యయ్యెను. అప్పటి యామె యానందము నిట్లు కవి యూహించుచున్నాడు. 'పోలుపోయిన మణిని బడసిన పన్నగపు మనసును, లక్షింపదనుకొనిన తమ యావదాస్తిని పొందిన వారి మనసును, మరణించినాడని తలచిన తన యేకైక కుమారుడు పునరుజ్జీవితుడు కాగా నాతని చూచిన

మాతృహృదయమును, ఏదో యొక మహిమ వలన దృష్టిని బడసిన జాత్యంధుని మనసును సీతాదేవి మనసు తలపించుచుండెను'.

సీతాలక్ష్మణ సమేతుడై రాము డడవికి పోగానే దశరథమహారాజు దైవికము చెందెను. ఆ వృద్ధభూపతి మరణమును విని పౌరు లిట్లు తలచిరట. 'వ్యాధిగ్రస్తుడై గాని, బెడిదపుట మ్ముచేగాని మరణింపక దశరథుడు తన కన్న కడుపు కారణముగా మరణించినాడా! నాగు బాము, అరటిమ్రాను, వెదురుకొట్ట సంతాన మును బడయగానే నాశము చెందును. అటులనే సంతానకారణముగా దశరథుడుకూడ విగత జీవుడయ్యెనుగదా! ఎంతకష్టము!' గుహుని నల్లని మేనును కనుగొని కంబకవి 'నూనెపూ సిన యుద్ధకపుగుడ్డవలె నతనిదేహము నల్లగా నిగనిగలాడుచు నుండెను' అని చెప్పెను. ఒక్కొకమారు కంబకవి చెప్పదలచిన విష యము పాఠకునిచిత్తమున హత్తుకొని పోవుటకు శాబ్దిక ఉపమపై నుపమను వాడును. నీల మేఘశ్యాముడగు రాముని కంబ డీవిధముగా దర్శించినాడు. 'మైయో (అంజనమో) మరగ దమో (మరకతమో) మఱికడలో (నీలసము ద్రమో) మళైముగిలో (కారుమేఘమో.)' అట్లుండెనట రాముని నీలంపు తనువు! *

ఇరువదినాలుగువేల శ్లోకముల రామాయణ గాథను కంబడు పండ్రెండువేల వృత్తములలో రచియించెను ఈ యొక్క రసవత్కావ్యమునే కాక యతడు శఠగోపర్ అన్తాది, సరస్వతి అన్తాది, ఏరెళుపదు. సోళ(ఴ)క్కు అవంజి యను మఱికొన్ని గ్రంథములనుగూడ సంత రించెను. అన్తాది (అంత+ఆది) యొక విచిత్ర రచన. శతకములవలె నిందు నూఱు పద్యము లుండును. కాని చిత్రమేమనగా నొక పద్యపు చతుర్థపాదమున నున్న తుదియక్షరము దాని తరువాతి పద్యమున ప్రథమపాదము నందలి మొదటి యక్షరమై యుండును. అనగా నా తుది యక్షరముతో తరువాతి పద్యము ప్రారంభమగును. దీనికి అంతాది యనిపేరు.


పదుమూడవశతాబ్దమున దక్షిణాపథము నందేకాక తెలుగునాడులోగూడ చోళరాజులు ప్రాభవశూన్యు లగుటతో ఓరుగల్లును పరిపా లించు కాకతీయనృపులు విజృంభింప జొచ్చిరి. తుదకు చోళులయధీనమునందున్న వేంగినాడు కూడ కాకతీయులపర మయ్యెను. కాకతీయు లలో మిక్కిలి ప్రసిద్ధుడగు మొదటి ప్రతాప రుద్రుడు (1162-1197) రాజ్యము చేయుచున్న సమయమున మూడవకులోత్తుంగ చోళుడు చోళదేశము నేలుచుండెను. ఇతడు వీరు డనియు, త్యాగవినోదు డనియు కంబడు పేర్కొనెను. ఈతనికాలమునందును, ఈతని కుమారుడగు మూడవరాజ రాజచోళునికాలము నందును కంబకవి జీవించియుండెను. కాని యేహేతువువలననో యిదమిత్థముగా తెలియదు కాని కంబకవికిని చోళరాజులకును నడుమ వైమనస్యము యేర్పడెను. కాగా కంబకవి మొదటి ప్రతాపరుద్రుని యాస్థానమునకు పోయెననియు, అతడు కంబని యసమాన పాండితీ వైభవమునకు ముగ్ధుడయ్యెననియు తెలియుచున్నది. ఆ సందర్భమున కంబకవి ప్రతాపరుద్రునిమీద చెప్పిన పద్యమును గమ నింపుడు.

'అవని ముళు(ఴు)దుణ్ణు, మయిరావతత్తుక్కె
బవని తోళు(ఴు)వాన్ పడుత్తుం—బువని
ఉరుద్దిరా నిన్నుడైయ ఒరంగనాట్టిల్
గురు త్తిరా వాళై(ణ్ఴ)కు క్కాళ(ఴ్గ)మ్.'

అవనిగల జను లెల్లరు నీకతిథు లగుటచేతను, ఐరావతమును తలపించు పట్టపుటేనుగు నెక్కి యూరేగుచుండగా నిన్ను చూచి మదవతులు మోహము నొంది మదనతాపోపశమనమునకై క్రింద వేసికొని వానిపై శయనించుటచేతను రుద్రా! నీ ఒరంగల్లునాడున అరటియాకులు కఱవయ్యెను.

1 కంబరామాయణమునకు తెనుగులో ననువాదములు వెలసియుండుట గమనింపదగు నంశము. కాకినాడవాస్తవ్యులు సోమనాథకవివరేణ్యులు చేసిన తెలుగు కంబరామాయణ మింకను ముద్రింపబడలేదు. శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డిగారి యథానువాదగ్రంథము వెలుగు లోనికి వచ్చినది.

* వివరములకు చూడుడు: శ్రీ సి. పి. వెంకటరామయ్యగారి 'Kamban And His art'.



కంబరామాయణములో తమ్మి, అక్కట, మొదలగు తెలుగుమాట లుండుట గమనింపదగు నంశము.

ఈ యుగమున వర్ధిల్లినకవులలో కంబకవికి పిమ్మట పేర్కొనదగినవాడు ఒట్టక్కూత్తన్. కంబడు కవిచక్రవర్తి యైనచో నితడు విమర్శకాగ్రేసరు డని చెప్పనగును. అన్తాది, కోవై, ఉలా మున్నగు రచనలు చేయుటయం దితడు ఘటికుడని తమిళపండితుల విశ్వాసము. ఇతనికి సంబంధించిన పెక్కు కథలు ప్రచారములో గలవు.

ఒట్టక్కూత్తన్ ఉత్తరకాండమును విరచించెను. ఇది కంబరామాయణమునకు శేషగ్రంథమని నుడువనగును. ఉత్తరకాండమునే కాక యితడు ఈట్టియెళుబదు అను నొక గ్రంథమునుగూడ వ్రాసెను. ఈ కాలపు కవులలో పుగళేంది యను కవివరేణ్యుడుకూడ గణింపదగినవాడే. కంబన్, ఒట్టక్కూత్తన్, పుగళేంది—వీరు మువ్వురు మహాకవులుగా పరిగణింపబడుచున్నారు. వీరికి మహాకవిత్రయ మను వ్యవహారనామముగూడ గలదు. పుగళేంది పాండ్యులయాస్థానకవి. ఇతనికిని ఒట్టకూత్తన్ కవికిని రవరవయున్న శ్లోక కథ కలదు. మహాభారతమునందలి నలోపాఖ్యానము నాధారముగా చేసికొని పుగళేంది నలవెణ్బా యను సద్గ్రంథమును రచియించెను. ఈ సత్కావ్యమునకు పండితాదరము మిక్కుటముగా లభించినది. పవళక్కొడిమాలై, సుభద్రమాలై, కాత్తవరాయర్ కథ, అల్లి అరసిమాలై మొదలగు గ్రంథములనుగూడ నీతడు రచియించెను.

రామాయణము, నలోపాఖ్యానము వంటి రసవత్కావ్యములు వెలుగులోనికి వచ్చుట చేతను, కంబన్, ఒట్టకూత్తన్ వంటి ప్రముఖ కవులు జీవించుటచేతను నీ కాలమును స్వర్ణయుగమని పేర్కొనుటలో నాశ్చర్య మావంత యైనను లేదు. ఈ కాలమున వెలసిన కావ్యరాజములవలన తమిళవాఙ్మయము సుసంపన్న మయ్యెనని చెప్పదగును. కాని స్వతంత్రకావ్యములకంటె ననుసరణకావ్యములే యెక్కుడుగా వెలుగులోనికి వచ్చినవి. వాఙ్మయమునందును, సాంఘికాచారములందును నార్యద్రావిడ సమ్మేళన మీ కాలములో జరిగినట్లుగా నంతకు పూర్వము జరగియుండలేదు. ఈ సమ్మేళనము సామరస్యపూర్వకముగా జరిగియుండుట గొప్ప విశేషము. కావుననే యీ కాలపు కావ్యసంచయములో వృత్తరచన, సంస్కృత ప్రయోగ బాహుళ్యము మున్నగునవి స్థూలదృష్టికిగూడ గానవచ్చును.

విశాలదృక్పథమున సంస్కృత ద్రావిడ సాహిత్యముల నాదరించిన యీ చోళమహీపతులు బలహీనులగుటతో తమిళవాఙ్మయము రాజాశ్రయమును కోలుపోయినది. పిమ్మట తమిళనాడులో మరాఠపతుల ప్రాబల్య మధికమయ్యెను. వీరే తమిళ సాహిత్యమును పోషింపసాగిరి. వీరికాలమున వర్ధిల్లిన తమిళసాహిత్యము మఱియొక వ్యాసమున ముచ్చటింపబడును.

పొట్టకు బట్టకున్……

పుట్టెడు వడ్లు దూచి యరపుట్టెడు గంధపుఁ జెక్కతెక్కుడున్
పట్టును నూనె పేర్చెదను బందుము సెన్గలు నీక్రమంబునన్
గట్టిగ మానమా గట్టడిచేసినఁ జాలుచాలు నీ
పొట్టకు గొట్టుకు జుట్టుకు బొట్టె తట్టుకున్ !

కవిత్రయం-ఎఱ్ఱన పెట్టినపద్ధతి

శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు

—:o:—

ఆంధ్ర వాఙ్మయమున ఎఱ్ఱన హరివంశ రచనముచేత 'కవిత్రయము' అను నొక విశిష్ట సంప్రదాయమునకు మూలపురుషు డైనాడు. తెలుగు భారతమున పదునెనిమిది పర్వములు స్వర్గారోహణపర్వముతో పూర్తియగుచున్నను సంస్కృత భారత పర్వానుక్రమణిక ననుసరించిన హరివంశ, భవిష్య పర్వములు రెండింటిని చేర్చినకాని భారత రచన పూర్తికాదు. ఆదిపర్వమున పర్వానుక్రమణికలో నన్నయ (1-33) స్వర్గారోహణంబును, హరివంశంబును, భవిష్యత్పర్వంబును-అను శతపర్వంబులు కలిగి అని వ్రాసియున్నాడు. తిక్కన స్వర్గారోహణ పర్వమువఱకు రచించి, భారత ఫలశ్రుతి చెప్పినను, సంస్కృత భారత పర్వానుక్రమణిక ననుసరించి *'హరివంశ' భవిష్యపర్వములు రెండును తెలిగించినగాని, తెలుగు భారతమునకు మూలభూతమగు సంస్కృత భారతముతో సమాన ప్రతిపత్తిరాదని తలంచి, ఎఱ్ఱన, ఈ పర్వములను రచించి తెలుగు భారతమునకు పూర్ణత్వము సంపాదించి భారత రచనయందు, నన్నయ తిక్కనలతో నవినాభావ సంబంధముగలవాడై నాడు. ఈత డెట్లు దానిని నిర్వహించినదియు, స్వర్గారోహణ పర్వాంతమున, హరివంశాంతమునగల ఫలశ్రుతులను పరిశీలించిన తేటపడును.

తిక్కన సోమయాజి స్వర్గారోహణపర్వము చివఱ జనమేజయుని సర్పయాగముతో ప్రారంభమైన భారతము సర్పయాగ పూర్తితో పరిపూర్తియైన విధము తెలిపి, వేదవ్యాసుడు వత్సరత్రయంబున దీని నొనర్చెనని (స్వ. 8.) చెప్పి యా వెనుక ఫలశ్రుతి చెప్పియున్నాడు. ఇది 92 వ పద్యమువఱకును గలదు.

క. అలఘుమతులార పర్వం
బుల నీ యితిహాసరత్నమును వినిన నఘం
బులు వాయు నాకలోకము
గలుగును సిద్ధించు ముక్తి కాంక్షితమైనన్.

క. ఆద్యంతంబును నీ యన
వద్య కథ వినంగఁ గనినవారికిఁ బాయున్
సద్యంబ బ్రహ్మహత్యా
వద్యము మొదలైన పాపవర్గం బెల్లన్.

క. సురపితృ కార్యంబుల భూ
సురులకు దీని వినిపించు సుకృతాత్ముఁడు ద
త్కారణ ఫలంబుల నధిక
స్ఫురితంబుగఁ బడయు మహితబోధనులారా.

క. మానసముల నింద్రియముల
నేనియుఁ జేయంగఁబడిన యేనఃపుంజం
బీ నిర్మలేతిహాసము
వీనుల నొక్కింత సిలుక విరియు సకలమున్.

భ్రాజితవృత్తిమై పరగు
భారతసంహిత సంయమీంద్రులా
రా జయ నామకంబునను
రాజితభంగి జగత్త్రయంబునన్
పూజిత కీర్తియై నెగడు
భూరిజయోన్నతిగంద్రు దీనిచే
రాజు లిలాసురుల్ మఱియు
రాతుల గెల్తురు విన్నయంతటన్.

భారత మరితో విని స
ద్భక్తిఁ బఠించిన శ్రీయు నాయువున్
భూరి యశంబునున్ ప్రమద
మున్ దృఢవిద్యయుఁ గల్గువారి కే
కోరికలైన వేగ మొనఁ
గూడు సుపుత్రునిఁ గాంచు సద్వరున్
గారవ మొప్పఁగా బడయు
గర్భిణియుం వరుసం గుమారియున్.

శిక్షిత చిత్తులార శుభ
సిద్ధులువొందు ననేకజన్మ పా
పక్షపణంబునన్ వెలుఁగు
భారతసంహిత కెల్లఁ బుండరీ

* ఎఱ్ఱన హరివంశమున భవిష్యపర్వ సంగ్రహ[illegible] ప్రత్యేకముగ నీ [illegible] వాత శ్రీయుత మల్లాది సూర్యనారాయణ శాస్త్రు[illegible]

కాత్ముని వాసుదేవుఁ బ్రక
టార్థముగాఁగని విన్న మానవుం
డక్షయ పుణ్యలోకముల
యందు రమించు నిరామయస్థితిన్.
వ్యాసమునీంద్ర సారకరు
ణాతిశయంబున భారతార్థ ము
ద్భాసితమైనయట్టి నుత
భాగ్యనరున్ సకలాగమార్థ సం
వాసన మావహిల్లు జన
పంక్తులు గీర్తనసేయ శశ్వదు
ల్లాస సుఖానుభూతి నచ
లస్థితి నొప్పునతం డుదాత్తుఁడై.

మహాభారతము-జయసంజ్ఞ

పైఫలశ్రుతియందు-89 వ పద్యమున 'భారత సంహిత జయనామకంబై నెగడు' అని చెప్పబడియున్నది. తిక్కన భారతమును జయసంజ్ఞతో పేర్కొన్నను, నన్నయ యెచ్చటను దీనిని జయ మని పేర్కొనలేదు. దీనికి కారణము నేటి సంస్కృత భారత ప్రతుల యందు మొదల కనుపట్టు

'నారాయణం నమస్కృత్య
నరం చైవ నరోత్తమమ్
దేవీం సరస్వతీం వ్యాసం
తతో జయ ముదీరయేత్.

అను శ్లోకము నన్నయ నాఁడు సంస్కృత భారతప్రతులలో నున్నట్లు లేదు. జయశబ్దము పదునెనిమిది సంఖ్యాసూచకము. కటపయాది పద్ధతి ననుసరించిన నిది స్పష్టమగును. క, చ, ట, త, ప, వర్గములలోని ఆది యక్షరములు, 1 సంఖ్యను, వర్గాక్షరములు, తరువాతివి తరువాయి సంఖ్యలను తెలుపును, య, ర, ల, వ, శ, ష, స ఇవి తిరిగి 1 సంఖ్యను తెలుపును. జయశబ్దములోని 'జ' కవర్గము 5 అక్షరములవ (క, ఖ, గ, ఘ, ఙ) చవర్గములో 'జ' మూడవ యక్షరము. (చ, ఛ, జ) కలుపగా నేర్పడిన 8 సంఖ్యగల యక్షరము. య-1 సంఖ్యగలది. అప్పుడు 81 అయినది. అంకానాం వామతో గతిః అను సూత్రము ననుసరించి, చదువగా 18 అయినది. మహాభారతమున పర్వములు పదునెనిమిది. దీని ననుసరించియో 18 అక్షౌహిణులు, 18 దినములు యుద్ధము, భగవద్గీత యందు 18 అధ్యాయములు ఉపపన్నములైనవి.

దీనినిబట్టి శతపర్వసనాథంబైన భారత సంహిత మహాభారతమనియు, పదునెనిమిది పర్వములు గల భారతాఖ్యానము జయమనియు వివక్షిత మగుచున్నది. నన్నయ రెండింటిని వేర్వేఱుగా చెప్పినను జయ మనుపే రుదాహరింపలేదు. పదునెనిమిది పర్వములు పాండవుల వృత్తాంతముతో ముగియుచున్నది గాన తిక్కన దీనిని జయమని పేర్కొనుట సమంజసముగనే యున్నది.

ఇక నీ ఫలశ్రుతియందు, భారతము చదివినందువలన పొందెడి భాగ్యవిశేషములు పొందుపఱుపబడినవి*. కాని గ్రంథలేఖనము, గ్రంథరక్షణము, గ్రంథవ్యాప్తి మున్నగు వానిని సూచించువిషయము లిందులేవు. తిక్కన భారతమును పూర్తిచేసిన వెనువెంటనే హరివంశ రచనము జరిగినది. అందీఫలశ్రుతి సంపూర్ణముగా వివృతమైయున్నది. ఎఱ్ఱన రచియించిన యీ ఫలశ్రుతి భాగముచూచినచో నన్నయ తిక్కన రచితభాగములకే గాక, భారతమునకంతకు నెట్టి పూర్ణత్వ మాపాదించెనో తెలియగలదు.

హరివంశోత్తరభాగమున, దశమాశ్వాసమున 290 పద్యమునుండి 347 పద్యమువఱకును భాగితశ్రవణ మాహాత్మ్యము ప్రతిపాదింపబడి యున్నది.

జనమేజయుఁడు,
బంధురాష్టాదశ పర్వనిర్వహణ సం
భావితంబగు మహాభారతంబు
హరివంశ పరిపూర్ణమగునట్లుగాఁ గ్రమ
వ్యాఖ్యాన మొనరించి తనఘ నీవు
విని పవిత్రుఁడనైతి విన్నఁగ నింకొక్కఁడు
గలదేమి నియతి నిక్కథ వినంగ
వలయువాచకుఁ డెట్టివాఁడు గాఁదగునెన్ని
మాఱులు వినుటొప్పు మాటిమాటి
కగు ఫలప్రాప్తులెట్లు సమాప్తివేళఁ
బూజ్యు లేవేల్పు లేదానములు విధేయ
సమితి ప్రత్యేక పర్వావసానకృత్య
మెవ్విధం బింతయునుఁ జెప్ప మింపుమిగుల.

---

* ఈ ఫలశ్రుతి [illegible] లమున, స్వర్గారోహణ పర్వమున పంచమాధ్యాయమున 35 వ శ్లో [illegible] నున్నది.

అని యడుగ గా వైశంపాయనుఁడు

వాచకుని గుణశీలములను వర్ణించి, లిఖిత హృద్యమగు పుస్తకము గొని, ప్రాఙ్ముఖోదఙ్ముఖుఁడై

క. నారాయణు నరుని నమ
స్కారంబునఁ దెలచి వాణిఁ గల్యాణి నెదం
జేరిచి వేదవ్యాసుల
నారాధించి మఱి వలయుఁ బ్రారంభింపన్

అని చెప్పినాడు.

ఇక వాచకుడు భారతము చదువు విధానము.

చ. మునుకొని పోవకింతయును
ముట్టక నిల్పక భావముల్ రసం
బులు వెలయం దగుల్పడక
పొందుగ వాక్యవిభాగ మొప్పఁగా
ననిమిది తానకంబులను
నేర్పడి వర్ణము లల్లసిల్ల నే
ర్పనయగ వాచకుండు కడు
నింపగురీతిఁ బఠింపఁగాఁ దగున్.

భారతమును పది రువ్వములు వినవలయును. అనగా పది పర్యాయములు - వేదములోని పరిభాష. చూ. ఏకరువు - ఏకరువ్వు.

ఆవెనుక ఏ యే పర్వము వినినవెనుక నెట్టి విధముగా విప్రపూజలచేతను దానాదికముల చేతను శాంతి చేయవలయునో ఆదిపర్వము నుండి, స్వర్గారోహణపర్వమువరకు వివరములు చెప్పబడినవి.

వాచకునే కాక, గ్రంథము లిఖించిన లేఖకుని పూజింపవలయును.

అనఘ వాచకుఁ డెట్టు లర్హుఁ డఖిల
మునకు నా లేఖకుండుఁ దద్భూతితోడ
నిష్టశుభదంబు సభ్యుల నెల్ల నీగి
వలన నలరించి దీవన వడయవలయు. 334

భారతలిఖితపుస్తక మాహాత్మ్యమును నందే యిట్లు తెలుపఁబడియున్నది.

ఉ. భారతపుస్తకప్రతతి
వ్రాయక యేసుకృతాత్ము నింట నొ
ప్పారెడు నిత్యపూజనల
నందుచునుండు దదీయవాసముల్
జేరి తలిర్చు నిష్టజయ
సిద్ధి నిజంబు పురాణపూరుషా
ధారకథామయంబగుటఁ
దత్సదృశంబులె యొండు గ్రంథముల్.

ఆవెనుక భారతమాహాత్మ్య మిట్లుగడింపబడినది.

మనుజులు గొనియాడవలయు
నని చెప్పుటగాఁ దఁతయే మహామునులు సురల్
వనజజుఁ డాదిగ భారత
మనిశము జదువుచును వినుచు నలరుదురు మదిన్.

శ్రుతియును, భారతమును, రఘు
పతి చరితముఁ జదువువారు పరమపురుషు న
చ్యుతు మొదల నడుమఁ దుదిఁ బ్ర
స్తుతి సేయఁగ వలయు విప్రచోదితమొందన్.

భారతము, నిర్మలప్రతి
భారతము న్వినిన పఠనపరులకు శుభవి
స్తారము రవి శశి తారక
తారకము తదీయ పితృపితామహతతికిన్.

వినవలయుఁ జదువవలయును
గొనియాడఁగవలయు నధిక గోష్ఠ్యర్థముగా
నునుపఁగ వలయును మనమున
మనుజోత్తమ భారతాఖ్య మహితాగమమున్.

శ్రీమహాభారతంబు హరివంశోత్తంసంబుగా నఖిలంబు యథాశ్రుత వ్యాఖ్యానంబు చేసి'

అని యెఱ్ఱన దీనిని ముగించినాడు.

ఈ ఫలశ్రుతి సంస్కృత హరివంశమునందే కాక నేటి ముద్రిత సంస్కృత భారత ప్రతులందును గలగు. ఇది స్వర్గారోహణపర్వమున, షష్ఠాధ్యాయముగా నున్నది. స్వర్గారోహణపర్వమున, [illegible] యిచ్చిన శ్లోకసంఖ్య ననుసరించి, యిన్నూరు అనగా 200 శ్లోకములుండవలెను. పంచమాధ్యాయమునకే 209 శ్లోకములగుచున్నవి. చూడుడు వావిళ్లవారి ముద్రణము, పుట 1353 (సంస్కృతభారతము - తృతీయ సంపుటము - స్వర్గారోహణ పర్వము) కాబట్టి స్వర్గారోహణపర్వము 5 అధ్యాయముల గ్రంథమేయనియు, షష్ఠాధ్యాయము హరివంశమునుండి సంగృహీతమైనదనియు తెలియనగును.

పై ఎఱ్ఱనరచనలో

నారాయణు నరుని నమ
స్కారంబునఁ దెలఁచి వాణి కల్యాణి నెదం
జేరిచి వేదవ్యాసుల
నారాధించి మఱివలయుఁ బ్రారంభింపన్

అనున[illegible] కమైన [illegible]

దేవీం సరస్వతీం వ్యాసం
తతో జయ ముదీరయేత్.

అను పూర్వోక్త శ్లోకమునకు ననువాదమే.

ఇందు ఎఱ్ఱన, మూలమునగల 'జయము' అనుమాట విడుచుట గమనింపదగినది. హరివంశములో శతపర్వసమ్మితమగు భారతమును జయ మని యాత డెట్లు చెప్పగలడు? ఇట్లే నాచనసోముడు ఉత్తర హరివంశమున బదరికాశ్రమవర్ణనమున, మహాభారతంబునుబోలె శతపర్వసనాథంబై అని శ్లేషలో చెప్పియున్నాడు.

ఈ ఫలశ్రుతి పరిశీలించినచో ఎఱ్ఱన, భారతమును హరివంశోత్తంసంబుగా పూర్తి చేయుటయే కాక, భారత గ్రంథగతులకు భారత గ్రంథ వ్యాప్తికి తోడ్పడినాడు. భారత పుస్తక ప్రతతి పాఠక ప్రతి యింట నుంచవలెనని ప్రతిపాదించినాడు. అట్లున్నచో, పఠన, పాఠన వ్యవహారములలో గ్రంథ ముండును. ప్రాజ్ఞులు చదివి భారతార్థము గ్రహింతురు. ఇతరులకు దానిని పురాణముగ వినిపించవచ్చును. మీద నుదాహరింపబడిన 297 పద్యమును చదువు విధానముబట్టి చూడఁగా నది తెలుగు పురాణ పద్ధతి యని స్పష్టమగుచున్నది. నేటి పురాణములు చదివి, చెప్పుపద్ధతి యాకాలమునుండి యున్నదనియు, దానికి ప్రారంభకుఁ డెఱ్ఱా ప్రెగ్గడయనియు చెప్పనొప్పును. ఎఱ్ఱన హరివంశ రచనతో ఆంధ్రభారత నిర్మాణము పూర్తియైనది.

ఈ నిర్మాణకర్తృకారులలో నొకఁడైన కతమున ఆంధ్రవాఙ్మయ ప్రపంచమున భారత కవిత్రయమున నెఱ్ఱన-శాశ్వతముగ పరిగణితుఁడైనాడు.

ఈ కవిత్రయ సంప్రదాయమును తొలుత కవిస్తుతిలో ప్రవేశపెట్టినవాడు జక్కన. తరువాత కవు లెందఱో నియతముగా కవిత్రయ నుతి గావించి యున్నారు. వాని నీక్రింద నిచ్చుచున్నాడను.

1. జక్కన విక్రమార్కచరిత్ర-అవతారిక :

ఉ. వేయువిధంబులందుఁ బది
వేవురు పెద్దలు సత్ప్రబంధ[illegible]
[illegible]యక చెప్పిరిట్లు [illegible]
సవాంధుర్ల వాగి [illegible]
రేణ్యులు నాఁగఁ బ్రశస్తి కెక్కిరే
యేయెడ నన్నపార్యుఁ గతి
నిద్ధర [illegible]ట్టి మహాత్ముఁ గొల్చెదన్.

చ. పరువడి భారతాఖ్యఁగల
పంచమవేదము నాంధ్రభాష సు
స్థిరత రచించుచోఁ గృతిప
తిత్వము గోరి ప్రసన్నుఁడైన యా
హరిహరనాథుచేఁ బడసె
నవ్యయసౌఖ్యపదంబు నెవ్వఁ డా
పురుషవరేణ్యుఁ దిక్కకవిఁ
బూని నుతింతుఁ గృతార్థతోత్సవున్.

ఉ. ఈత్రయిఁ దా ప్రబంధపర
మేశ్వరుఁడై విరచించె శబ్దధా
చిత్రి నరణ్యపర్వమున
శేషము శ్రీ నరసింహరామ చా
రిత్రములన్ బుధవ్రజ గ
రిష్ఠత నెఱ్ఱయ శంభుదాసుఁ డా
చిత్ర కవిత్వ వాగ్విభవ
జృంభితుఁ గొల్చెద భక్తియుక్తితోన్.

2. శ్రీనాథుఁడు- కాశీఖండము :

శబ్దశాసను నన్నపాచార్యుఁ దలఁచి
సత్కవిశ్రేష్ఠుఁ దిక్కయజ్వను భజించి
సత్ప్రబంధ మహేశ్వరు శంభుదాసు
నధికసద్భక్తిసంయుక్తి నాదరించి.

నైషధము.

స్థగమతి నన్నపార్యుని దిక్కయజ్వ
శంభుదాసుని మనములో సంస్మరించి

3 నిశ్శంక కొమ్మన- శివలీలావిలాస కృత్యవతరణిక :

ఉ. నన్నయభట్టుఁ గావ్యరచ
నావిదుఁ దిక్కన సోమయాజిన
చ్ఛిన్నమహత్త్వసంవిదిత
శేముషి నెఱ్ఱయ ప్రెగ్గడన్ సము
త్పన్న నవప్రబంధరస
భావన నింపుగఁ బ్రార్థనాంజలుల్
మున్నుగ నాత్మలోఁ దలఁతు
మువ్వుర నువ్వురఁ బోలుపుణ్యులన్.

4. పెద్దన-మను చరిత్ర.

వ్యాసరచిత భారతామ్నాయ మాంధ్రభా
షగ నొనర్చి జగతిఁ బొగడుఁ గనిన
నన్నపార్యుఁ దిక్కనను గృతక్రతు శంభు
దాసు నెఱ్ఱసుకవిఁ దలఁతు భక్తి.

పింగళి సూరన - రాఘవపాండవీయము

ఉ. ఏ యెడ నర్థగౌరవసమృద్ధియుః
శబ్దవిశుద్ధియుం దగం
బై యనవద్యతం బరగ సంధ్ర
వచస్స్థితి భారతంబు రా
మాయణమున్ రచించిన
మహాత్ముల నాత్మఁ దలంచెదన్ జగ
ద్గేయుల నన్నపార్యునిఁ
దిక్కసుధీమణి నెఱ్ఱనత్కవిన్.

(నన్నపార్యునిని దిక్కన యెఱ్ఱన భాస్కరార్యునిన్ అనుపాఠము ముద్రితము)

సరి కాదు - ఎఱ్ఱాప్రెగడ రామాయణము రచించె నని తెలియని వారెవరో యీ పాఠము కల్పించియుందురు - వ్రాతప్రతులలో పై పాఠము కలదు.

5. చింతలపూడి యెల్లకవి—రాధికా బ్రహ్మరాజీయము కృత్యవతరణికలో (అముద్రితము).

ఉ. భారతశాస్త్రహారి మొక
భాగము నన్నయభట్టు గూర్చె ము
ఖ్యారమణీయ వాక్యములఁ
దక్కిన భాగము సోమయాజి పెం
పార నొనర్చె రెంటిఁ గల
యన్ శివదాసుఁడు మధ్యనాయక
శ్రీ రచియించె శారద ధ
రింపఁ గవిప్రసుకీర్తి మించఁగన్.

6. శంకరకవి-హరిశ్చంద్రోపాఖ్యానము :

క. విమల కవిత్రయ నిర్మిత
సముచిత రసవత్ ప్రబంధ సాహిత్య కళా
సుమన స్తటి నీ కల్లో
లములం గ్రీడింతు నిష్కలంక ప్రతిభన్.

7. మాదయగారి మల్లన-రాజశేఖరచరిత్ర :

గీ. సగస సంస్కృత పుష్పగుచ్ఛ ప్రభూత
మగు తెనుంగు నుఁజెత్తావి కథలఁగిరల
తరుణపవమానమగు కవిత్రయ విశేష
చతుర వాచానిరూఢి కంజలి యొనర్తు.

8. హరిభట్టు-వరాహపురాణము- (అముద్రితము)

సరసుతాంధ్రవచోగురున్ నన్నపార్యు
నూర్జితమణిరాజి తిక్కనసోమయాజి
మతిసురాచార్యు నెఱ్ఱనామాత్యవర్య
ప్రౌఢిఁ దలఁచెద సాహిత్యగూఢ మెఱయ,

9. తురిమెళ్ల రామన - శేషధర్మములు- (అముద్రితము)

చ. పలుచని నర్మవాక్య రస
భావగుణధ్వని పాకరీతిశ
య్యలకృతి లక్ష్యలక్షణము
లే కవికోటికిఁ దేజిమంబులై
తెలియఁగ భారతార్థములు
తెలుఁగుఁ జేసిన యట్టి యాద్యులన్
దలఁతు త్రిమూర్తి కల్పులగు
నన్నయతిక్కన యెఱ్ఱనార్యులన్.

10. ఏనుగులక్ష్మణకవి-జాహ్నవీమాహాత్మ్యము-

గీ. ఆంధ్రభూమండల బాదరాయణముని ప్ర
ణీత భారతవేదంబు నేర్పలర్పఁ
గృతి యొనర్చిన వైభవోన్నతుల నన్న
యార్యు నెఱ్ఱనకవి దిక్కయజ్వఁ గొలుతు.

11. వక్కలంక వీరభద్రకవి - వాసవదత్తా పరిణయము.

ఉ. భారతసంహితార్థముఁ బ్ర
బంధముగాఁ బటుసంస్కృతాంధ్ర భా
షారచనన్ ఘటించి భువి
సన్నుతిఁ గాంచిన వారి ముగ్గురన్
ధీరుల నామనంబున ను
తింతు సుధీఘను నన్నపార్య వా
గ్సారసగర్భుఁ దిక్కమఖి
చంద్రు మహోన్నతు నెఱ్ఱప్రెగడన్.

12. కొక్కొండ వేంకటరత్నము పంతులు - బిల్వేశ్వరీయము.

గీ. భారతసాక్షరక్రమపదు లగుటనో
భట్టు ప్రెగడ క్రతుకర్త భారతంబు
తెనుఁగు చేసి రటంచు నుతింతు వారి
ప్రణవమున నందు మూఁడు మాత్ర లన

వెంకటరావు : [మ. పుర.

గీ. భారతం బంతయును నాంధ్రభాషఁ గూర్చ
నన్నయకు తిక్కనకు నెఱ్ఱనకును గలిగె
మాధురీసాధురీతి సమంచితాంధ్ర
కవనవిద్యామునిత్రయగౌరవంబు.

వాదోపవాదములు :—

చారిత్రకముగ హరివంశ రచనాకాలము ననుసరించి యారణ్యపర్వ శేష కర్తృత్వము... భారతాంధ్రీకరణములో నెఱ్ఱనకుగల య[illegible] [illegible] తిక్కన సమకాలి [illegible] నిరారిత [illegible]

వాదముల ననుసరించుచునే యున్నారు. కాబట్టి వాని విమర్శనముకూడ నీ సందర్భమునం దావశ్యకమై యున్నది.

ప్రాచీనకాలమునుండి, అనగా క్రీ. శ. 1320-30 ప్రాంతములనుండి నేటివఱకు ననగా క్రీ. శ. 1920 ప్రాంతములవఱకు, అట్టి శతాబ్దులీ విషయమై యే జిజ్ఞాసయు, ననుమానము కలుగలేదు. క్రీ. శ. 1919 లో వీరేశలింగము పంతులుగారు, ఎఱ్ఱన తిక్కనకు వెనుక నేబది సంవత్సరముల వెనుక నున్నాడనునభిప్రాయము వ్యక్తపఱచినందున నీ వాదములు బయలుదేరినవి. ఈ వాదములలోని ముఖ్య విషయములు రెండు. ఎఱ్ఱన యారణ్యపర్వశేష రచన—

1. శిథిలపూరణము కాని స్వతంత్ర రచన కాదు.

2. నన్నయ భారత భాగమును తిక్కన చూడలేదు.

శిథిలపూరణము :—

ఎఱ్ఱన రచన శిథిలపూరణ మనువాదమును మొదట ప్రతిపాదించినవారు కీ. శే. నడకుదుటి వీరరాజు గారు-అరణ్యపర్వమంతయును నన్నయ రచితమేయనియు ఆ కాలమున తాళపత్ర ప్రతులు విశేషముగ లేకపోవుటచే లిఖితములైన యే యొకటి రెండు ప్రతులలోగల నారణ్య పర్వ భాగములు శిథిలములై యుండుననియు, నా శిథిలభాగమును మాత్రమే ఎఱ్ఱన పూరించెననియు, తిక్కన మాగనలు చెప్పినట్లు నన్నయ్య మూడు పర్వములు పూర్తిగ రచించెననియు వారి వాద సారాంశము. (చూ. భారతి సం. సం. 1-సం.4 పుటలు (8-24) (1924) ఆపైని కీ. శే. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రుల వారు నన్నయ రచిత భారత భాగము శిథిలమైనట్లు ప్రవాదమే వాఙ్మయ ప్రపంచమున లేదనియు, అరణ్యపర్వ శేషోన్నయ మాచరించుట యనగా, దాని నుద్ధరించుట. అనగా స్వతంత్రముగా పూర్తిచేయుటే యనియు, నీ వాద మా పాత గజుతీయ మనియు దీర్ఘ వ్యాసము వ్రాసి దీనిని ఖండించిరి—

చూ. భారతి- జూలై ... 17
సం 2. సం. 6. (1...
నవం సం. 7.

ఆ వెనుక కీ. శే. దూసి రామమూర్తిశాస్త్రి గారును బ్రహ్మయ్య శాస్త్రిగారనే యనుసరించుచు వీరరాజు గారి వ్యాసమునకు ఖండనముగా వేఱొక వ్యాసము వ్రాసిరి.

భారతి-సం.4. సం. 5మే 1927 పుటలు 15-17

చివరకు శ్రీ కొండముది నరసింహముగారు ఎఱ్ఱన రచన స్వతంత్రమే కాని శిథిలపూరణము కాదని నిర్వివాదముగా నప్పకవీయమునుండి యొక ఎక్కని యుపపత్తిని చూపి దీనికి స్వస్తి చెప్పిరి.

(చూ. భారతి. 4 సం. 7 సం. 1927 జూలై 12.13 పుటలు)

(అప్పకవీయములో (2-304) అరవర్ణ చక్రోద్ధారము అను శీర్షిక క్రింద నిట్లు వ్రాసియున్నాడు.

'ఎఱ్ఱాప్రగడ తనపని, అరణ్యపర్వశేషము మొదటి పద్యమునకును అక్షరచక్రము చూచుకొన్నందుకు తెలివిడి' అని వ్రాసి ఎఱ్ఱన 'స్ఫురదరుణాంశు' అని ద్విత్వాక్షరముతో ప్రారంభించిన విషయమును సమర్థించినాడు. స్వతంత్ర గ్రంథ రచన చేయ మొదలిడినప్పుడు శ్రీకారముతో ప్రారంభింపవలెను. కాని యిచ్చట గ్రంథాది కాదు. గ్రంథ మధ్య భాగము. అప్పుడు, ఏ అక్షరముతో ప్రారంభించిన, తనకేరి కనుకూలముగ నుండునో, అది అరవర్ణ చక్రోద్ధారణము ననుసరించి చూచికొని గ్రంథ ప్రారంభము చేయవలెను అని ఛందస్సంప్రదాయము. ఎఱ్ఱాప్రగడలోని ఏకాంగమునకు అనుకూలవర్ణములు-స, ఫ-కాబట్టి స్ఫురదరుణాంశు అని ప్రారంభించి యున్నాడు.

దీనితో శిథిలపూరణవాదము సమాప్తమైనది.

నన్నయ రచిత భారత భాగము తిక్కన చూడలేదనువాదము.

ఈ వాదమును భారతాంధ్రీకరణము-ఎఱ్ఱాప్రగడ అను వ్యాసమాలమున శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు తొలుత వ్యక్తపఱచిరి.

(చూ. భారతి. సం. 4 సం. 10 1927 అక్టోబరు 20.33 పుటలు.

దీనినే తమ ఆంధ్ర భారత కవితా విమర్శనమున పొదిగించిరి. వీరిగ తమ సారస్వత వ్యాసములయందు దీనినే యనుసంధించిరి.

...మే నన్నయ రచించిన భారత భాగమును ...పాదించి చూచి చదివి ఎఱ్ఱన మిగిలిన భాగ

ములను పూరించినట్లు తోపదు. 'నన్నయ మూడు కృతులు రచించినాడని విని యాతని యందలి గౌరవముచేత తరువాతి భాగము రచించెను.' తిక్కనాదులు మూడు కృతులన్నప్పుడు వారు విని యున్న దానిని మాత్రము వ్రాసిరి' అని వారి వాద ప్రతిపాదక వాక్యములు.

ఆంధ్ర భారత కవితా విమర్శనమునందీ వ్యాస విషయమునే కాక తిక్కన పట్టులను తిక్కన నన్నయ రచిత భాగము చూడనే లేదను సిద్ధాంతమును ప్రకటన చేసిరి.

ఆరోగ్యపూర్ణ శేష ప్రశంస యోగ్యుండగా నీ గ్రంథమునందలి విషయము లన్నియు నామూలాగ్రముగ ఖండితములైనవి. ఉత్తమ సాహితీ పథికమునకు మార్గదర్శకముగా నుండ వలసిన యీ గ్రంథములోగల భాషా వాఙ్మయ చారిత్రక విపర్యాసములకు, విపరీత విమర్శలకు అంతు లేదు. ఒక మంత్రి భాస్కరుని విషయమై యీ గ్రంథమునగల యీ యుదంతము వినుడు.

'ఇక నన్నయ తిక్కనల మధ్యకాలమున నున్నవారిలో ప్రసిద్ధపురుషుడని చెప్పదగినవాడు మంత్రి భాస్కరుడు. తిక్కనాదు లీతనిని ప్రసిద్ధకవిగా జెప్పినను, రామాయణ కర్తయని చెప్పకపోవుటచే రామాయణ కర్తృత్వమీతనియం దారోపించుట విషయమున భిన్నాభిప్రాయములు గలవు. అయిన నిట్టి ప్రసిద్ధకవియగు వాడు నన్నయ వదలిపెట్టి మధ్యను వదలివేసిన భారతామ్నాయమునే గైకొని తెనిగింపక, యుద్ధానిని తనమనుమనికి వదలి వేయదలచి, వాడువలె దాను రామాయణమును చేపట్టుటకు కారణమేమై యుండును? రాజరాజు గతించుటచే నన్నయ భారతమును రచించెనను ప్రసిద్ధియే కాని యాతని గ్రంథమునకు దేశమున ప్రచారము లేక యుండెడి వచ్చును. కావున నాంధ్రీకృత భారతమును నీతడు చూచియుండక పోవచ్చును. అంతే కాక మంత్రి భాస్కరుని కుమారుడగు తిక్కభూపాలుడు వైష్ణవమతావలంబకుడై పాకనాడు కమ్మనాడు మొదలగు దేశములలో వైష్ణవమత వ్యాప్తికి దోడ్పడుచు కాంచీపురము వరద రాజస్వామియందత్యంతభక్తి గలవాడై యనేక విష్ణ్వాలయములను నెలకొల్పినట్లు తెలియుచుండుటచే తండ్రియగు మంత్రి భాస్కరుడును కొంతవఱకు వైష్ణవమతాభిమానము కలవాడై యుండెనని తలంపదగును. ఆ కారణముచే నీతడు వైదికమతవ్యాప్తికి దోడ్పడుచు భారతమును విడిచి వైష్ణవమతోద్బోధకమగు రామాయణమును నాంధ్రీకరింప దొడంగి యుండును. తిక్కభూపాలుడైనను వైష్ణవమతమునందభిమానము కలవాడై యున్నను తిక్కన మతమునందు ద్వేషబుద్ధి లేక పరమత సహనము కలవాడై యుండెను. కవి తిక్కన యన్ననో, హరిహరులకు భేదమే లేదని తలంచుటచే సద్వృత్తిభావము కలవాడై మగల నన్నయ భారతమును చేపట్టి తెనిగింప దొరకొనెను. దేశమున నూతనమతకర్తలు బయలుదేరి నూతన మతములను వ్యాపింపజేయుచున్న కాలమున వారి బోధనలచే నాకర్షింపబడినవారిలో, నొక్క కుటుంబముననే కొందఱికొక మతమందును, మఱికొందఱికి మఱియొక మతమునందును ప్రీతి విశేషమై యుండవచ్చును. కావుననే మంత్రి భాస్కరుడును, తిక్కభూపాలుడును వైష్ణవమతమునందభిమానము గలవారై యుండ తిక్కనసోమయాజి ప్రాచీనంబగు వైదికమతమందే తాత్పర్యము గలవాడై యున్నచో నాకాలమున నది యొక వింత కాదు. ఇట్లు భారతము పూర్తికాకుండ రామాయణాంధ్రీకరణము ప్రారంభింపబడుటకు దేశస్థితి మతభేదములునే కారణములుగా గ్రహింపదగి యున్నవి." పుటలు ౧౧౦-౧౧౧.

రాజరాజు గతించిన వెనుక నన్నయ భారతమునకు ప్రచారము లేదను వాక్యము నసంబద్ధము, అప్రామాణికము - అది ఈ తరువాత ఋజువు చేయబడును. ప్రస్తుతవిషయము - 'మంత్రి భాస్కరుని కుమారుడగు తిక్కభూపాలుడు వైష్ణవమతావలంబకుడై పాకనాడు కమ్మనాడు మొదలగు దేశములలో వైష్ణవమతవ్యాప్తికి దోడ్పడుచు కాంచీపురము వరదరాజస్వామియం దత్యంతభక్తి గలవాడై యనేక విష్ణ్వాలయములు నెలకొల్పినట్లు తెలియుచుండుటచే తండ్రియగు మంత్రి భాస్కరుడు కొంతవఱకు వైష్ణవమతాభిమానము కలిగియుండెనని తె[illegible]
[illegible]

తిక్కభూపాలుడు కుమారుడట ! మంత్రి భాస్కరునికి తిక్కభూపాలుడు కొమారుడా కాదా యన్నప్రశ్న యటుంచి, అతనికా పేరు గల కొమారుడున్నాడా యని చూచిన యాతని కా పేరుతో కొమారుడే లేడు !— తిక్కనయే విరాటపర్వావతారిక యందు-

'మజ్జనకుండు సమ్యాన్వయగౌతమ గోత్ర
మహితుండు భాస్కరమంత్రితనయుం
డన్నమాంబాపతి యనఘులు కేతన
మల్లన సిద్ధనామాత్యవరుల
కూరిమి తమ్ముండు గుంటూరి విభుడు కొ
మ్మన దండనాథుండు మధురకీర్తి'

అని తన పెద తండ్రులు కేతన, మల్లన, సిద్ధనలనియు వారి తమ్ముడు తన జనకుడు కొమ్మన యనియు స్పష్టముగా చెప్పియున్నాడు. అంతకు మున్ను కేతన దశకుమారచరిత్ర కృతిపతి వంశవర్ణనలో కూడ నీ విషయమునే చెప్పినాడు దీనినిబట్టి మంత్రి భాస్కరునికి తిక్కభూపాలుడు కుమారుడని వ్రాసినమాట నీళ్లమూట యైనదిగదా! అనగా విరాటపర్వావతారిక యైన వీరు సరిగా పరిశీలింపలేదనుట తెల్లము. మనుమసిద్ధి తండ్రియైన తిక్కభూపాలుని, మంత్రి భాస్కరుని తనయునిగా భావించి,యిట్టి భ్రమ ప్రమాదములకు లోనై ఇట్లొక్కొక్కటి తీసికొని విమర్శించిన గ్రంథవిస్తరమగును. * ఇట్టివే కాక పూర్వాపరవిరోధములు-అపసిద్ధాంతములు - ఒక్కపుటలోనే గలవు.

'కేతన దశకుమారచరిత్రమున నన్నయను స్మరింపనైన లేదు. ఎఱ్ఱాప్రెగడకు కొంచెము ముందుకాలమువాడగు విన్నకోట పెద్దనకూడ తెలుగు కవిత్వమన్న చెవిబెట్టలేరని చెప్పుటనుబట్టి రాజమహేంద్రవర పండితులు నన్నయ గ్రంథమును వ్యాప్తిలోనికి రాకుండ జేసిరేమో అను సందేహమున కవకాశము లేపోలేదు.' (పుట 153)

అపుటలోనే 'తిక్కన స[illegible]చంద్రికా కొంచెము తరువాతి వారిను [illegible] టీకన్." మంచన, మారినలు నన్నయభా[illegible] "ధంబుగదే [illegible]న్నారు.' [illegible] స్కరలో [illegible] వచన [illegible]మే

* వీరి సారస్వత [illegible]
సవ [illegible]

విన్నకోట పెద్దన ఎఱ్ఱాప్రెగడకంటె ముందువాడుకాడు. ఈతడు క్రీ. శ. 1402-1407 ప్రాంతములవాడని శాసన ప్రమాణపూర్వకముగ నీ గ్రంథ ప్రకటనకు ముందొక సంవత్సరము క్రిందటనే నిర్ణీతమైనది. అగి యట్లుండుడు. పై వాక్యములోని 'తిక్కన సమకాలికులును, కొంచెము తరువాతి వారును' అన్నమాట, కేతనకు కూడ నన్వయించునా ?

మచ్చునకు కొన్ని చూపితిని గాని గ్రంథమాద్యంతము నిట్టిరీతినే యున్నది. ఇక నన్నయభారతమును తిక్కన చూడలేదను వీరి వాద మెంత యసమంజసమో చూపుచున్నారు.

నన్నయ రచిత భారత భాగము తిక్కన గాని, ఎఱ్ఱన గాని చూడలేదని గదా వీరివాదము. అది పరిశీలింతము. వీరి యభిప్రాయానుసారము కేతన తిక్కన సమకాలికుఁడే కదా. కేతన నాటికి నన్నయ భారత భాగము ప్రచారములోనున్నదని చూపినచో, నప్పుడు తిక్కన కాలమున నన్నయ భారతము ప్రచారములో నున్నదని చెప్పుట చర్విత చర్వణము-నన్నయ భారత భాగమును, నన్నెచోడుడు, పాల్కురికి సోమనాథుడు చూచినట్లుగా [illegible] ములు, పద్యముల యెత్తుగడ[illegible] గాథ, చున్నవి - చూ. కుమారసంభ[illegible] చంద్రశేఖ సారములు. వివరణములు వేరొకచో దన్పెడిని కంటె నగును. ప్రస్తుతము కేతన, నన్నయ తెలుగు నెత్తెంగను దుండుటను గీర్వాణగోరోతువోలె."

కేతన తెలుగును "గోరోతు"వ విశేషణకోటి [illegible] విలుగు దగు వలిపచెంగావికి ప్రతిబింబముగ సంధ్యారాగ ముపమేయవిశేషణ ముపాత్తము. [illegible] ని గుబ్బకు ప్రతిబింబము వాకొనలేదు. కాన ఉపమాన ధర్మాధిక్యము దోషము.

"సాంధ్యరాగాక్త శిఖరిపై చంద్రరేఖ-"

అని సవరించిన, దోషము నిరస్తము.

ధర్మ న్యూనతకు ఉనికే :—

"వలిపచెంగావి పైటలోపలఁ దెలుగు
క్రొత్తమగనాలిగుబ్బ గోరోత్తు చూడ
సాంధ్యరాగంబులోపలి చంద్రరేఖ
కరణి మనమున కానంద కంద మయ్యె."

[illegible]మార్చిన ఉదాహరణ మగును,

శృంగాటకము :

ఆంధ్రకవిసప్తశతి

—:o:—

తెలుఁగు కవుల జీవితవృత్తాంతములను పుస్తక రూపమున వెలువరించు యత్నము గత శతాబ్దమునుండి నేఁటివఱకు జరుగుచునే యున్నది. శ్రీ కావలి వెంకటరామస్వామిగారి Biographical Sketches of Deccan Poets, శ్రీ గురజాడ శ్రీరామమూర్తి పంతులుగారి కవిజీవితములు, శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారి ఆంధ్రకవుల చరిత్రము, శ్రీ వంగూరి సుబ్బారావుగారి శతకకవుల చరిత్ర యనునవి చాలకాలముగాఁ దెలుఁగువారికిఁ బరిచితములై ప్రచారము నందియున్నవి. కాని వానిలోఁ గాల నిర్ణయాది కవిజీవితవృత్తాంతములు చారిత్రకాధారములతోఁ బ్రామాణికముగా నిరూపించుచుండుటచేతను — శతకకవుల చరిత్ర ప్రామాణికమే యయ్యును శతకములను రచించిన కవుల జీవితములను మాత్రమే తెలుపునది యగుటను శ్రీ వీరేశలింగము పంతులుగారి ఆంధ్రకవుల చరిత్రము పండితజనాదరపాత్రమై ప్రసిద్ధి చెంది యుండినది.

కాని యిటీవల తెలుఁగుకవుల జీవితములను గూర్చియు, వారు రచించిన గ్రంథములను గూర్చియు ననేక నూతన విషయములు తెలియవచ్చినవి. ప్రబంధ రత్నావళి వెలువడినది. పత్రికలలో వ్యాసముల రూపమునను, గ్రంథ

...కులు చెప్పవచ్చును. భాషాభూషణములోనే, సమాసములను గూర్చి చెప్పునప్పుడు -

వాఁడిమయూఖము లనఁగా
వేఁడిపయోధర లనఁగ వింజామర నా
మూఁడస్త్రంబు లనంగాఁ
బోఁడిమి కలకంఠి నామములఁ బోలి తగున్.

అని లక్షణముల నిచ్చియున్నాడు - పైవానిలో ...లు, కలకంఠుఁడు - నిర్వా... ...భట్టరచిత భారత భాగము

...యూఖములు - అనునది కమని కథ ...ము తృతీయాశ్వాసము.

... మయూఖముల్ ... గలు

అని ...

వ్యాప్తిలో నుండియుండవలెను. కేతన కాలమునాటి కన్నప్పుడు తిక్కన దానిని చూడనే లేదనుట యెట్టిదో చదువరు లూహింపవచ్చును. తిక్కనయే నన్నయ భారత భాగమును చదివినట్లుగా తిక్కన రచనలనుండియే చూపవచ్చును. ఒక్కయుదాహరణము చూపుచున్నాను.

ఆదిపర్వము కచుని కథలో (3-108)
మానుగ వచ్చితి నీకును
భానునిభా! శిష్యవృత్తిఁ బని సేయంగన్.

అను పద్యములోని పై పాదములు.

మానితగతి నీకును నగు
భానునిభా! నీ యశంబు బరగును నీకున్.

అని ఆనుశాసనికపర్వము 3-82 లో గలదు.

ఇక అరణ్యపర్వములో ఎఱ్ఱన నన్నయభట్టు ...రి పూరించిన భాగమునుండి తిక్కన యను... ...ములు చాలగా చూపవచ్చును - పై ...లన్నియు, తిక్కన నన్నయ ... చూచి చక్కగా విమర్శించి, ...ధ్రకవిత్వ విశారదుండు, విద్యా... ...ను నభిప్రాయము వెలిబుచ్చె... ...రణ్యపర్వ శేషభాగ... ...ముననె యుండే... నేర్పడుచున...

పీఠికలమూలముననుకవిజీవితములకు సంబంధించిన విషయము లెన్నో ప్రకటింపబడినవి. చెన్నపురి, కాకినాడ, తంజావూరుపుస్తకశాలలలోని గ్రంథములవలన నెన్నో నూతన విషయము లెఱుకపడినవి. ఇవి యెల్లఁ గ్రోడీకరించి సమగ్రముగా నాంధ్రకవుల చరిత్రమును దిరిగి సంతరింపఁజేయు తలంపుతో శ్రీ చాగంటి శేషయ్యగారు 'ఆంధ్ర కవితరంగిణి'ని దొడఁగినారు. తరువాత మదరాసు విశ్వవిద్యాలయములో శ్రీ నిడుదవోలు వెంకటరావుగారు తెనుఁగు కవుల చరిత్రము, దక్షిణదేశీయాంధ్ర వాఙ్మయము అను గ్రంథములను వెలువరించిరి. శ్రీ వేదము వెంకటకృష్ణశర్మగారు 'శతక వాఙ్మయ సర్వస్వము'ను రచించిరి. శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారి 'ఆంధ్ర రచయితలు' అను గ్రంథము వెలువడినది. శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారు 'తంజావూరు మధుర ఆంధ్రవాఙ్మయ చరిత్రము'ను బ్రకటించిరి. ఇటీవల వెలువడిన యీ గ్రంథములలోఁ గొన్ని యసమగ్రములు-మఱికొన్ని పరిమితావధికములు. ఇట్టి స్థితిలో సమగ్రము, సంగ్రహము నయిన కవి చరిత్ర గ్రంథ మొకటి మిక్కిలి యావశ్యకమై యుండినది. ఈ యావశ్యకమును గుర్తించి 'ఆంధ్ర కవిసప్తశతి' యను గ్రంథమును కూర్చుట మూలమున శ్రీ బులుసు వెంకటరమణయ్యగా రాంధ్ర మహాజనుల కృతజ్ఞతకు శాశ్వతముగఁ బాత్రు లగుచున్నారు.

ఆంధ్ర కవిసప్తశతి యేడువందలమంది యాంధ్రకవుల చరిత్రములను సంగ్రహముగా వివరించు గ్రంథము. క్రీస్తుశకము పదునొండవ శతాబ్ద ప్రారంభమునుండి పందొమ్మి[illegible] ... ద్ధాంతమువఱకుఁ గలకవులకు సం... ముఖ్య విషయములుమాత్ర మిఁ... బడినవి. ఇదివఱకు వెలువడిన కవి... లలో నెక్కువభాగమును కాల... స్థల వివాదము, కర్తృత్వ వివా... వంశ వృత్తాంతములు నాక్రమిం... ధించిన వాదోపవాద... ములు మొదలగువాని... వి. సామాన్యజనుల... సవసించినప్పుడు...

రామయ్యగారు చెప్పినట్లు - వివాద విషయములుమాత్రము గట్టి సిద్ధాంతములు లేక యట్లే నిలిచి యుండినవి. ఇట్టిచో నా చర్చల వలన సామాన్యపాఠకుని కెట్టి ప్రయోజనమును లేకపోఁగా నాతని యుత్సాహము చచ్చి యుపేక్షాభావ మొకటి యేర్పడు ప్రమాదము కూడ సంభవించుచుండినది. శ్రీ బులుసు వెంకటరమణయ్యగా రిం దట్టి వాదప్రతివాదముల జోలికిఁ బోక యా వాదముల సారాంశమును మాత్ర మొకటి రెండు వాక్యములలోఁ జెప్పి యాయా వాదస్వరూపముల నెఱుకపఱిచిరి. దీని మూలమునఁ బయిని పేర్కొనిన పెద్దగ్రంథముల వలనఁ గలుగుప్రయోజన మింతింతనక యిం గా నీసంగ్రహగ్రంథమువలననే కలుగుచున్నది.

ఇంతకుమునుపు వెలువడిన కవిచరిత్ర గ్రంథములకును, నీ 'యాంధ్ర కవిసప్తశతి'కని ప్రధానమైనభేద మొకటి కలదు. అవి యెల్లఁ గాలక్రమము ననుసరించి రచింపఁబడిన కవిచరిత్రములు. ఇం దట్లు కాక యకారాదిక్రమమునఁ గవుల చరిత్రలు కూర్పఁబడినవి. దీని మూలమున నాయా కవులు వెలసిన కాలమునుగూర్చి స్పష్టమైన పరిజ్ఞానము లేని సామాన్యపాఠకులు కూడ నిందుఁ దమకు వలసిన కవిచరిత్రమును జూచి చదువుకొనవచ్చును. కవి యేకాలము వాఁడని, యాతని గూర్చిన చరిత్ర మేకవిచరిత్రగ్రంథ... సే సంపుటములో నుండునని ... లేదు. గ్రంథము చివర నా... దిన గ్రంథముల పట్టికను గూడ... చేతఁ గవినామము తెలి... మును... చరిత్ర... వీలగు... ...

చేర్చిరి. ఆయా సందర్భములందుఁ దమ వ్రాఁతల కాకరము లగుగ్రంథములను - రచయితలను గూడఁ జేర్కొనుట మూలమున నీగ్రంథమునకుఁ బ్రామాణికత చేకూరినది.

కేవలము పద్యకావ్యములను రచించిన కవుల చరిత్రలు మాత్రమే కాక యక్షగాన వచన పదకర్తల చరిత్రములుకూడ నిందుఁ జేర్పఁబడియుండుట గమనార్హము. కానిసుప్రసిద్ధ పదకర్తలగు సారంగపాణి, సభాపతయ్య, వంగలసీనయ్య, మునిపల్లె సుబ్రహ్మణ్యకవి మొదలగు కొందఱి చరిత్రము లీగ్రంథమున నెక్కలేదు. గ్రంథములో నక్కడక్కడఁ గొన్ని స్ఖాలిత్యములును దొరలినవి.

కృష్ణమాచార్యులనుగూర్చి వ్రాయుచు 'ఈతనిని శ్రీసంకీర్తనాచార్యుఁడగు తాళ్ళపాక - అన్నమాచార్యులును ప్రస్తుతించెను' అని వ్రాసిరి. కృష్ణమాచార్యుల నన్నమయ్య ప్రస్తుతింప లేదు. ఆయన మనుమఁడగు తాళ్ళపాక చినతిరువెంగళనాథుఁడు తన 'సంకీర్తన లక్షణము'లో 'ధరఁ గృష్ణాచార్యాదిక పరికల్పితపదము' ఇత్యాదిగాఁ గల పద్యములో నాతనిఁ బ్రస్తుతించినట్లు తెలియుచున్నది.

జగ్గకవి ప్రబంధరత్నాకరములో నుదాహరింపఁబడిన 'నవగ్రహస్తోత్రము' లోని పద్యము ...చిన గౌరనకవి హరిశ్చంద్రద్విపదను, ...ను రచించిన గౌరన మంత్రి ...లనుటకుఁ బ్రమాణములు కాన...

...మును గొండగూర్చుఁడు తాళ్ళ...
...ఋషులకు. శకుం...
అని ...నదేవ...
...యుఁ

రించిన ట్లున్నది' అని వ్రాసిరి. అతనికి బహూకరింపఁబడిన గ్రామము 'నవఖండవాడ'. కాని అఖండవాడ కాదు.

కోదూరి వల్లభసూరి రచిత మయిన లీలావతీ గణితము అముద్రిత మని వ్రాసిరి. అది 'పరిశోధన' లోనే యిటీవల ముద్రింపఁబడినది.

ఋగ్వేదకవి - వెంకటాచలకవి జయదేవకవి అష్టపదులను గూడ నాంధ్రీకరించెను. చూ. ఆంధ్రాష్టపదులు అను నావ్యాసము.

గ్రంథముయొక్క ప్రామాణికత యోగ్యతలతోఁ బోల్చి చూచినపు డీ దోసము లొక లెక్కలోనికి రావు. శ్రీ వెంకటరమణయ్యగారు తమ మలి ముద్రణములో వీని నెల్ల సవరించుకొనఁగలరు.

తెలుఁగుజాతి చిరకాలముగా వాంఛించుచుండిన యాంధ్రరాష్ట్రము తెలంగాణమును గూడఁ గూడఁగట్టుకొని 'మహాంధ్రము'గా రూపొంది రాజకీయముగా 'సమగ్రత'ను సంతరించుకొనుచున్న యీ శుభతరుణములో— ఆంధ్రభాషకు ఒక సమగ్రనిఘంటువు, ఒక సమగ్ర వాఙ్మయచరిత్రము అనునవి నేఁటికిని తీరనికోరికలుగానే నిలిచిపోయియున్న సమయములో సమగ్ర మయిన యాంధ్రకవి చరిత్రమయినను నేఁటికి-సంగ్రహమే కావచ్చును - లభించినందులకు మన మెక్కలి సంతోషింపవలసియున్నది. ఇది సామాన్య మగుపరిశ్రమము కాదు. కష్టనష్టముల కోర్చి యయినను నీ కవిచరిత్రగ్రంథము రచించిన శ్రీ బులుసు వెంకటరమణయ్యగారి కాంధ్రవిద్వల్లోకము ఋణపడియున్నది. ప్రతిపుస్తక భాండాగారమును ...రింపఁదగిన యుత్తమగ్రంథ మిది. విద్యార్థు... అని ... విద్వాంసులకును గూడ సమముగా ...

...ఇక ఆరు... గల సద్గ్రంథము. డబుల్ క్రౌను ...పూరించుచుమించు 360 పుటలు గలిగి ...ములు ముద్రింపఁబడిన యీ గ్రంథము ... రూపాయలు. దొరకుచోటు— ...గరాచారి వీథి, తిరువల్లిక్కేణి,

—కోదండరామయ్య

...మున

నేర్పడు.

ఇతిహాసం :

లలితవిస్తరము

శ్రీ బులుసు వేంకటరమణయ్యగారు,

తిరుమల రామచంద్ర

—:o:—

ఓ భిక్షులారా! బోధిసత్త్వుఁ డిట్లు ధర్మకాల సంచోదితుఁడై మహావిమానమునుండి నిష్క్రమించి ధర్మోచ్ఛ్రయ మను మహాభవనమును ప్రవేశించి, సుధర్మ సింహాసనమునందాసీనుఁడయి తుషితదేవతలకు ధర్మోపదేశము చేయుచుండెను. సమయాన సంప్రసితులును, బోధిసత్త్వుని సభాగులు నగు దేవపుత్రులును, దశదిశలనుండి వచ్చిన బోధిసత్త్వులును, బోధిసత్త్వుని సభాగచరితులగు దేవపుత్రులును ఆ ప్రాసాదము నే యెక్కి తమ కర్మములగు సింహాసనములపయిఁ గూర్చుండిరి. అపగతాప్సరోగణములును, అపగత ప్రాకృత దేవపుత్రులును, సమానాధ్యాశయ పరివారములును అష్టషష్టి కోటి సహస్రపరివారములు సేవించుచుండిరి.

ఓ భిక్షులారా! పండ్రెండు వత్సరములకు బోధిసత్త్వుఁడు తల్లి గర్భమున ప్రవేశించును. శుద్ధావాసకాయికులగు దేవపుత్రులు జంబుద్వీపమునకు వచ్చి, తమ స్వరూపమును క[illegible] పుచ్చి, బ్రాహ్మణవేషములు వేసికొని బ్రా[illegible] ణులకు వేదాధ్యాపనము చేయుచుండిరి. మున ప్రవేశించిన శిశువు ముప్పదిరెండు పురుషలక్షణములు కల్గియు [illegible]ను. మహ లక్షణ లక్షితుఁడగు [illegible] పద్ధతులు; మూఁడవ పద్ధతిలే[illegible] మున నివసించినచో రాజై, [illegible] రంగ బలములతోఁగూడి, [illegible] కుఁడై, ధర్మరాజయి, సప్తర[illegible] యుండును. ఆ సప్తరత్నము[illegible] హస్తిరత్నము, అశ్వరత్నము మణిరత్నము, గ[illegible] రత్నము - అను

౨. చక్రవర్తియ[illegible] సవ[illegible] కుఁడు[illegible]

స్నానమాచరించి, ఉపవసింపవలెను. ప్రాసాదోపరిభాగమునకుఁ బోయి స్త్రీజనపరివృతుఁడై యుండఁగా తూర్పుదిక్కున చక్రరత్నము ప్రాదుర్భవించును. సహస్రారమయి, నేమితోను నాభితోను కూడి, సువర్ణ వర్ణకర్మాలంకృతమై దివ్యమయిన ఆ చక్రరత్నము - క్షత్రియుఁడును, మూర్ధాభిషిక్తుఁడునగు రాజు - అంతఃపురము నంతటను చూడఁగా - లభించు[illegible]

ఇట్టి చక్రరత్నము సంపాదించిన రాజు వర్తి[illegible]గునని నేను వింటిని.

రత్నవి[illegible] పొందినచో

చక్ర[illegible]

యుఁ[illegible]

ఉత్త[illegible]

మంటి[illegible]

గ[illegible]

మును, రమణీయమును, ఆకీర్ణ బహుజనమనుష్య మును, ప్రభువు జయించి, స్వకీయముగాఁ జేసి కొన్నంగున అనుప్రాప్తమైనదియగు నగు నీరాజ్య మును గ్రహించుమనుగాక!” అని ప్రార్థింతురు.

ఇట్లు పల్కఁగా క్షత్రియుఁడును మూర్ధాభిషిక్తుఁడును గతుకుఁడునగు రాజు తూర్పుదిక్కునున్న రాజులను గూర్చియు, మండలులను గూర్చియు నిట్లు పలుకును. –

“మీరందఱును మీమీ రాజ్యములను ధర్మముగా పరిపాలింపుఁడు. ప్రాణులకు బాధ కలిగింపకుఁడు. అదత్తములను గ్రహింపకుఁడు. కోరరాని కోరికలను కోరకుఁడు. అసత్యమును పలుకకుఁడు. నేను జయించిన రాజ్యమున అన్యాయధర్మముండరాదు. అధర్మమున ఇష్టము వ్రాసిన [illegible] ర్తింపుఁడు.”

తింప లేదు. ఆ [illegible]

చినతిరువెంగళనాథుఁడు [illegible]యుఁ 'సంకీర్ణరాభి లక్షణము'లో 'ధరఁ గృష్ణామాత్యాదిక జయిం కల్పితపదము' ఇత్యాదిగాఁ గల పద్యము [illegible] ంచి, నాతనిఁ బ్రస్తుతించినట్లు తెలియుచున్నది. పిదప

జగ్గకవి ప్రబంధగ్రాన్థకమునాలో నుతురంగ రింపఁబడిన 'నవగ్రహస్తోత్రము' లోని పద్యమయి [illegible]ంచిన గోరంకవి హరిశ్చంద్రద్విపదను,[illegible] మును రచించిన గోరన మంత్రి లనుటకుఁ బ్రమాణములు కాన

[illegible]

[illegible] కొండయగారుఁడు[illegible] [illegible]ఖముల[illegible]. శకం అని న రేవ [illegible]

డును. క్షత్రియుఁడును, మూర్ధాభిషిక్తుఁడు నగు రాజు హస్తి రత్నమును పొందును. సూర్యోదయ సమయమున ఆ హస్తిరత్నము నధిరోహించి సముద్రపరిఖయగు నీ భూమినంత టిని సముద్రపర్యంతము తిరిగి రాజు రాజధా నికి మరలివచ్చి ప్రకాసనమున నిష్టముకలవాఁ డయి పరిపాలించును. చక్రవర్తియగు రాజెట్టి హస్తిరత్నముతో సమన్వాగతుఁ డగును.

చక్రవర్తియగు రాజెట్టి అశ్వరత్నముతో సమన్వాగతుఁడగును? క్షత్రియుఁడును, మూర్ధాభిషిక్తుఁడు నగు రాజునకు వెనుకటి వలెనే అశ్వరత్నము సముద్భూతమగును. సర్వ నీలము, కృష్ణశిరస్కము, ముంజకేశము, అద్భుత వదనము, స్వర్ణధ్వజముకలది, స్వర్ణాలంకా రముకలది, హేమజాల పరిచ్ఛిన్నము, ఋద్ధి మంతము, ఆకాశమునఁ బోవునది, వికుర్వణా ధర్మియునగు నయ్యది వాలాహకమను పేరిటి అశ్వరత్నము. క్షత్రియుఁడును, మూర్ధాభిషి క్తుఁడు నగు రాజా యశ్వరత్నమును పొందును. సూర్యోదయ సమయమునందా యశ్వరత్నము నధిరోహించి, సముద్రపరిఖయగు నీ భూమి నంతటిని, సముద్రపర్యంతము పరిభ్రమించి, రాజు రాజధానికి మరలివచ్చి ప్రకాసనమున నిష్టముకలవాఁడై పాలించును. చక్రవర్తియగు రాజెట్టి యశ్వరత్నముతో సమన్వాగతుఁ డగును.

చక్రవర్తియగు రాజెట్టి మణిరత్నముతో సమన్వాగతుఁడగును? క్షత్రియుఁడును, మూర్ధాభిషిక్తుఁడు నగు రాజునకు మునుపటి యట్లనే మణిరత్నము లభించును. శుద్ధనీలవైడూ ర్య[illegible]యు, సుపరికర్మకృతమునగు నా [illegible] అని [illegible]

విద్యాశ్రీచే అంతఃపురమంతయు

ఇక ఆ[illegible] క్షత్రియుఁడును, మూర్ధాభి [illegible] పూరించు[illegible] మణిరత్నమును పొందును.

[illegible]ములు [illegible]పరమగు అరరాత్రమున రా జా [illegible] ధ్వజాగ్రమునఁ గూర్చి సుభూమి [illegible] ఉద్యానవనమునకు బయలు వెడ [illegible]ణిరత్న పు కాంతివలన అంతః [illegible]ను —[illegible] జననికాయము –

[illegible]రియును. ఆ [illegible]

[illegible]మున దానికాంతివల[illegible]

[illegible] నేర్ప[illegible] [illegible]తిక[illegible]

తురు. అంగదులు తెరువఁబడఁగలవు. క్షత్రియుఁడును, మూర్ధాభిషిక్తుఁడునగు రాజట్టి మణిరత్నముతో సమన్వాగతుఁడగును.

చక్రవర్తియగు రాజెట్టి స్త్రీరత్నముతో సమన్వాగతుఁ డగును? క్షత్రియుఁడును, మూర్ధాభిషిక్తుఁడు నగు రాజునకు ముందువలెనే స్త్రీరత్నము లభించును. ఆ స్త్రీరత్నమును రూపవతియు, క్షత్రియయు, నాతి దీర్ఘయు, నాతి హ్రస్వయు, నాతి స్థూలయు, నాతి కృశయు, నాతి శ్వేతయు, నాతి కృష్ణయు, అభిరూపయు, ప్రసాదాభిముఖియు, దర్శనీయయు నయి యుండును. ఆమెయొక్క సర్వ రోమకూపములనుండియు చందనగంధమును, ముఖమునుండి యుత్పలగంధమును ప్రసరించుచుండును. ఆమె సుఖ సంస్పర్శము కలది. శీతకాలమున నామె గాత్ర సంస్పర్శము లుష్ణములై యుండును; ఉష్ణకాలమున శీతలములై యుండును. ఆమె చక్రవర్తియగు రాజును విడిచి వేరొకనిని మనస్సునందును ప్రేమను చూపదు; ఇక శరీరమున ననురాగమును చూపదని చెప్పనేల? చక్రవర్తియగు రాజట్టి స్త్రీరత్నముతో సమన్వాగతుఁ డగును.

చక్రవర్తియైన రాజెట్టి గృహపతిరత్నముతో సమన్వాగతుఁ డగును? క్షత్రియుఁడును, మూర్ధాభిషిక్తుఁడు... రాజు... పూర్వమువలెనే గృహ... చును. పండితుఁడును, ... వియునగు గృహపతి ... కలిగియుండును. ఆ ది... మికములగు నిధులను, ... లను చూచును. అపా... చక్రవర్తియగు రాజు ధన... చక్రవర్తియగు రాజట్టి ... సమన్వాగతుఁ డగును.

చక్రవర్తియగు రా... ముతో సమన్వాగత... డును, మూర్ధాభిషి... కటివలెనే ... అతఁడు ... వియ... ము...

...నాయకరత్నముతో సమన్వాగతుఁ డగును. ఇట్లీ సప్తరత్నములతో రాజు సమన్వాగతుఁ డగును. ఇతని పుత్రులు వేయిమందియును శూరులు, వీరులు, వరాంగరూపులు, పరసైన్య మర్దకులు నగుదురు. అట్టి రాజు సాగరపర్యంతము కల యీ మహాపృథివి నంతటిని విరోధులు లేకుండఁ జేసి, శస్త్రప్రయోగము లేకుండఁగనే స్వాధీనము చేసికొని పాలించును.

ఆ శిశువు గృహమునువీడి సన్యసించిన యెడల వీతరాగుఁడై, నేతయై, అనన్యదేవుఁడై, దేవతలకును, మనుష్యులకును శాసకుఁ డగును. అట్లే ఇతరులగు దేవపుత్రులును జంబుద్వీపమునకువచ్చి బుద్ధులకు శిష్యులగుదురు. బోధిసత్త్వుఁడు తల్లి గర్భమున పండ్రెండు నెలలు నివసించును.

ఓ భిక్షువులారా! ఆ సమయమున మహానగరము... మగు రా... ...రాంగణాల ... పర్వత... ...ంగుఁడన... బుద్ధుఁడు... మును ని... సని...

ఓ భిక్షులారా! తుషితవరభవనస్థితుఁడగు బోధిసత్త్వుఁడు నాలుగు మహావిలోకితములను విలోకించెను. ఆ నాలుగు నేవి? అవి :— కాల విలోకితము, ద్వీపవిలోకితము, దేశవిలోకితము, కులవిలోకితము—అనునవి.

ఓ భిక్షులారా! ఏకారణమున బోధిసత్త్వుఁడు కాలవిలోకితమును విలోకించెను? ఆది ప్రవృత్తమగు లోకమున సత్త్వ సంవర్తనీ కాల సమయమున బోధిసత్త్వుఁడు తల్లి యొక్క కుక్షియందు ప్రవేశించెను. అందువలన వ్యక్తమగు లోకము సుస్థితమయి యుండెను. జాతి, జరా, వ్యాధి, మరణముల తత్త్వము తెలిసికొనఁబడెను. ఆ కాలమున బోధిసత్త్వుఁడు మాతృగర్భమునఁ బ్రవేశించెను.

ఏకారణమున బోధిసత్త్వుఁడు ద్వీపవిలోకితము విలోకించెను? బో[illegible] అత్యంత [illegible] అధర్మమున [illegible] గాని, [illegible] వ్రాసిరి. కృష్ణ [illegible]డు." [illegible] తింప లేదు. ఆ[illegible] [illegible]పము చినతిరువెంగళనాథుఁ(డి)యుఁ 'సంస్థా[illegible] లక్షణము'లో 'ధరఁ గృష్ణాచార్యాదిక జయిం కల్పితపదము' ఇత్యాదిగాఁ గల పద్యము[illegible] ంచి, నాతనిఁ బ్రస్తుతించినట్లు తెలియు చున్నది. పిదప జగ్గకవి ప్రబంధరత్నాకరములో నుదురంగ రింపఁబడిన 'నవగ్రహస్తోత్రము' లోని పద్యము [illegible] గౌరనకవి హరిశ్చంద్రద్విపదను [illegible]ును రచించిన గౌరన మంత్రి లనుటకుఁ బ్రమాణములు కాన [illegible] [illegible]గొండయా[illegible] [illegible]ఖముల[illegible]. శకుం అగ్ని [illegible] దేవ [illegible]

ఇట్లవలోకించి యూరక యుండెను. ఓ భిక్షులారా! దేవపుత్రులు బోధిసత్త్వుని విషయమయి పరస్పరము ప్రశ్నించుకొనసాగిరి. బోధిసత్త్వుఁ డే కులరత్నమున ఎట్టిరూపము గల తల్లియందు జనించునని వారి ప్రశ్న. వైదేహీ కులము మగధ జనపదములందు సమృద్ధమయి, స్ఫీతమయి, క్షేమముకలిగి, సుభిక్షమై యున్న దనియు, అదియే బోధిసత్త్వుఁ డవతరించుటకు దగినదనియు కొందఱు పలికిరి. అయ్యది మాతృశుద్ధమును, పితృశుద్ధమును కాదనియు, చంచలమై, అనవస్థితమైనదనియు, పుణ్యాభిష్యందితమును, విపులపుణ్యాభిషిక్తమును కాదనియు, సత్కుల ప్రదేశోపచారము కాదనియు, ఉద్యాన, సరస్తటాకాకీర్ణము కాదనియు, కర్వటమువలె ప్రత్యంతవాసమనియు - అందువలన నయ్యది బోధిసత్త్వుఁ డవతరించుటకుఁ దగిన కులరత్నము కాదని కొందఱు పలికిరి.

కొందఱిట్లు పల్కిరి — "కౌశలకులము మహావాహనములు, గొప్ప పరివారము, ఎక్కువ ధనముగలది; బోధిసత్త్వుని గర్భప్రతిసంస్థానమున కయ్యది యెంతయు అనురూపము" అని. కౌశలకులము మాతంగచ్యుతి నిష్ప[illegible] ఉపపన్నమైనదనియు, మాతృ పితృ [illegible] [illegible]దనిర్[illegible]వ్యరత్నానాధిక ము[illegible]క్తికమనియు, [illegible], అపరిమితధన రత్న[illegible]డగును. [illegible]దనియు, అందువలన చక్రవర్తియగు [illegible] డవతరించుటకుఁ బ్రతి[illegible]సమన్వాగతుఁడగును [illegible]) కాదని కొందఱు [illegible]గ[illegible]రాభిషిక్తుఁడు నగు[illegible] యూనే మణిరత్నము ల[illegible] [illegible] [illegible]ప్రాంత[illegible], [illegible]ృద్ధమును, స్ఫీతమును, అని [illegible]ము నయినందున బోధి విద్వాశితిచే [illegible] ఇక అగ[illegible] [illegible]క్షే[illegible]నమని కొందఱు పలి[illegible] [illegible]గ పూరించు[illegible] [illegible]రాజకులము చండము, [illegible]ములు [illegible]స్ఫురమగు [illegible] తేజస్సుకలది కాదు; [illegible] ధ్వజాగ్రము[illegible]; మాతృ పితృ [illegible] ఉద్యానవనమున[illegible]కాదు; అచ్చటి [illegible]చిరస్[illegible]పు కాంతి[illegible] రాజకులము [illegible]ను —[illegible] జననికాదు. [illegible]రియును. అ[illegible] [illegible]ము[illegible] దానికాంతివ[illegible] నేర[illegible] — [illegible]తిక